జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం







రంగారెడ్డి బుధవారం 31 డిసెంబర్ 2025 సంపుటి : 15 సంచిక : 281 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




# అమల్లోకి కొత్త జిల్లాలు

## కొత్త జిల్లాల ఏర్పాటుపై ప్రభుత్వం తుది నోటిఫికేషన్

రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేసినట్లు, మార్కాపురం కేంద్రంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసినట్లు నోటిఫికేషన్

ఇక రాష్ట్రంలో 5 కొత్త రెవెన్యూ డివిజన్లను కూడా ఏర్పాటు

రాష్ట్రంలోని రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల్లో మార్పులు

కొత్త జిల్లాల ఏర్పాటుతో ఏపీలో మొత్తం జిల్లాల సంఖ్య 28కి పెరిగింది

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటుపై తుది నోటిఫికేషన్‌ను మంగళవారం విడుదల చేసింది. ఏపీలో కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. రంప చోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేసినట్లు, మార్కాపురం కేంద్రంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసినట్లు నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఇక రాష్ట్రంలో 5 కొత్త రెవెన్యూ డివిజన్లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపింది. దీనివల్ల రాష్ట్రంలోని రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల్లో మార్పులు జరిగాయి. కొత్త జిల్లాల ఏర్పాటుతో ఏపీలో మొత్తం జిల్లాల సంఖ్య 28కి పెరిగింది. ఈ మార్పులు బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. మార్పుల్లో నందిగామ మండలాన్ని - మిగతా 3లో



# గతేడాది కంటే అదనంగా 8 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు

## మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి**

గతేడాది కంటే ఈ ఖరీఫ్‌లో రైతుల నుంచి ఎనిమిది లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొనుగోలు చేశామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్‌లో మొత్తం 34.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని పేర్కొన్నారు. సచివాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. '5.59 లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి రూ.8,206 కోట్లు చెల్లించాం. రైతులు నష్టపోకుండా మద్దతుధర అందించాం. కూటమి ప్రభుత్వంపై విశ్వాసంతో అనేకమంది పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నారు. ఎన్టీఆర్ భరోసా కింద రూ.50 వేల కోట్లు పింఛన్ల కింద ప్రజలకు అందజేశాం. గత ప్రభుత్వం గ్రామాలను నిర్లక్ష్యం చేయగా.. ప్రస్తుతం పెద్దఎత్తున రోడ్లు నిర్మిస్తున్నాం. ఇందుకోసం తాజాగా రూ.2,500 కోట్లు కేటాయించాం. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పల్లె పండగ కార్యక్రమాన్ని చేపట్టి, పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేయిస్తున్నారు.

# ఏపీ గ్రూప్-2 అభ్యర్థులకు భారీ ఊరట

గ్రూప్-2 రిజర్వేషన్లపై పిటిషన్లు కొట్టివేసిన ఏపీ హైకోర్టు...

నియామకాలకు లైన్ క్లియర్

గ్రూప్-2 రిజర్వేషన్లపై హైకోర్టు కీలక తీర్పు

రోస్టర్ పాయింట్లపై దాఖలైన అన్ని పిటిషన్లను తోసిపుచ్చిన ధర్మాసనం

లక్షలాది మంది నిరుద్యోగ అభ్యర్థులకు లభించిన భారీ ఊరట



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ గ్రూప్-2 అభ్యర్థులకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. గ్రూప్-2 నియామకాల్లో రిజర్వేషన్ రోస్టర్ పాయింట్లను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లన్నింటినీ ఏపీ హైకోర్టు కొట్టివేసింది. మంగళవారం వెలువడిన ఈ తీర్పుతో గత కొంతకాలంగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. ఈ నిర్ణయం లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపశమనం కలిగించింది. 2023లో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ -మిగతా 3లో



## ఫేస్‌బుక్, వాట్సాప్‌లో కొత్తతరం ఏఐ ఏజెంట్స్

- సింగపూర్ స్టార్టప్‌ను సొంతం చేసుకున్న మెటా
- ఏఐ స్టార్టప్ మానస్‌ను కొనుగోలు చేసిన టెక్ దిగ్గజం మెటా
- 2 బిలియన్ డాలర్లకు పైగా విలువైన డీల్ అని అంచనా
- గూగుల్, ఓపెన్‌ఏఐకి పోటీ ఇచ్చేందుకు మెటా వ్యూహాత్మక అడుగు
- తనంతట తానుగా పనిచేసే ఏఐ ఏజెంట్లను అభివృద్ధి చేసిన మానస్
- ఫేస్‌బుక్, వాట్సాప్‌లో ఈ టెక్నాలజీని విలీనం చేయనున్న మెటా
- మెటా వైస్ ప్రెసిడెంట్‌గా చేరనున్న మానస్ సీఈఓ షావో హాంగ్

# కొబ్బరి రైతులకు హామీ ఇచ్చాం.. అమలు చేశాం



- రూ. 20.77 కోట్లతో పనులకు శ్రీకారం.
- శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం
- 45 రోజుల్లో సమస్య పరిష్కారానికి యాక్షన్ ప్లాన్ తో వస్తామని చెప్పాం
- 35 రోజుల్లోనే శంకరగుప్తం డ్రెయిన్ ఆధునికీకరణకు అడుగులు వేశాం
- రైతుల ఆవేదన మనసుతో విని నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు

**అమరావతి**

కోనసీమ కొబ్బరి రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ రూ. 20.77 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పనులకు శ్రీకారం చుట్టినట్లు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయం నుంచి మంగళవారం పవన్ కళ్యాణ్ వర్చువల్‌గా పాల్గొనగా డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శంకర గుప్తంలో నిర్వహించిన కార్యక్రమంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ - మిగతా 3లో



## మహిళలకు రక్షణ లేకుండా పోయింది'

- చొరబాట్లతో బెంగాల్ ప్రజల్లో ఆందోళన..
- మమతా ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన అమిత్ షా
- చొరబాట్లు ప్రజల్లో అభద్రతా భావాన్ని, ఆందోళనను సృష్టించాయి

# తిరుమలలో వైభవంగా వైకుంఠ ద్వార దర్శనాలు ప్రారంభం


టీటీడీ ఏర్పాట్లపై భక్తుల సంతృప్తి

శ్రీవారి ఆలయంలో ఏర్పాట్లను పర్యవేక్షించిన టిటిడి ఛైర్మన్, ఈవో, అదనపు ఈవో



**తిరుమల**

తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రతిష్టాత్మకమైన వైకుంఠ ద్వార దర్శనాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. భక్తుల గోవిందనామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. శ్రీవారి దర్శనానంతరం భక్తులు వైకుంఠ ద్వార ప్రవేశం చేశారు. శ్రీవారి ఆలయం, బయటి క్యూలైన్లలో ఏర్పాట్లను టీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడు, ఈవో శ్రీ అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఏర్పాట్లపై పలువురు భక్తులను అడిగి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ పర్వదినం సందర్భంగా టీటీడీ ప్రత్యేకంగా చేపట్టిన ఏర్పాట్లపై భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూలేని విధంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అద్భుతమైన ఏర్పాట్లు చేసినట్లు - మిగతా 3లో



## మందులకు కూడా లొంగని డెడ్లీ ఫంగస్

- గతంలో కంటే ప్రాణాంతకం!
- ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న 'కాండిడా ఆరిస్' ఫంగస్
- చికిత్స అందించినా 50 శాతానికి పైగా మరణాలు
- చర్మంపై ఎక్కువ కాలం ఉంటూ ఇతరులకు వ్యాప్తి
- సాధారణ ల్యాబ్ పరీక్షల్లో గుర్తించడం కష్టం

# తిరుమలలో వైభవంగా వైకుంఠ ద్వార దర్శనాలు ప్రారంభం

-మొదటిపేజీ తరువాయి

చెప్పారు. కట్టుదిట్టమైన ఏర్పాట్లతో వైకుంఠ ద్వార దర్శనాలు కొనసాగుతున్నాయని చెప్పారు. టీటీడీ చేసిన ఏర్పాట్లపై భక్తులందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ వేకువజామున 12.05 గంటలకు వైకుంఠ ద్వారాలు తెరిచిన అనంతరం అర్చకులు స్వామివారికి నిత్య కైంకర్యాలు నిర్వహించి వైకుంఠ ద్వార దర్శనాలు ప్రారంభించామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్య భక్తులకు పెద్దపీట వేశామన్నారు. తొలిమూడు రోజులు ఈ-డిప్ ద్వార టోకెన్లు పొందిన భక్తులకు మాత్రమే దర్శనం ఉంటుందని తెలిపారు. టోకెన్ లేని భక్తులు జనవరి 2 నుండి 8వ తేది వరకు సర్వదర్శనం క్యూలైన్ల ద్వారా వైకుంఠ ద్వార దర్శనాలు చేసుకోవచ్చని చెప్పారు. టీటీడీ ప్రత్యక్ష పర్యవేక్షణ ద్వార ఇచ్చే సూచనలను పాటిస్తూ దర్శన ప్రణాళికలను రూపొందించుకుంటే ఎలాంటి ఇబ్బందిలేకుండా స్వామివారిని దర్శించుకోవచ్చని చెప్పారు. దాదాపు 3500 మంది పోలీసు, విజిలెన్స్ సిబ్బంది పగడ్బందీ ప్రణాళికలతో భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతరం భద్రతను పర్యవేక్షిస్తూ ఎలాంటి ఇబ్బంది కలగకుండా సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. తొలిమూడు రోజుల పాటు టోకెన్ కలిగిన భక్తులు నిర్దేశిత టైమ్ స్లాట్ ప్రకారం దర్శన క్యూలైన్లకు వచ్చి స్వామివారిని దర్శించుకోవాలని తెలియజేశారు.



**వైభవంగా స్వర్ణరథోత్సవం**

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం తిరుమలలో స్వర్ణరథోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం 9 నుండి 10.30 గంటల నడుమ శ్రీవారి రథరంగ డోలోత్సవాన్ని పురమాడ వీధుల్లో నేత్రపర్వంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ పర్వదినాన తిరుమల శ్రీవారి ఆలయంలో అన్ని ఆర్జిత సేవలను రద్దు చేశారు. శ్రీవారి ఆలయంలో శోభాయమానంగా పుష్పాలంకరణ

శ్రీవారి ఆలయంలో ఏర్పాటుచేసిన పుష్పాలంకరణలు ఆకట్టుకున్నాయి. మహద్వారం నుంచి ధ్వజస్తంభం వరకు, వైకుంఠ ద్వారంలో సంప్రదాయం ఉట్టిపడేలా పలురకాల పండ్లు, సువాసనలు వెదజల్లే రంగురంగుల పుష్పాలు, పత్రాలతో శోభాయమానంగా అలంకరణలు చేపట్టారు. వైకుంఠ ప్రదక్షిణ చేసే భక్తులకు గొప్ప అనుభూతి పొందేలా ముస్తాబు చేశారు. పది రోజుల పాటు 50 టన్నుల సంప్రదాయ పుష్పాలు, 10 టన్నుల ఫలాలు, నాలుగు టన్నుల కట్ ఫ్లవర్స్ అలంకరణలకు వినియోగించనున్నారు.

ఆకట్టుకున్న శ్రీరంగనాథ స్వామి ఆలయ సెట్టింగు

శ్రీవారి ఆలయం వద్ద శ్రీరంగనాథ స్వామి ఆలయ సెట్టింగు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. టీటీడీ ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ శ్రీనివాసులు పర్యవేక్షణలో దాత సహకారంతో దీన్ని ఏర్పాటుచేశారు.

వైకుంఠ ద్వాదశినాడు చక్రస్నానం

వైకుంఠద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఉదయం 4.30 నుండి 5.30 గంటల నడుమ శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్ల చక్రస్నానమహోత్సవం వైభవంగా జరుగనుంది. ఈ సందర్భంగా శ్రీస్వామి పుష్కరిణి తీర్థంలో చక్రస్నాన సుముహూర్తాన ఎవరైతే స్నానమాచరిస్తారో అటువంటి వారికి తిరుమల శేషగిరులలో వెలసివున్న 66 కోట్ల పుణ్యతీర్థ స్నానఫలం దక్కుతుందన్నది ప్రాశస్త్యం. కాగా వైకుంఠద్వాదశినాడు కూడా తిరుమల శ్రీవారి ఆలయంలో ఆర్జితసేవలను టిటిడి రద్దు చేసింది.

# వైసీపీకి ప్రాణసంకటంగా పీపీపీ

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా నిర్మిస్తున్న వైద్య కళాశాలల నిర్వహణపై పీపీపీ విధానం ఇప్పుడు రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దీనిని ప్రైవేటీకరణ గా అభివర్ణిస్తూ రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపట్టినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం , పార్లమెంటరీ కమిటీల నుంచి ఈ విధానానికి లభిస్తున్న మద్దతు వైసీపీని ఇరకాటంలోకి నెట్టింది.ఏపీలో పది కొత్త మెడికల్ కాలేజీల నిర్వహణకు పీపీపీ విధానాన్ని అమలు చేయాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయంపై వైసీపీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతోంది. ఇప్పటికే కోటి సంతకాల సేకరణతో ప్రజల్లోకి వెళ్లిన వైసీపీ, ఇది పేదల వైద్యానికి తీరని ద్రోహమని ఆరోపిస్తోంది. అయితే, ఈ పోరాటంలో ఆ పార్టీకి ఇప్పుడు స్వంత ఎంపీల నుంచి, అటు కేంద్రం నుంచి అనూహ్య సవాళ్లు ఎదురవుతున్నాయి. వైద్య విద్యలో పీపీపీ విధానం మేలని పార్లమెంటరీ స్థాయి సంఘం స్పష్టమైన సిఫార్సులు చేసింది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ కమిటీలో వైసీపీ ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి సభ్యుడిగా ఉన్నారు. ఈ అంశంపై టీడీపీ చేస్తున్న విమర్శలను తిప్పికొట్టిన గురుమూర్తి.. తాము పీపీపీని కేవలం కొత్త ప్రాజెక్టులకే సూచించామని, ఇప్పటికే పూర్తైన లేదా నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటుకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తున్నామని వివరణ ఇచ్చారు. అయితే, కమిటీ నివేదికపై సంతకం చేసిన తర్వాత ఇప్పుడు బయట వ్యతిరేకించడం రాజకీయంగా వైసీపీకి కొంత ఇబ్బందికరంగా మారిందిపీపీపీ విధానాన్ని ప్రైవేటీకరణగా చిత్రీకరిస్తున్న వైసీపీకి కేంద్ర మంత్రి జేపీ నడ్డా ప్రభుత్వానికి రాసిన లేఖ రూపంలో పరోక్షంగా గట్టి కౌంటర్ ఇచ్చారు. పీపీపీ అంటే ప్రైవేటీకరణ కాదని, ఇది మౌలిక సదుపాయాల వేగవంతమైన అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన సమర్థించారు. అంతేకాకుండా, ఈ ప్రాజెక్టులకు వైబిలిటీ గ్యాప్ ఫండింగ్



కింద 30 నుంచి 40 శాతం వరకు మూలధన సబ్సిడీని కేంద్రం అందిస్తుందని, నిర్వహణ వ్యయంలోనూ 25 శాతం భరిస్తామని ఏపీ ప్రభుత్వానికి లేఖ రాశారు. దీంతో వైసీపీ చేస్తున్న అవినీతి ఆరోపణలు తేలిపోయినట్లయింది. ఇప్పుడు పీపీపీ విధానాన్ని వైసీపీ వ్యతిరేకిస్తే బీజేపీపైనా ఆరోపణలు చేసినట్లే. కేంద్రంపై కూడా యుద్ధం చేసినట్లే. ఢిల్లీ స్థాయిలో బీజేపీతో సఖ్యతగా ఉంటూ, రాష్ట్రంలో మాత్రం అదే బీజేపీ మద్దతు ఇస్తున్న విధానాలను వ్యతిరేకించడం వైసీపీకి సవాలుగా మారింది. ఇప్పటికి ఇప్పుడు బీజేపీని వ్యతిరేకిస్తూ వైసీపీ ఉద్యమాలు చేసే పరిస్థితుల్లో లేదు. అందుకే ఈ నిందను కేవలం చంద్రబాబుపైకి నెట్టేందుకే వైసీపీ మొగ్గు చూపుతోంది. అయితే ఇప్పుడు వెనక్కి తగ్గితే వైసీపీ పోరాటం నవ్వుల పాలవుతుంది. అందుకే పీపీపీ విధానం ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందదని, మెనేజ్మెంట్ కోటా సీట్లను రూ. 60 లక్షల వరకు అమ్ముకుంటారని ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసీపీ భావిస్తోంది. ఇప్పటికే గవర్నర్‌కు వినతిపత్రం ఇచ్చిన వైసీపీ, అవసరమైతే కోర్టులను ఆశ్రయించేందుకు సిద్ధమవుతోంది. మొత్తం మీద, ఒకవైపు కేంద్రం నుంచి 40% సబ్సిడీ హామీ , పార్లమెంటరీ కమిటీ క్లీన్ చిట్ ఉండటంతో, వైసీపీ చేస్తున్న ప్రైవేటీకరణ ప్రచారం క్షేత్రస్థాయిలో తేలిపోతోందన్న భావన వ్యక్తమవుతోంది.

# 100 పర్సెంట్ కనెక్టివిటీ దిశగా అడుగులు

**విశాఖపట్టణం :** ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో మొబైల్ కనెక్టివిటీపై ఫోకస్ పెట్టింది. మొబైల్ సిగ్నల్స్‌ను మెరుగుపరిచేందుకు సిద్ధమైంది.. మారుమూల ప్రాంతాల్లో కూడా సిగ్నల్స్ వచ్చేలా ప్లాన్ చేస్తోంది. దీని కోసం కొత్తగా 707 టవర్లను ఏర్పాటు చేయాలని ప్లాన్ చేసింది.రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాలను గుర్తించి ఈ టవర్లు ఏర్పాటు చేస్తారు. 'డిజిటల్ భారత్ నిధి' పథకం కింద ఈ వ్యాయాన్ని కేంద్రం భరిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఈ టవర్లకు అవసరమైన స్థలాన్ని ఇస్తుంది.ఆంధ్రప్రదేశ్‌లోని మారుమూల, గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ సిగ్నల్ సమస్యలకు ప్రభుత్వం చెక్ పెట్టనుంది. కొత్తగా 707 సెల్ టవర్లను ఏర్పాటు చేస్తోంది. ఈ సెల్ టవర్ల నిర్మాణ వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం 'డిజిటల్ భారత్ నిధి' పథకం ద్వారా భరిస్తుంది. అయితే, టవర్ల ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని మాత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తుంది. బీఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్‌టెల్ వంటి సంస్థలు ఈ టవర్లను ఏర్పాటు చేస్తాయి. రాష్ట్రంలోని మారు మూల, ఏజెన్సీ ప్రాంతాల్లో మొబైల్ నెట్‌వర్క్‌ను మెరుగుపరచడానికి ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది.రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. సెల్ ఫోన్ల సంఖ్య విపరీతంగా పెరిగిపోవడంతో, ఉన్న టవర్లు సరిపోవడం లేదు. దీనివల్ల మారుమూల ప్రాంతాల్లో, అలాగే తరచుగా సిగ్నల్ సమస్యలు వచ్చే చోట్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను అధిగమించడానికి, ప్రభుత్వం కొత్తగా టవర్లు నిర్మించాలని



ఆలోచిస్తోంది. కొత్త టవర్ల ఏర్పాటుకు ప్రభుత్వానికి రెవెన్యూ శాఖకు చెందిన ఖాళీ స్థలాలతో పాటు, ఏజెన్సీ ప్రాంతాల్లోని అటవీ భూములు కూడా అవసరం అవుతాయి. కొన్ని చోట్ల టవర్ల నిర్మాణానికి అవసరమైన యంత్రాలు, సామగ్రిని తరలించడానికి సరైన రోడ్డు మార్గాలు కూడా లేవని అధికారులు గుర్తించారు. ఇది నిర్మాణ పనులకు అడ్డంకిగా మారుతోంది.అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఈ సమస్య మరీ ఎక్కువగా ఉంది. ఈ జిల్లాలోని చాలా గిరిజన గ్రామాల్లో సెల్ ఫోన్ నెట్‌వర్క్ సరిగా పనిచేయడం లేదు. ఈ ఒక్క జిల్లాలోనే 100 కొత్త టవర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనలో భాగంగా, అధికారులు ఇప్పటికే 42 ప్రదేశాలలో జాయింట్ సర్వేను పూర్తి చేశారు. మరో 13 స్థలాలను టవర్ల ఏర్పాటు కోసం సంబంధిత టెలికాం సంస్థలకు అప్పగించారు. ఈ చర్యల ద్వారా మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన కమ్యూనికేషన్ సదుపాయం అందుబాటులోకి వస్తుందని ఆశిస్తున్నారు. రాష్ట్రంలో నెట్‌వర్క్ వాడకం బాగా పెరిగిపోయింది. దీంతో తరచూ సిగ్నల్ సమస్యలు వస్తున్న ప్రాంతాలను ప్రభుత్వం గుర్తించింది. టవర్లు అందరికీ సరిపోవట్లేదు.. అందుకే, ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించడానికి ముందుకు వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 4జీ సేవలను మెరుగుపరచడానికి 624 కొత్త టవర్లను ఏర్పాటు చేయాలని ప్రణాళిక వేసింది. ఈ కొత్త టవర్లను ఎక్కడ ఏర్పాటు చేయాలో అధికారులు పరిశీలించారు. కొత్త జిల్లాల ఆధారంగా స్థలాలను గుర్తించారు. ఇప్పటికే 295 ప్రాంతాల్లో సర్వేలు పూర్తయ్యాయి. ఈ సర్వేల ఆధారంగా, 37 లొకేషన్లను టవర్ల నిర్మాణానికి ప్రభుత్వం ఖరారు చేసింది. ఈ చర్యల వల్ల రాష్ట్రంలో సిగ్నల్ సమస్యలు తగ్గుతాయని ఆశిస్తున్నారు.

## కొబ్బరి రైతులకు హామీ ఇచ్చాం.. అమలు చేశాం

-మొదటిపేజీ తరువాయి

మహేష్ కుమార్, జల వనరుల శాఖ అధికారులున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. 45 రోజుల్లో సమస్య పరిష్కారానికి యాక్షన్ ప్లాన్ తో వస్తామని చెప్పాం. 35 రోజుల్లోనే శంకరగుప్తం డ్రెయిన్ ఆధునికీకరణకు అడుగులు వేశాం. రైతుల ఆవేదన మనసుతో విని నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటుంది. అన్నం పెట్టే రైతుకు అండగా నిలబడుతుంది కూటమి ప్రభుత్వం. మన రాష్ట్రం రైతు కన్నీరు పెట్టని రాష్ట్రంగా ఉండాలన్నది కూటమి ఆకాంక్ష. ఆ దిశగా అడుగులు వేస్తున్నాము. గత నెలలో రాజోలు పర్యటనకు వెళ్లినప్పుడు సముద్రం పోటుతో శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఏ విధంగా సమస్యగా మారి కొబ్బరి తోటలు నాశనం అవుతున్నాయో చూశారు. మరో కొబ్బరి చెట్టు దెబ్బతినక ముందే ఈ సమస్యను పరిష్కరించాలని నిర్ణయించుకున్నా. ముక్కోటి ఏకాదశి రోజున శంకరగుప్తం డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. రూ. 20.62 కోట్ల అంచనా వ్యయంతో శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ 8.50 కిలోమీటర్ నుంచి 16.50 కిలోమీటర్ వరకు ద్వారా పూడిక తీత పనులు, డ్రెయిన్ మొదలైన ప్రాంతం నుంచి 14.50 కిలోమీటర్ వరకు ఇరువైపులా గట్లు పటిష్టపరచడం తదితర పనులు చేపట్టనున్నారు. శంకరగుప్తం డ్రెయిన్ సమస్యను పరిశీలన చేసేందుకు రాజోలు నియోజకవర్గం కేశవదాసుపాలెం వచ్చినప్పుడు తలలు వాల్చిన కొబ్బరి తోటలు చూస్తే బాధ కలిగింది. రెండు దశాబ్దాల రైతుల ఆవేదన స్వయంగా విన్నాను. సుమారు లక్షన్నర చెట్లు మోడుబారిపోయిన విషయం తెలుసుకుని కలత చెందాను. కొబ్బరి తోటలు లేని కోనసీమను ఊహించలేం. అక్కడ పరిస్థితి చూసి తిరిగి వచ్చిన వెంటనే సమస్యను గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి దష్టికి తీసుకువెళ్లా. 45 రోజుల్లో సమస్య పరిష్కారానికి ఒక యాక్షన్ ప్లాన్ అవసరం అని వివరించా. ఆయన సకాలంలో స్పందించి ఈ రోజున 35 రోజుల్లోపే రూ. 20.77 కోట్లు కేటాయించి ముక్కోటి ఏకాదశి పర్వదినాన పనులు ప్రారంభించే అవకాశం కల్పించారు. డ్రెయిన్ ఆధునికీకరణ చేయడంతో పాటు డ్రెయిన్ ఆక్రమణలు ఉన్న విషయం మా దష్టికి వచ్చింది. శంకరగుప్తం డ్రెయిన్ లో 250 ఎకరాలు అన్యాక్రాంతం అయినట్టు తెలిసింది. ఈ ఆక్రమణలపై జిల్లా కలెక్టర్ దష్టి సారించాలి. నవంబర్ 26న కేశవదాసుపాలెంలో పర్యటించినప్పుడు తక్షణ ఉపశమన చర్యల ఆవశ్యకతను గుర్తించాం. ఫైలు ముఖ్యమంత్రి గారి కార్యాలయంతో పాటు సంబంధిత ప్రభుత్వ శాఖల ముందు ఉంచాం. ఆర్థిక పరిస్థితి చూస్తే ఈ ఏడాది బడ్జెట్ కేటాయించేందుకు నిధుల సమస్య ఉంది. అలాంటి పరిస్థితుల్లో కూడా కోనసీమ కొబ్బరి రైతుల సమస్యను ప్రాధాన్యతాంశంగా స్వీకరించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో నిధులు మంజూరు చేయించుకోగలిగాం. కోనసీమ కొబ్బరి రైతుల సమస్యకు ప్రాధాన్యత ఇచ్చి అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. కూటమి ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో చేస్తుంది. త్వరలో పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయబోతున్నాం. ఆ దిశలోనే ఇప్పుడు శంకరగుప్తం డ్రెయిన్ కి రూ. 20.77 కోట్లతో ఊపిరిపోయబోతున్నాం. శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణతో వందలాది మంది కొబ్బరి రైతులకు ఉపసమనం కలుగుతుంది. ఇప్పటి వరకు జరిగిన నష్టాన్ని పూడ్చలేకపోయినా.. భవిష్యత్తు నష్టాన్ని నివారించేందుకు ఆధునికీకరణ పనులు ఉపయోగపడతాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ, ఇతర ఉన్నతాధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అమల్లోకి కొత్త జిల్లాలు

మొదటిపేజీ తరువాయి

పలాస రెవెన్యూ డివిజన్ నుంచి టెక్కలి డివిజన్‌కు మార్చింది. సామర్లకోట మండలాన్ని కాకినాడ డివిజన్ నుంచి పెద్దపురం డివిజన్‌కు మారుస్తూ ఏపీ సర్కార్ కీలక మార్పులు చేసింది. అలాగే, పాడేరు కేంద్రంగా అల్లూరి సీతారామరాజు జిల్లా రీస్ట్రక్చర్ చేయడం, పెనుగొండను వాసవీ పెనుగొడుగా మార్చడం వంటి మార్పులు కూడా నోటిఫికేషన్‌లో కూటమి సర్కార్ చేర్చింది. అనకాపల్లి జిల్లాలో అడ్డరోడ్డు జంక్షన్‌తో రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేయడం, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మండలాలను మార్చడం ద్వారా స్థానిక పరిపాలన మరింత సులభతరం అవుతుందని కూటమి ప్రభుత్వం భావించింది. ఈ మార్పుల ద్వారా జిల్లా పరిపాలన, రెవెన్యూ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి అవకాశం ఉంటుందని ప్రభుత్వం అనుకుంటుంది. ఈ నిర్ణయం గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు సమగ్ర సేవలందించడానికి తీసుకున్నట్లు ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. కొత్త జిల్లాల ఏర్పాటుతో పౌరసేవల చేరిక వేగవంతం అవుతుందని... రెవెన్యూ డివిజన్ల మార్పులు, చేర్పులు స్థానిక అధికారుల ప్రవర్తనను మరింత సమర్థవంతంగా చేస్తాయని భావిస్తోంది.

తుది నోటిఫికేషన్ ప్రకారం, రేపటి నుంచి కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల మార్పులు అధికారికంగా అమల్లోకి రానున్నాయి. ప్రజలు, స్థానిక సంస్థలు, అధికారులు అన్ని విధాలుగా ఈ మార్పులకు అనుగుణంగా తమ కార్యక్రమాలను సర్దుబాటు చేసుకోవాల్సి ఉంది. ఈ కొత్త ఏర్పాట్లు ఏపీలో పరిపాలనలో మరింత సమర్థత, ప్రజల చేరికలో సౌలభ్యం, స్థానిక అభివృద్ధికి దోహదపడతాయని అభిప్రాయపడుతుంది. ఏపీలో కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రజలకు సమగ్ర సేవలు, వేగవంతమైన పరిపాలన, వనరుల సమర్థవంతమైన వినియోగం అందించగలిగే అవకాశాలు పెరుగుతాయని ఏపీ సర్కార్ అనుకుంటుంది.

## ఏపీ గ్రూప్-2 అభ్యర్థులకు భారీ ఊరట

-మొదటి పేజి తరువాయి

(ఏపీపీఎస్సీ) జారీ చేసిన గ్రూప్-2 నోటిఫికేషన్‌పై పలువురు అభ్యర్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ప్రధానంగా మహిళలు, దివ్యాంగులు, మాజీ సైనికులు (ఎక్స్-సర్వీస్‌మెన్), క్రీడాకారులకు కేటాయించిన ప్రత్యేక రిజర్వేషన్ పాయింట్లు నిబంధనల ప్రకారం లేవని పిటిషనర్లు ఆరోపించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్ రోస్టర్‌ను సరిచేసి, పాత నోటిఫికేషన్‌ను రద్దు చేసి కొత్తది జారీ చేయాలని కోరారు. దీనిపై సమగ్ర విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం.. పిటిషనర్ల వాదనలను తోసిపుచ్చుతూ తీర్పు వెలువరించింది. అన్ని పిటిషన్లను కొట్టివేయడంతో నియామక ప్రక్రియకు మార్గం సుగమమైంది. ఇప్పటికే గ్రూప్-2 ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలు పూర్తయిన నేపథ్యంలో, ఈ తీర్పు అభ్యర్థుల్లో కొత్త ఆశలు రేకెత్తించింది. రోస్టర్ పాయింట్ల వివాదంతో నియామకాలు ఎక్కడ ఆగిపోతాయోనని ఆందోళన చెందుతున్న అభ్యర్థులకు ఈ తీర్పు ఊరటనిచ్చింది. న్యాయపరమైన చిక్కులు తొలగిపోవడంతో ఏపీపీఎస్సీ తదుపరి నియామక ప్రక్రియను వేగవంతం చేసే అవకాశం ఉంది.

## ఇలా చేస్తే మీ పార్టీ సమాధే.. జగన్‌పై మంత్రి కొల్లు ఫైర్

**ప్రకాశం :** మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. జగన్ అంటేనే ఒక ఫెయిల్యూర్ పొలిటీషియన్ అంటూ వ్యాఖ్యలు చేశారు. దోచుకోవటం, దౌర్జన్యాలు చేయడం , ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమాలు చేయడమే అతని విధానమన్నారు. తన విలాసవంతమైన నివాసం కోసం రిషికొండలో రూ.400 కోట్ల ప్రజల సొమ్ముతో విలాసవంతమైన భవనాన్ని కట్టుకున్నారని మండిపడ్డారు. రుషికొండ భవనానికి, యోగాకి లింకు పెడుతున్నాడు అంటే ఇలాంటి వ్యక్తులు ఉండటం దురదృష్టకరమన్నారు. యోగా అనేది మన సనాతనమైన ఆస్తి అని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చొరవతో 2014 నుంచి ప్రతి సంవత్సరం దేశంలో ఒక్కో ప్రాంతంలో నిర్వహిస్తున్నారని అన్నారు. వైజాగ్‌లో నిర్వహించిన యోగా డే ఖర్చు రూ.18 కోట్లు అని.. దానిని కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు. యోగా వల్ల ప్రజల మానసిక శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. ఏపీ ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాపై ప్రజలకు అవగాహన కల్పిస్తే, అవగాహన లేని జగన్ దానిని రాజకీయం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ గురించి ఏం మాట్లాడాలో అర్థం కావట్లేదన్నారు. అతనికి ప్రజలే తగిన తీర్పునిచ్చారని తెలిపారు. స్టీల్ ప్లాంట్‌ను మరలా రివైజ్ చేస్తున్నామని.... లాభాలలో నడుస్తోందని అన్నారు. అభివృద్ధి చేస్తున్నా ప్రజలను తప్పుదోవ పట్టించే దుర్మార్గమైన మనస్తత్వం కలిగిన వ్యక్తిగా జగన్ ఉన్నారంటూ విరుచుకుపడ్డారు. ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రం అభివృద్ధి చెందటం జగన్మోహన్ రెడ్డికి ఇష్టం లేదన్నారు. జగన్ ఇలాంటి కార్యక్రమాలు చేస్తే వైఎస్ఆర్ పార్టీ సమాధిగా మారి పోతుందంటూ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# రాయచోటి నియోజకవర్గ ప్రజలారా-ఒక్కసారి ఆలోచించండి.

## రాయచోటి జిల్లా కేంద్రం పోవడంతో అభివృద్ధికి ఆనకట్ట

## బాబు గారి మనసు మారినా రాయచోటికి మోక్షం వచ్చేనా

## అన్నమయ్య జిల్లా సాధన కమిటీ ఉపాధ్యక్షులు సిబ్యాల విజయభాస్కర్



**రాయచోటి డిసెంబర్ 30 ప్రజా జ్యోతి :** గడికోట శ్రీకాంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాయచోటి జిల్లా కేంద్రంగా అవతరించిన రోజున మన ప్రాంతానికి నిజమైన గుర్తింపు వచ్చింది. అన్నమయ్య జిల్లా సాధన కమిటీ ఉపాధ్యక్షులు సిబ్యాల విజయభాస్కర్ మాట్లాడుతూ రాయచోటి అన్నమయ్య జిల్లా అయిన తర్వాత అభివృద్ధికి స్పష్టమైన దారి తెరుచుకుంది. ప్రజలకు అవసరమైన సదుపాయాలు ఒక్కొక్కటిగా అందాయి. రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్య, వైద్యం, పరిపాలనా సేవలుఇవన్నీ రాయచోటి జిల్లా కావడం వల్లే మనకు దగ్గరయ్యాయి. ఇవి ఎవరో చెప్పిన మాటలు కాదుమన కళ్లముందే జరిగిన నిజాలు.

**కానీ ఇప్పుడు ఏమైంది?**

ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు చెప్పిన మాటలు ఒకటిఎన్నికల తర్వాత చేస్తున్న పనులు మరొకటి. చంద్రబాబు గారి తీరు ఎలా ఉందంటే ఓడలో ఉండంగా ఓడ మల్లన్న ఏరు దాటాక బోడి మల్లన్న అలా ఉంది వారి తీరు. అవసరం ఉన్నంతవరకు ఒకలా, పని అయిపోయాక మరోలా వ్యవహరించడయిమీ 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఇది కొత్తేమీ కాదు. కానీ మాకు రాజకీయాలు కాదు. మాకు రాయచోటి జిల్లా కేంద్రంగా కావాలి. రాయచోటి జిల్లాను అలాగే ఉంచాలి. లేకపోతే ప్రజలు ఊరుకునే పరిస్థితి లేదు. ఇది రాజకీయాల విషయం కాదుఇది మన భవిష్యత్తు విషయం. మన పిల్లల చదువు విషయం. మన ప్రాంత అభివృద్ధి విషయం. రాయచోటి జిల్లా మన హక్కు. దాన్ని పోగొట్టే ప్రయత్నాలను తిప్పికొట్టాల్సిన బాధ్యత మనందరిదే. రాయచోటి ప్రజలారాఇప్పటికైనా మేలుకోండి. నిజమైన అభివృద్ధి ఎవరు చేశారు? మన ప్రాంతానికి నిజంగా మేలు ఎవరి వల్ల జరిగింది? ఒక్కసారి నిజాయితీగా గుర్తుచేసుకోండి. రాయచోటి జిల్లా ఉండాలి. రాయచోటి అభివృద్ధి జరగాలి. రాయచోటి గౌరవం నిలవాలి. అందుకే మనం అందరం కలిసి పోరాటం చేయాలి. రాయచోటి జిల్లా కేంద్రంగా కొనసాగాలి. అని అన్నమయ్య జిల్లా సాధన కమిటీ ఉపాధ్యక్షులు విజయభాస్కర్ ప్రజలను కోరారు.

# న్యూ ఇయర్ వేడుకల్లో హుషారు సరే. హద్దులు మీరితే జైలుకే!

## డ్రంక్ అండ్ డ్రైవ్, డ్రగ్స్ టెస్టులు సిద్ధం..

## యువత భవిష్యత్తును పాడుచేసుకోవద్దు!

## ఎటపాక సిఐ కన్నపరాజు, ఎస్సై అప్పలరాజు




**ఎటపాక, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):** నూతన సంవత్సర వేడుకలను హుషారుగా జరుపుకోవడంలో తప్పులేదని, అయితే చట్టాన్ని అతిక్రమిస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని ఎటపాక సీఐ ఎం. కన్నపరాజు, ఎస్సై జి.అప్పలరాజు హెచ్చరించారు. న్యూ ఇయర్ సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకైనా తక్షణమే చట్టపరమైన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనం నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి, డ్రైవింగ్ లైసెన్స్ రద్దుతో పాటు కోర్టుకు హాజరుపరుస్తామని తెలిపారు. అలాగే మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రత్యేక కిట్లతో డ్రగ్స్ టెస్టులు నిర్వహించేందుకు పోలీసు శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, రోడ్లపై న్యూసెన్స్ సృష్టించడం, మహిళలను వేధించడం వంటి ఘటనలను ఏమాత్రం సహించబోమని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్, అతివేగం, అనుమతి లేని సైలెన్సర్లు, శబ్ద కాలుష్యానికి పాల్పడే వాహనాలపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. యువతను ఉద్దేశించి పోలీసులు ప్రత్యేకంగా మాట్లాడుతూ, ఒక్క కేసు నమోదైనా భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు, విదేశీ ప్రయాణాలు, వీసాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. క్షణిక ఆనందాల కోసం జీవితాన్ని ప్రమాదంలో పడేసుకోవద్దని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రవర్తనపై అప్రమత్తంగా ఉండి, సరైన మార్గనిర్దేశం చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సరం ఆనందంగా, ప్రశాంతంగా ప్రారంభమయ్యేలా ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని వారు కోరారు.

# ఎస్సీ నియోజకవర్గం లేని మదనపల్లి కేంద్రంగా ఏర్పాటు కాబోతున్న అన్నమయ్య జిల్లా మాకొద్దు

## దళితుల పై చిన్న చూపు చూడడం తగదు

## మాదిగ దళ పోరాట సమితి (యం డి పిస్)

## రాష్ట్ర అధ్యక్షుడు పెద్దపల్లి శేఖర్ హెచ్చరిక



**రాయచోటి డిసెంబర్ 30 ప్రజా జ్యోతి :** ఎస్సీ నియోజకవర్గం లేని జిల్లా అన్నమయ్య జిలా రాష్ట్రంలోని ప్రతి ఒక్క జిల్లాకు ఒకటి లేదా రెండు, మూడు ఎస్సీనియోజకవర్గాలు ఉన్నాయి. కానీ కొత్తగా ఏర్పాటు కాబోతున్న అన్నమయ్య జిల్లాలో ఎస్సీ నియోజకవర్గం లేకపోవడం దారుణం దళితులకు రావాల్సిన వాటా కోసం ఎవరు ప్రశ్నిస్తారు? దళితుల పక్షాన అన్నమయ్య జిల్లాలో ఎవరు నిలబడతారు, పోరాడతారు? ఎస్సీ నియోజకవర్గం లేకుండా ఏర్పడుతున్న అన్నమయ్య జిల్లా ను రద్దు చేయాలి. మునుపటిలాగే యధావిధిగా అన్నమయ్య జిల్లా ను కొనసాగాలికూటమి ప్రభుత్వం పునరాలోచన చేయాలి.


# నల్లభల్లి గ్రామంలో రీ సర్వేపై రైతులకు అవగాహన సదస్సు

## రీ సర్వేలో భాగంగా 4 ఫేస్ నందు




**ప్యాపిలి డిసెంబర్ 30 ప్రజాజ్యోతి:** మండలంలో కలచట్ల పంచాయతీ లో మజారా గ్రామం నల్లభల్లి లో ఎంపిక చేయడం జరిగిందని మండల తహసిల్దార్ భారతి తెలిపారు మంగళవారం మండల పరిధిలో నల్లభల్లి గ్రామంలో రీ సర్వే సంబంధించి గ్రామ సభ నిర్వహించారు ఈ సందర్భంగా తహశీల్దార్ భారతి మాట్లాడుతూ గ్రామంలో భూరీ సర్వే ఫోర్త్ ఫేజ్ భాగంగా జనవరి రెండో తారీకు నుండి చేపట్టే రీసర్వే కి సంబంధించి గ్రామప్రజలకు అవగాహన కల్పించారు భూ రీసర్వేకు వెళ్ళేముందుసంబంధిత రైతులకు తప్పకుండా సమాచారం ఇవ్వాలని, హాజరు కానీ రైతులకు గతంలో 3 సార్లు రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటుచేయడం జరిగింది అన్నారు రీ-సర్వే పనులను సకాలంలో, సమర్థవంతంగా పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు మండల సర్వేయర్ స్వరూప, డిప్యూటీ తహసీల్దార్ కిశోర్ కుమార్ రెడ్డి, విఆర్ఓ సుదర్శన్, సునీల్ రైతులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ టైగర్ జన్మదిన వేడుకలలో వేలేరుపాడు జనసేన నాయకులు





జంగారెడ్డిగూడెం మండలం లోని గురువాయి గూడెంలో మానసా సరోవర్ లో శ్రీ కరాటం రాంబాబు పుట్టినరోజు సందర్భంగా మంగళ వారం నాడు ఆ వేడుకలలో వేలేరుపాడు జనసేన మండల ప్రధాన కార్యదర్శి మేచినేని సంజయ్ ఆధ్వర్యంలో రాంబాబుని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు శివరాం, చంటి, భాను, వీరాస్వామి, అన్వేష్, శివ, వెంకటేశ్వరరావు మురళి, రిషి శంకర్, గణేష్, సూరి, ధోని మొదలైన వారు పాల్గొన్నారు

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ తిరుమల వెంకట సాయి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్నిపురస్కరించుకొని ఎమ్మిగనూరు పట్టణంలోని అన్నమయ్య సర్కిల్ సమీపంలో శ్రీ తిరుమల వెంకట సాయి దేవాలయాన్నినియోజకవర్గ ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర రెడ్డి సందర్శించి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి దేవుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరికీఆయు రారోగ్యాలు శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్, కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్, పట్టణ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పవర్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు



**డోన్ ప్రజాజ్యోతి :** డోన్ మండలం యు కొత్తపల్లి సబ్ స్టేషన్ నందు నూతన పవర్ ట్రాన్స్ ఫార్మర్ ను సూపర్ దెండెంటు ఇంజనీర్ ఎస్ ఈ సుధాకర్ కుమార్ శర్మ పూజ చేసి ప్రారంభించడం జరిగినది. ఈ పవర్ ట్రాన్స్ ఫార్మర్ వలన విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేకుండా మరియు నాణ్యమైన విద్యుత్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఈ ఈ కమలాకర్ రావు, శ్రీరాములు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేంద్ర, గురులింగాచారి, ఉదయ్ ఏఈలు మురళీధర్ రెడ్డి, భానుచందర్ మరియు లైన్ ఇన్స్పెక్టర్లు , లైన్మెన్లు సబ్ స్టేషన్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ పేరుతో హద్దులు మీరితే కఠిన చర్యలు తప్పవు..

## నూతన సంవత్సర వేడుకలు పోలీస్ వ్యవస్థ నిబంధనలు ప్రజలు పాటించాలి...ఎస్ ఐ: నాగార్జున



**ప్యాపిలి డిసెంబర్ 30 ప్రజాజ్యోతి :** నూతన సంవత్సర వేడుకల పేరుతో ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరిస్తూ, హద్దులు మీరితే కఠిన చర్యలు తప్పవని ప్యాపిలి ఎస్ ఐ నాగార్జున తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎస్ పి ఆదేశాల మేరకు నేటి నుంచి న్యూ ఇయర్ వరకు స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ను అమలు పరుస్తున్నా మని, న్యూ ఇయర్ అంటూ రోడ్లపైకి వచ్చి మద్యం సేవించడం, ద్విచక్ర వాహనాలు తిప్పడం, మద్యం సేవించి, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. పోలీస్ వ్యవస్థ నిబంధనలను ప్రజలు తూచా తప్పక పాటించాలని, డిసెంబర్ 31 తేదీన సాయంకాలం 4గంటల నుండి జనవరి 1వ తారీఖు ఉదయం 9 గంటల వరకు హొటల్స్, రెస్టారెంట్స్, డాబాలు, మూసివేయాలన్నారు. మద్యం సేవించి రోడ్లపైవాహనాలతో యువకులు తిరుగుతూ కనిపిస్తే కేసులు పెడతామనిఎస్ ఐ హెచ్చరించారు. పట్టణం లో, గ్రామాలలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు, అల్లర్లకు, తావు లేకుండా పటిష్ట భద్రతను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. న్యూ ఇయర్ అంటూ యువకులు విచ్చలవిడిగా మధ్యం సేవించి, వాహనాలు నడుపుతూ, మీ అమూల్యమైన ప్రాణాలను పోగొట్టుకునే పరిస్థితి ఏర్పడుతుందని, ఈ విషయాన్ని ప్రజలు, యువ కులు ముఖ్యంగా యువత వారి తల్లి, దండ్రులు గమనించి పోలీసు వ్యవస్థ ఇచ్చిన నిబంధనలను ప్రజలందరూ తప్పనిసరిగా పాటించాలని ఎస్ ఐ నాగార్జున విజ్ఞప్తి చేశారు.

# నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆశిస్తూ...

## టిడిపి మండల అధ్యక్షా,కార్యదర్శుల కితాబు.!!




**జి.కొండూరు:( డిసెంబర్ 30,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** మండల కేంద్రమైన జి.కొండూరులో సోమవారం జి. కొండూరు మండల తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు అలాగే మండల పార్టీ కార్యదర్శి లంక నాగేశ్వరరావు (నాని) పత్రికా ముఖంగా మాట్లాడుతూ.... రాబోయే 2026వ నూతన సంవత్సరం మైలవరం నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, కుటుంబ సభ్యులకు,మిత్రులకు ఈ నూతన సంవత్సరం అన్ని విధాలుగా మంచి జరగాలని ప్రతి ఒక్కరూ సుఖ ఆరోగ్య సౌభాగ్యాలతో ఉండాలని కోరుతూ.... ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర.... సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ జేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగానే వారు మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్న మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ నియోజవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలని కోరుతూ.....ఆయన సుఖ ఆరోగ్య సౌభాగ్యాలతో ఉండాలని ఆశిస్తూ నూతన సంవత్సర మరియు సంక్రాతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు వేములకొండ వెంకటేశ్వరరావు,లంకా నాగేశ్వరరావు( నాని )లు పత్రికా ముఖంగా తెలిపారు.


# మైలవరం నియోజవర్గ అభివృద్ధికి బాటలు వేస్తున్న ఎమ్మెల్యే వసంత కు నూతన సంవత్సర,సంక్రాతి శుభాకాంక్షలు...!!!

## అంకేం ఇందిరా ప్రియదర్శిని,అంకెం సురేష్..!!




**జి.కొండూరు:( డిసెంబర్ 30,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** మండల కేంద్రమైన జి.కొండూరులో సోమవారం రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకేం ఇందిరా ప్రియదర్శిని,అలాగే మైలవరం నియోజకవర్గ రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్ పత్రికా ముఖంగా మాట్లాడుతూ....మన మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మైలవరం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేయడమే కాకుండా, నియోజవర్గంలో గత ప్రభుత్వ అలసత్వం వలన ప్రధాన రహదారులు అలాగే అనేక రహదారులు గుంటలు మయంగా ఏర్పడి,ప్రయాణికులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని ఈ తరుణంలో ఎమ్మెల్యే వసంత అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల లోపు,లోనే ప్రధాన రహదారులను అనేక రహదారులను నూతనంగా నిర్మించడమే కాకుండా మైలవరం నియోజవర్గ అభివృద్ధికి పిటలు వేస్తుండటం అభినం దనీయమన్నారు. ఈ నూతన సంవత్సరం మైలవరం నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే వసంత మరింత కృషి చేయాలని అలాగే ఆయన జీవితం సుఖ ఆరోగ్య సౌభాగ్యాలతో... విరిసివిరియాలని ఆశిస్తూ... ఈ సందర్భంగానే ఎమ్మెల్యే వసంతకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు అలాగే మైలవరం నియోజవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు,టిడిపి నేతలకు,కార్యకర్తలకు నూతన సంవత్సరం.... సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ జేస్తున్నట్లు అంకేం ఇందిరా ప్రియదర్శిని,అంకేం సురేష్ పత్రికా ముఖంగా తెలిపారు.

# వేణుగోపాలస్వామి కి పూజలు నిర్వహించిన వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాది లింగేశ్వర బాబు



**గుంతకల్లు డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):** వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా మంగళవారం గుంతకల్లు మండలం తిమ్మాపురం గ్రామం నందు తిమ్మాపురం గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబు రావు,వడ్డే నాగ ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వేణు గోపాల స్వామి పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గాదిలింగప్ప కుమారుడు వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.గాదిలింగేశ్వర బాబు ( చిన్న బాబు) పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో తిమ్మాపురం గ్రామ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నగర సంకీర్తనలతో ఆకట్టుకున్న 'ముక్కోటి' ఆధ్యాత్మిక శోభ.

భక్తిశ్రద్ధలతో మేలుకొలుపు సేవలు

గన్నవరం,సీతాపురం,నందిగామ గ్రామాలలో వైభవంగా నగర సంకీర్తనలు..





**ఎటపాక,డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):**ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎటపాక మండలం ఆధ్యాత్మిక వాతావరణంతో వెల్లివిరిసింది.గన్నవరం గ్రామంలోని శ్రీ కార్తికేయ శివాలయం,సీతాపురం గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ,నందిగామ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాల కేంద్రంగా మంగళవారం తెల్లవారుజాము నుంచే భక్తి శ్రద్ధలతో నగర సంకీర్తన,మేలుకొలుపు సేవలను సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గన్నవరం,సీతాపురం, నందిగామ గ్రామాలలో వైభవంగా నిర్వహించారు.జై శ్రీరామ్,జై హనుమాన్,గోవిందా గోవిందా అంటూ నామస్మరణలు,శివనామ స్మరణతో పురవీధులు భక్తిభావంతో నిండిపోయాయి.భక్తులు స్వామివారికి హారతులు సమర్పించి,నైవేద్యాలు అర్పించారు.ఈ సందర్భంగా సమరసత సేవ ఫౌండేషన్ ధర్మ ప్రచారకులు కరి చిన్న శ్రీనివాస్ మాట్లాడుతూ,భారతీయ సంస్కృతికి మూలస్తంభమైన సనాతన హిందూ ధర్మాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు."మన ఆచార వ్యవహారాలు,ధార్మిక విలువలను రాబోయే తరాలకు అందించడం ప్రతి హిందువుపై ఉన్న బాధ్యత.ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించి,ధార్మిక చింతనకు బలాన్నిస్తాయి" అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ముక్కోటి ఏకాదశి వేడుకలలో పాల్గొని విజయవంతం చేశారు.

# ఎమ్మిగనూరు టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు డిసెంబర్ 30(ప్రజా జ్యోతి):** పట్టణంలో నూతనంగా ఏర్పాటైన ఎమ్మిగనూరు టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,టిప్పర్ యజమానులు ఐక్యంగా పనిచేస్తూ, రవాణా రంగ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని ఆకాంక్షించారు.అలాగే, కార్మికుల సంక్షేమం, ఉపాధి అవకాశాల పెంపులో అసోసియేషన్ కీలక పాత్ర పోషించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు, పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యూటీఎఫ్ డైరీ ,క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్యాపిలి డిసెంబర్ 30 ప్రజాజ్యోతి:** యూటీఎఫ్ ప్యాపలి మండల శాఖ మండల అధ్యక్షులు రాజేంద్ర ఆధ్వర్యంలో ప్యాపలి మండల విద్యావనరుల కేంద్రంలో మండల విద్యాధికారులు మహేశ్వర రెడ్డి, వెంకటేష్ నాయక్ గారి చేతుల మీదుగా యూటీఎఫ్ 2026 డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరించారు.కార్యక్రమంలో యూటీఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్ మాట్లాడుతూ యూటీఎఫ్ డైరీ ప్రతి ఉపాధ్యాయుని వద్ద ఉండవలెనని అందులో ఉపాధ్యాయ సర్వీస్ రూల్స్ తో పాటు విద్యా సంబంధ సంపూర్ణ సమాచారం ఉంటుంది అని అన్నారు.ఉపాధ్యాయుల సంక్షేమం కోసం రాజీలేని పోరాటం చేస్తున్న ఏకైక సంఘం యూటీఎఫ్ అని ,భవిష్యత్ లో %ూ=జ,×=% కొరకు మనకు రావాల్సిన ఆర్థిక బకాయిల కొరకు పోరాటాలు చేయాల్సి ఉందని అన్నారు.కార్యక్రమంలో యూటీఎఫ్ ప్యాపలి మండల సహాధ్యక్షులు అబ్దుల్ రహీం,నాగమణి తో పాటు యూటీఎఫ్ కార్యకర్తలు నాయకులు అమీర్ బాషా,షేక్షావలి,నరసింహయ్య,కీర్తి చందర్,మహబూబ్ బాషా,సురేష్,అంబటి సుబ్బయ్య, పురుషోత్తం, భాను ప్రసాద్,నాగిరెడ్డి,పక్కీరమ్మ,శాంతిప్రియ,అస్మా బేగం,నస్రీన్,యాస్మీన్‌లి

# తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న...లేకపోయినా పజ్జూరు వెంకటేశ్వరరావు( బుల్లి ) పార్టీ అభివృద్ధికి చేసిన కృషి అభినందనీయం..!!



**జి.కొండూరు:( డిసెంబర్ 30,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):**మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి) 2019 సంవత్సరంలో డిసెంబర్ 25వ తేదీన తెలుగుదేశం పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులుగా.... బాధ్యతలు చేపట్టారు.రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఆనాడు లేనప్పటికీ పార్టీ బలోపేతం కోసం, పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు కార్యక్రమాలను తూచ-తప్పకుండా వెంకటేశ్వరరావు (బుల్లి) అమలు పరిచారు. ఆనాడు ముఖ్యంగా" బాబు షూరిటీ... ఇదేం కర్మ " పార్టీ అధిష్టానం ఇచ్చిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, దిగ్విజయంగా పూర్తి చేశారు.అలాగే అమరావతి నుండి దేవస్థానం వరకు బస్సు యాత్రకు దోహదపడ్డారు. అలాంటి దేవస్థానం కార్యక్రమాలకు బస్సులు ద్వారా ప్రజలను తరలించే విధానంలో....ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కార్యకర్తలను, ప్రజలను తరలించారు. అలాగే కరోనా సమయంలో కొంతమంది రైతుల వద్ద సహకారం తీసుకొని,కొంత సొంత ఖర్చులు పెట్టుకొని అనేకమంది పేదలకు ఉచితంగా నిత్యవసర సరుకులను పంపిణీ చేసిన నాయకుడిగా (బుల్లి) ప్రజల్లో గుర్తింపు పొందారు. అలాగే 2021 సంవత్సరంలో ఎంపీటీసీ. ..జెడ్పీటీసీ... ఎంపీపీ ఎన్నికల్లో అభ్యర్థులను పోటీకి దింపటానికి అధిష్టానం ఇష్టపడక పోతే... పార్టీ గుర్తింపు కోసం పోటీలో ఉండాలనే ఉద్దేశంతో ఆనాడు అభ్యర్థులను పోటీకి దింపిన ఘనత వెంకటేశ్వరరావు (బుల్లి)కి దక్కుతుందని చెప్పవచ్చు.అలాగే జి.కొండూరులో ఎన్టీఆర్ విగ్రహానికి కింద మార్బుల్స్ వేయించడానికి కొంతమంది దాతల సహకారం తోపాటు, కొంత సొంత ఖర్చులు పెట్టుకొని విగ్రహం కింద గోడలకు మార్బులు వేయించి, అలాగే రంగులు వేయించిన పరిస్థితి ఉంది. అలాగే 2022 సంవత్సరంలో పార్టీ సభ్యత్వాలు వసూలు చేసే సమయంలో... కార్యకర్తలు కొందరు ఓటీపీలు చెప్పడానికి భయపడిన తరుణంలో.... 1870 సభ్యత్వాలను కార్యకర్తల నుండి కట్టించుకొని సుమారు 70వేల వరకు సొంత డబ్బులు పెట్టుకొని సభ్యత్వాలను కట్టించడం జరిగిందని చెప్పడంలో అతియోశక్తి కాదు..!!అలాగే జి.కొండూరులో పాత రహిత హోటల్ వద్ద రైతు పోరు దీక్ష సందర్భంగా సొంత డబ్బులు పెట్టుకొని రైతులను తరలించడం జరిగింది.అలాగే పరిటాలలో జరిగిన రైతు పోరు కార్యక్రమానికి టిడిపి యువ నాయకులు మైలవరం నియోజకవర్గ రైతు ప్రధాన కార్యదర్శి అంకేం సురేష్ తో కలిసి ట్రాక్టర్ల ద్వారా రైతులను... కార్యకర్తలను ఇరువురు సొంత ఖర్చులతో రైతు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. అలాగే ఆనాడు చంద్రబాబు నాయుడు అరెస్టు సమయంలో కార్యకర్తలతో కలిసి పలువురు నాయకులతో కలిసి బంద్ లు గాని, ర్యాలీలు కానీ దీక్షలు కానీ,కాగడాలతో ప్రదర్శనలు కానీ, అంకేం సురేషు,బుల్లి ఈ ఇద్దరు నాయకులు కార్యక్రమాలను విజయవంతంగా జరపడం జరిగిందని చెప్ప వచ్చు. అలాగే జయహో బీసీ గర్జన కార్యక్రమానికి కూడా సొంత ఖర్చులతో ఈ ఇరువులు నాయకులు ...కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని అలాగే యువగళం కార్య క్రమం సందర్భంగా గన్నవరం టూ... విజయవాడ లోకేష్ ర్యాలీ సందర్భంగా కార్యకర్తలను,యువకులను సొంత ఖర్చు లతో ఇరువురు కలిసి ర్యాలీకి తరలించడం జరిగిందని, అలాగే వరదల సమయంలో ముంపు బాధితులకు టిఫిన్ భోజనాలను సొంత ఖర్చులతో అందించడం జరిగిందని చెప్పవచ్చు. అలాగే దాతల ద్వారా బాధితులకు వస్త్రాలను అందించడం జరిగిందని అలాగే సొంత డబ్బులతో జి.కొండూరులోని ఎస్టీ ఏరియాలో 50 మీటర్ల పొడవున సీసీ రోడ్ ను నిర్మించడమే కాకుండా,5వ వార్డులో మంగలి బజార్ లో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడం, అలాగే హిందూ స్మశాన వాటికలో జంగిల్ క్లియరెన్స్ చేయడం, అలాగే ఎవరైనా మరణిస్తే మట్టి ఖర్చుల నిమిత్తం 5 వేల నుండి 10వేల వరకు అంకేం సురేష్ పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి) బాధితులకు ఆర్థిక చేయూత అందించడం జరిగిందని చెప్పవచ్చు. ఏది.... ఏమైనా తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా... పార్టీ బలోప్రేతానికి పజ్జూరు బుల్లి, అంకేం సురేష్ చేసిన కృషి అభినందనీయమని గ్రామ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అగ్ని ప్రమాద బాధిత ఆదివాసీ కుటుంబాలకు జమాల్ ఖాన్ ఆసరా

ఇళ్ల నిర్మాణానికి సామాగ్రి వితరణ



**ఎటపాక,డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):**ఎటపాక మండలం నల్లకుంట గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు ఇళ్లు పూర్తిగా దగ్ధమై సర్వం కోల్పోయిన ఆదివాసీ కుటుంబాలకు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు,జెకెసి ట్రస్ట్ చైర్మన్ డా.జమాల్ ఖాన్ మానవీయ సహాయాన్ని అందించారు.మంగళవారం బాధిత కుటుంబాలకు ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సామాగ్రిని ఆయన స్వయంగా అందజేశారు.గత నెల నల్లకుంట గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజనులు తెల్లం శ్రీను,తెల్లం సత్యరాజుల ఇళ్లు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా కాలిపోయాయి.ఈ సంఘటనలో కుటుంబాలు నివాసం, గృహోపకరణాలు సహా అన్నింటినీ కోల్పోయాయి. బాధితుల దయనీయ పరిస్థితిని గ్రామస్తులు,ఇరుగుపొరుగువారు జెకెసి ట్రస్ట్ చైర్మన్ డా.జమాల్ ఖాన్ దృష్టికి తీసుకువెళ్లారు.దీనికి వెంటనే స్పందించిన డా.జమాల్ ఖాన్, బాధిత కుటుంబాలకు ఇళ్ల పునర్నిర్మాణానికి అవసరమైన సిమెంట్ రేకులు,ఇనుప పైపులు తదితర నిర్మాణ సామాగ్రిని అందజేసి తన సేవా మనసును చాటుకున్నారు.ఆయన చేసిన ఈ సహాయానికి బాధిత కుటుంబాలు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, ఎటపాక టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, పి. సల్మాన్ రాజు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రుడ్యార్డ్ కిప్లింగ్ జయంతి వేడుకలు



**పోడూరు, డిసెంబర్ 30,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ )**స్థానిక అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల,పాలకొల్లు ఆంగ్ల విభాగం ఆధ్వర్యం లో రుడ్యార్డ్ కిప్లింగ్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఆంగ్ల అధ్యాపకులు జి డి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సభకు ముఖ్య అతిధిగా కళాశాల ప్రిన్సిపాల్ డా టి రాజరాజేశ్వరి హాజరై మాట్లాడుతూ రుడ్యార్డ్ కిప్లింగ్ సాహిత్యం యువతలో నైతిక విలువలు, దేశభక్తి, మానవతా దృక్పథాన్ని పెంపొందిస్తుందని అన్నారు.ఆయన రాసిన జంగిల్ బుక్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొంది 1907 లో నోబుల్ బహుమతి అందుకు న్నదన్నారు.ఆంగ్ల సాహిత్యంలో మొట్టమొదటి నోబుల్ అందుకున్న వ్యక్తి ఆయనే అన్నారు. జంగిల్ బుక్ లోని పాత్రలు,సన్నివేశాలు గొప్పవని ఆ పుస్తకం లో ప్రతి అంశాన్ని ఒక కళాత్మ కంగా రచయత తీర్చిదిద్దారన్నారు.అటువంటి వ్యక్తుల జీవితాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని వృద్ధిలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి కృష్ణ , తెలుగు శాఖాధిపతి డా బూసి వెంకటస్వామి ,స్టూడెంట్ కౌన్సిల్ కన్వీనర్ డా సిహెచ్ ఉషారా ణి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి విజయలక్ష్మి,కె పార్థసారథి బి రమేష్ కుమార్ ,వి శిరీష, శివకృష్ణ ,పి శ్రీనివాసరావు పి.దుర్గేశ్వరి,బి. ఆశాజ్యోతి, డి.మన్మధ రావు, కె.స్వర్ణలత, పి జోష్నా బికెవి రామలక్ష్మి, డి హెప్సి రాణి తదితరులు పాల్గొన్నారు.

# చీరాల వైద్యశాలలో ఆధునిక ల్యాబ్, క్రిటికల్ కేర్ యూనిట్‌తో మెరుగైన వైద్యం

**బాపట్ల డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లా ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు మరింత చేరువ కాబోతున్నాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వీర పాండ్యన్ తెలిపారు. చీరాల ప్రాంతీయ వైద్యశాల ఆవరణలో ఇండియన్ పబ్లిక్ హెల్త్ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మిస్తున్న నూతన వైద్య సదుపాయాలు త్వరలో అందుబాటులోకి రానున్నాయన్నారు.రూ.2.5 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌తో పాటు రూ.25 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన నాలుగు అంతస్తుల క్రిటికల్ కేర్ యూనిట్ భవన నిర్మాణ పనులను కమిషనర్ వీర పాండ్యన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవా మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. వైద్యశాల ప్రాంగణమంతా సందర్శించి, నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.50 పడకల సామర్థ్యంతో అత్యాధునిక పరికరాలతో క్రిటికల్ కేర్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. ఈ భవనం పూర్తయితే అత్యవసర వైద్యంలో గణనీయమైన మార్పు కనిపిస్తుందని కమిషనర్ తెలిపారు. చీరాల ప్రాంతీయ వైద్యశాలకు ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో రోగులు వస్తుండటంతో, రోజుకు సుమారు 200 మంది నుంచి రక్త నమూనాలు సేకరించాల్సిన అవసరం ఉందని, అందుకే ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ అత్యవసరమైందని కలెక్టర్ వివరించారు. ఏపీఎంఐడీసీ ద్వారా చేపట్టిన ఈ నిర్మాణ పనులను ఎ ప్ప టి



కప్పుడు పర్యవేక్షిస్తున్నామని, ఏడాదిలోగా పూర్తి చేయా లనే లక్ష్యంతో చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ కమిషన ర్‌కు తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని బాప ట్ల జిల్లాకు ప్రభుత్వం ఈ కీలక వైద్య మౌలిక సదుపాయాలను మంజూరు చేసిందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిపారవశ్యంలో చింతూరు: వైభవంగా 'ముక్కోటి' ఉత్తర ద్వార దర్శనం



**చింతూరు,డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):** ధనుర్మాస పుణ్యఘడియల్లో అత్యంత విశిష్టమైన 'వైకుంఠ ఏకాదశి' పర్వదినాన్ని పురస్కరించుకుని చింతూరు మండలంలోని వైష్ణవాలయాలు భక్తజనసందోహంతో పోటెత్తాయి.ముక్కోటి ఏకాదశి నాడు ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే..మూడు కోట్ల ఏకాదశుల వ్రత ఫలితం దక్కుతుందనే అచంచల విశ్వాసంతో భక్తులు వేకువజామునే ఆలయాలకు తరలివచ్చారు.మండలంలోని వాల్మూరుగొంది గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామాలయం వద్ద ముక్కోటి ఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.గ్రామస్తులందరూ ఐక్యమత్యంతో లక్ష్మణ,హనుమ సమేత శ్రీ సీతారామచంద్రమూర్తిని ఉత్తర దిశగా అలంకరించి,ఉత్తర ద్వార దర్శనాన్ని ఏర్పాటు చేశారు.ఈ దేవాలయంలో మొదటిసారిగా వైకుంఠ ఏకాదశిని నిర్వహించడం విశేషం.ఈ సందర్భంగా స్వామివారిని పల్లకిలో అధిష్టింపజేసి ,గ్రామంలో శోభాయమానంగా ఊరేగించారు.భక్తుల 'రామ నామ' సంకీర్తనలతో గ్రామం మారుమోగింది.ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.చింతూరులోని శ్రీ కోదండ రామాలయంలో కూడా వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి.స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తుల కోసం ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు.ఆధ్యాత్మిక చింతనతో,భజనలతో చింతూరు పరిసర ప్రాంతాలన్నీ వైకుంఠాన్ని తలపించాయి.

# న్యూ ఇయర్ మత్తులో డ్రైవింగ్ చేస్తే జైలే దారి



### చింతూరు సీఐ గోపాలకృష్ణ కఠిన హెచ్చరిక

**చింతూరు,డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):** నూతన సంవత్సర వేడుకలు ఆనందంగా జరుపుకో వాలని, అయితే ఆ ఆనందం ఇతరుల ప్రాణాలకు ప్రమాదంగా మారకూడదని జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ ఐపీఎస్, చింతూరు ఏఎస్పీ హేమంత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు చింతూరు సీఐ గోపాలకృష్ణ ప్రజలకు కఠిన హెచ్చరిక జారీ చేశారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎలాంటి సానుభూతి చూపకుండా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. టూ వీలర్‌పై ముగ్గురు ప్రయాణిస్తే కేసులు నమోదు చేస్తామని, అలాగే మితిమీరిన వేగంతో వాహనాలు నడిపితే కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చ రించారు.ప్రతి సంవత్సరం న్యూ ఇయర్ వేడుకల సమయంలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈసారి ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు."సెలబ్రేషన్ కుటుంబంతో, సురక్షితంగా జరుపుకోవాలి. మత్తులో వాహనం నడపడం నేరం శిక్ష తప్పదు" అని సీఐ గోపాలకృష్ణ స్పష్టం చేశారు.న్యూ ఇయర్ రాత్రి నుంచి జనవరి 1 వరకు మండల వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు చేపడతామని తెలిపారు. డీజేలకు అనుమతి లేదని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడితే తక్షణమే అరెస్ట్ చేసి, కోర్టుకు హాజరు పరుస్తామని వెల్లడించారు.మహిళలు, యువత, వృద్ధుల భద్రతే లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. న్యూ ఇయర్ వేడుకలు సంతోషంగా ముగియాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పోలీసులు సూచించారు."మత్తు వద్దు %-% భద్రతే ముద్దు" అన్న సందేశాన్ని ప్రజలు అర్థం చేసుకొని పోలీస్ శాఖకు సహకరించాలని చింతూరు సీఐ గోపాలకృష్ణ విజ్ఞప్తి చేశారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంనకు మహాత్మా గాంధీ పేరునే ఉంచాలి..



### జోగాడ ఉమామహేశ్వరరావు.


**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. డిసెంబర్ 30.** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు వికసిత్ బారత్ గ్రామీణ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్ గా మార్చడం తగదని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంనకు మహాత్మా గాంధీ పేరునే ఉంచాలని వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో.డిమాండ్ చేశారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం విది విధానాల్లో 40 శాతం వాటా రాష్ట్ర ప్రభుత్వమే భరించ మనడం వలన ఆంద్రా లో ఈ పథకం అమలులో వెనక పడవచ్చునని అయన పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు గారు నాయకత్వంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకం,ప్రభుత్వ మెడికల్ కాలేజీలను అలాగే ఎన్నో ప్రభుత్వ భూములు ప్రైవేటు ఫరం చేయడమే కాకుండా ., ఉన్న పాత పథకాల్లో కోత విదించడమో లేదా ఆ పథకాలు తీసేయడమో చేస్తున్నదన్నారు. ఉపాధి హామీ పథకం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం షేర్ భరించాలంటే.. ఈ రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం సక్రమంగా అమలు జరగక పోవచ్చునని ఇందువలన చాలా మంది గ్రామాల నుంచి వలసలు ఎక్కువ అవుతాయని అందువలన యథాతథంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం గా పేరును ఉంచేసి., ఎప్పటి వలె 100 శాతం నిధులు కేంద్రమే ఇచ్చినట్లయితే ఈ ఉపాధి హామీ పథకం విజయవంతం అవుతుందని ఉత్తరాంధ్ర , రాయల సీమలోనే కాదు కోస్తాంధ్ర నుండి కూడా గ్రామ ప్రజలు వలసలు తగ్గుతాయని అయన పేర్కొన్నారు.

# రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన కెఎన్ఆర్ హైస్కూల్ ఒకేషనల్ విద్యార్థులు




**డిసెంబర్ 30 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** రాష్ట్ర స్థాయిలో జరిగిన వృత్తి విద్య మెగా కాంపిటేషన్ కార్యక్రమంలో నెల్లూరు జిల్లాకు చెందిన నెల్లూరు కేఎన్ఆర్ హైస్కూల్ విద్యార్థులు ఒకేషనల్ విభాగంలో రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి సాధించి తమ సత్తా చాటారు. ఇటీవల జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన కేఎన్ఆర్ హైస్కూల్ విద్యార్థులు, రాష్ట్రస్థాయిలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని పాల్గొన్న మొదటి సంవత్సరంలోనే ఏకంగా మూడో స్థానం కైవసం చేసుకుని నెల్లూరు జిల్లా పేరును రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకొని వచ్చేలా నిలిచారు. రాష్ట్రస్థాయిలో జిల్లా పేరు నిలిచేలా చేసిన ఒకేషనల్ ఉపాధ్యాయిని రాగి కళ్యాణి ని జిల్లా విద్యాశాఖ అధికారి ,జిల్లాలోని పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా రాగి కళ్యాణి మాట్లాడుతూ తమ కెఎన్ఆర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు విజయ ప్రకాష్ ప్రోత్సాహం ఉపాధ్యాయులు రవీంద్ర కిరణ్ కుమార్ సహకారం, విద్యార్థులు నందిని, కల్పన ,రోషిని, గౌరీ ,మహాలక్ష్మి, అవినాష్ ,ల కృషి పట్టుదలతో ,జిల్లా విద్యాశాఖ అధికారుల నమ్మకం తో తాము ఈ ఘనత సాధించామని తెలిపారు. ఇదే పట్టుదలతో రాబోయే రోజుల్లో మొదటి స్థానంలో నిలుస్తామని తెలిపారు. పిల్లలను అనునిత్యం ప్రోత్సహిస్తున్న వారి తల్లిదండ్రులను సైతం ఆమె అభినందించారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులకు రుణ చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):** నియోజకవర్గ ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర రెడ్డి నందవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని రైతులకు రుణ చెక్కుల పంపిణీ చేశారు. సహకార చైర్మన్ గోపాల్, మండల కన్వీనర్ ఖాసిం వలి ఆధ్వర్యంలోరైతులకు మొత్తం రూ. 1.13 కోట్ల విలువైన రుణాలను 23 మంది రైతులకు ఎమ్మెల్యే బీవీ జై నాగేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా చెక్కుల రూపంలో అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ, రైతులు ఆర్థికంగా బలపడాలనే లక్ష్యంతో సహకార సంఘాలను ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తోందని తెలిపారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతులకు నమ్మకమైన ఆధారంగా నిలవాలంటే సకాలంలో రుణాల మంజూరు,రుణాల తిరుగుబాటు ( ఎన్.పి.ఐ రికవరిస్) మెరుగుపడటం అత్యంత అవసరమని సూచించారు.అలాగే, నందవరం పిఎసి ను ఆదర్శ సహకార సంఘంగా తీర్చిదిద్దేందుకు సాంకేతిక అభివృద్ధి, పారదర్శక నిర్వహణ, రైతులకు అనుకూల సేవలు మరింత విస్తరించాలని అన్నారు.రుణాల సకాలపు తిరుగుబాటుతో సంఘం ఆర్థిక స్థిరత్వం సాధించి,రైతులకు మరింత మెరుగైన సేవలు అందించగలదని ఎమ్మెల్యే బీవీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ పుష్పవతి, ఎంపీడీవో పుల్లయ్య, తాసిల్దార్ కే శ్రీనివాసులు, సహకార సంఘం అధ్యక్షులు, డైరెక్టర్లు, అధికారులు, రైతులు మరియు స్థానిక నాయకులు ఇబ్రహీంపురం శంకరమ్మ,నదికైరవడి వీరారెడ్డి, పెద్దకొత్తిలి సోమన్న,నది కైరవాడి కురవ వీరేష్, ఆదిశేషు, మిట్టసామపురం వీరేష్, గురుజాల శివారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు కిషోర్ గునుకుల -జనసేన పార్టీ



**డిసెంబర్ 30 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** కోటి దేవతలు భూలోకానికి అవతరించే పర్వదినం,ఈ రోజున భగవంతుడు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిస్తాడని మన అని సనాతన ధర్మం చెబుతుంది.శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడం ఎంతో ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించింది.జనసేన పార్టీ వ్యవస్థాపకులు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఎప్పు డూ "ఆధ్యాత్మికతతో కూడిన సేవా భావమే నిజమైన రాజకీయ ధర్మం" అని చెబుతుంటారు. అదే స్ఫూర్తితో, ఆయన మార్గదర్శకత్వంలో ప్రజాసేవ చేయడానికి శక్తి, సంకల్పం ఇవ్వా లని శ్రీ రంగనాథ స్వామి వారిని కోరుతూ కూటమి పరిపాలన లో రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, ఆరోగ్యం, సుఖసంతోషాలు కలగాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ధర్మం-న్యాయం-అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

# మృతుల కుటుంబాలకు జమాల్ ఖాన్ ఆపన్నహస్తం



## నర్సింగపేట,పల్లూరులో బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

**కూనవరం,డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** కూనవరం మండలం నర్సింగపేట గ్రామంలో తండ్రి,కొడుకులు అకాలంగా మృతి చెందిన హృదయ విదారక ఘటన విషయం తెలుసుకున్న వెంటనే జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ,చైర్మన్ డా.జమాల్ ఖాన్ స్పందించారు.బాధిత కుటుంబాన్ని ప్రత్యక్షంగా కలుసుకుని ఓదార్చిన జమాల్ ఖాన్, వారి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.6 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా "మీ కుటుంబానికి మేము ఎప్పుడూ అందుబాటులో ఉంటాం. ఎటువంటి సహాయం కావాలన్నా నిర్భయంగా సంప్రదించండి" అంటూ భరోసా ఇచ్చారు.అదేవిధంగా,పల్లూరు గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ కార్యకర్త దాసరి నాగేశ్వరరావు భార్య అకాల మరణం చెందడంతో వారి కుటుంబాన్ని కూడా కలిసి ఓదార్చారు. ఈ కుటుంబానికి రూ.3 వేల ఆర్థిక సహాయాన్ని అందిస్తూ,పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు యడవల్లి భాస్కరరావు,ఉపాధ్యక్షుడు చెలికాని ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అప్పారావు, ఇంటి భాస్కర్ రావు,బొట్టు భాస్కర్ రావు,బొబా వెంకటేశ్వర్లు,మడకం చిన్ని, మడెం సీతారామయ్య తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.బాధిత కుటుంబాల పట్ల జమాల్ ఖాన్ చూపిన మానవత్వం,సేవాభావం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది.

# కొమరం ఆశయ సాధనే లక్ష్యంగా సాగాలి

### సీపీఎం ఆధ్వర్యంలో కొమరం లక్ష్మినారాయణ 13వ వర్ధంతి



**కూనవరం,డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** కూనవరం మండలంలోని అభిచర్ల గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో దివంగత కొమరం లక్ష్మినారాయణ 13వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు కొమరం లక్ష్మినారాయణ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం కొమరం పెంటయ్య అధ్యక్షతన రవ్వ ప్రసాద్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు మాట్లాడుతూ, కొమరం లక్ష్మినారాయణ ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్‌గా సేవలందిస్తూ ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు.అలాగే రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేసి రైతుల హక్కుల కోసం పోరాడిన నాయకుడిగా ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు.సీపీఎం పార్టీలో మచ్చలేని నాయకుడిగా గుర్తింపు పొందిన కొమరం లక్ష్మినారాయణ గ్రామీణ స్థాయి నుంచి పార్టీ కార్యకర్తగా ఎదిగి,తక్కువ కాలంలోనే అనేక ప్రజాపోరాటాలకు రూపకల్పన చేసి సమస్యల పరిష్కారానికి మార్గం చూపారని తెలిపారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని, కొమరం చూపిన బాటలో నడుస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బాబు బొర్రయ్య,సర్పంచ్ సోడె శంకర్, కుటుంబ సభ్యులు లక్ష్మి, కొమరం ప్రభాకర్, భీష్మారావు, రామకృష్ణ,శాంతి,కిషోర్, ఉదయ్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో శాంతియుతంగా ఉండాలని

### ఆ లక్ష్మీ నరసింహ స్వామిని ప్రార్ధించిన రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ



**డిసెంబర్30 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** మంగళవారం వైకుంఠ ఏకాదశీ పర్వదినాన్ని పురస్కరించుకొని నెల్లూరు లోని నరసింహకొండ వద్ద వేంచేసియున్న శ్రీ. వేదగిరి లక్ష్మీ నరాంసింహ స్వామి మరియు అలివేలు మంగమ్మ వారిని సతీ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజల అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం స్వామి వారిని దర్శించు కొవడం ఆనవాయితీగా ఉన్నదని అలాగే అభయం చేయించడం జరుగుతుందని అన్నారు. ఏకాదశి రోజు స్వామి వారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.ఈ పర్వదినాన్ని అందరూ సుఖ సంతోషాలు తో జరుపుకోవాలని రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియచేసారు.రాష్ట్ర ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో, తో ఆయురారోగ్యాలతో శాంతియుతంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అర్చకులు వేద ఆశీర్వచనాలు అందజేయడం తో పాటు తీర్థ ప్రసాదాలను అందజేశారు.తొలుత ఆలయ అర్చకులు మంత్రివర్యులకు ఆలయ నిబంధన తోటి పూర్ణకుంభ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ అచ్యుత శంకర రెడ్డి, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## నందవరం మండల కేంద్రంలో నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రారంభం ఎమ్మెల్యే బీవీ



**నందవరం డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి ):**మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ పుష్పవతి, మండల కన్వీనర్ మాచాపురం కాసిం వలి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ కార్యాలయం అనేది కేవలం భవనం మాత్రమే కాదని, ఇది ప్రజాసేవకు కేంద్రం, కార్యకర్తల శక్తికేంద్రం, ప్రజల సమస్యలకు పరిష్కార వేదిక అని అన్నారు.పార్టీ బలోపేతానికి కార్యకర్తలే ప్రధాన బలమని,ప్రతి కార్యకర్తను నాయకుడిగా తీర్చిదిద్దడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సహాయంకోసం ఎదురు చూపు

### ఆపన్నహస్తంకోసం ఎదురుచూపు



**వి.ఆర్.పురం,డిసెంబర్30(ప్రజా జ్యోతి) :** వరరామచంద్రాపురం, మండలం, సోముల గూడెం గ్రామం రామవరం,పంచాయతీ గ్రామస్తులైన కొమ్మెన వెంకన్న,చిన్నకుమారుడు 21 తారీఖున చిన్నఆర్కూర్,గ్రామంలో ఆర్" అండ్"బి రోడ్డు దాటే క్రమంలో టూవీలర్(ద్విచక్ర వాహనం) బుల్లెట్ బండి తగిలి యాక్సిడెంట్ జరిగింది.అప్పటినుండి ఇప్పటి దాకా ఖమ్మం వాత్సల్య చిల్డ్రన్స్ హాస్పిటల్ లో ఎమర్జెన్సీ వార్డులో చికిత్స అందిస్తున్నారు. తలకి బాగాతగలడం వలన అపస్మారక స్థితిలో ఉన్నాడు. ఇప్పటికే వారంరోజులు గడుస్తున్నా!ఇంకా కోలుకోలేదు.వాళ్ళ నాన్న తనకున్న దాంట్లోనుంచి చాలాడబ్బు ఖర్చు పెట్టి బాగు చేయించాలని తాపత్రయపడుతున్నాడు.పరిస్థితి అంతంత మాత్రంగా!పేద కుటుంబం, ఇప్పటివరకు మూడు లక్షలదాకా ఖర్చయింది. ఇప్పుడు మళ్ళీ హైదరాబాద్ నీలోఫర్ హాస్పిటల్ కి రిఫర్ చేశారు.ఈరోజు అక్కడికి వెళ్లారు వెళ్తున్నారు. రోజుకి 30 నుంచి 40 వేల రూపాయలు దాకా ఖర్చవుతుంది చాలా భారంగాఉంది.దాతలు సహాయంకోసం, చూస్తున్నారు.ఆదుకోవాలని మీవంతు సహాయం చేయగలరని కోరి అభ్యర్థిస్తున్నారు.ఫోన్ పే నంబర్ 9177954340, కొమ్మెనా వెంకన్న..

## డిసెంబర్ 31 హద్దు మీరితే జైలు తప్పదు:ఎస్ఐ రామకృష్ణ హెచ్చరిక




**కూనవరం,డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి) :**కూనవరం మండలంలోని యువత,మందుబాబులు డిసెంబర్ 31 నూతన సంవత్సర వేడుకలను హద్దులు దాటి జరుపుకుంటే కఠిన చర్యలు తప్పవని కూనవరం ఎస్ఐ రామకృష్ణ హెచ్చరించారు.నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో శాంతిభద్రతలు భంగం కలగకుండా పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉందని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ, డిసెంబర్ 31 రోజున రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతూ బైక్ రైడ్స్ చేయడం, మద్యం సేవించి హల్చల్ చేయడం వంటి ఘటనలకు పాల్పడితే కఠినంగా శిక్షించడంతో పాటు సంబంధిత వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు.రాత్రి 10 గంటల లోపు ప్రతి ఒక్కరూ తమ తమ ఇళ్లకు చేరుకోవాలని, ఒకచోట ఇద్దరు లేదా ముగ్గురికి మించి గుమికూడరాదని సూచించారు.అదేవిధంగా రోడ్లపై కేక్ కటింగ్‌లు, అనధికార కార్యక్రమాలు నిర్వహిస్తూ పోలీసుల దృష్టికి వస్తే వెంటనే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.నూతన సంవత్సరాన్ని ఆనందంగా, సంతోషంగా జరుపుకోవాలని, కానీ ఆ ఆనందం ఇతరులకు ఇబ్బందిగా మారకూడదని తెలిపారు.రానున్న కొత్త సంవత్సరం ఎలాంటి అవాంతరాలు లేకుండా శాంతియుతంగా సాగాలని ఆకాంక్షిస్తూ మండల ప్రజలకు ముందుగానే నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎస్ఐ రామకృష్ణ తెలియజేశారు.

## భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని

### జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులకు సూచించారు.




**డిసెంబర్ 30 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** నగరంలోని ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో గల ఈవీఎం గోడౌన్లను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన మూడు గోడౌన్లను క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల సంఘం సూచించిన నిబంధనల మేరకు ఈవీఎం గోడౌన్ల వద్ద అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బీజేపీ, వైసీపీ, కాంగ్రెస్ పార్టీల ప్రతినిధులు రసూల్, శ్రీనివాస్, పి కోటేశ్వర్ రెడ్డి, బాల సుధాకర్, జిల్లా రెవెన్యూ అధికారి కె విజయ్ కుమార్, ఆర్డీవో అనూష, తాసిల్దార్ షఫీమాలిక్, ఎలక్షన్ డీటీలు ఆషర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకంగా నిర్మాణం...





**పగుళ్లతో దర్శన మిస్తున్న ప్రభుత్వం ఆసుపత్రి భవనం..**
**కుంగిపోయిన ఫ్లోరింగ్..**
**క్రాక్స్ వచ్చిన బిల్డింగ్..**
**కాంట్రాక్టర్ పై చర్యలకు డిమాండ్**
**ప్రభుత్వ ఆసుపత్రి పహారీగోడ శంకుస్థాపన కార్యక్రమంలో!...**
**సి.పి.ఎం,పార్టీ, బృందం!ఎం.పీ.పీ,కారం లక్ష్మీ...**

**వి.ఆర్.పురం,డిసెంబర్30(ప్రజా జ్యోతి) :** కాంట్రాక్టర్ చేతివాటం,నాసిరకంగా నిర్మాణం చేయడంతో ఓపినింగ్ జరిగి రెండేళ్లు కాకముందే వందలాది మందికి వైద్య సేవలు అందించాల్సిన వరరామచంద్రాపురం మండలం రేఖపల్లి,ప్రభుత్వం ఆసుపత్రికి జబ్బుచేసి గోడలుపగుళ్లు తేలిందని,ఫ్లోరింగ్ బేస్ మట్టంలో ఇసుక బదులు మట్టి పోయడం వల్ల ఫ్లోరింగ్ కృంగి పగుళ్లతో దర్శన మిస్తుందని,ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణంలో విపరీతమైన అవినీతికి పాల్పడ్డారని,ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి.సి. పి.ఎం,పార్టీ ఆరోపణలు చేస్తుంది. వివరాల్లోకి వెళ్తే మంగళవారం ప్రభుత్వఆసుపత్రి పహారీగోడ నిర్మాణం కోసం శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 10 లక్షల రూపాయలవ్యయంతో ట్రైబల్ వెల్ఫేయిర్ ఉపాధి హామీ నిధులతో చేస్తున్నారని,ఎం.పి.పి.కారం లక్ష్మీ, సర్పంచ్ పూనెం సరోజిని,రేఖపల్లి ఎం.పి.టి.సి,బంధం విజయ లక్ష్మి, కొబ్బరికాయ కొట్టి,శంకుస్థాపన పనులు ప్రారంభించారు. పనిలో పనిగా!ప్రభుత్వ వైద్య శాలను సందర్శించడం జరిగి ంది. కొత్త కొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఏమా త్రం ఆదిమరచి ఆసుపత్రికి వ చ్చే రోగులు అంతా బాగానే వుంది కధాని అడుగులు వేస్తే ఉన్న రోగంకాస్తపోయి కొత్తరోగంవచ్చే అవకాశాలు ఉన్నాయని ఎం.పి.పి.కారం లక్ష్మీ ,తీవ్రంగా ఆరోపించారు.ఈసందర్భంగా ఎం.పి.పి.కారం లక్ష్మీ,సర్పంచ్ పూనెం సరోజిని,మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం జరిగి రెండు ఏళ్ళు కావస్తుందని ఇంత దుర్మాగంగా వ్యవహారించి నిర్మాణంలో ఇంత నాసిరకంగా నిర్మించడం విడ్డురంగాఉందని వారు తీవ్రవిమర్శలు చేశారు. వేలాది మందికి దేవాలయంగా ఉపయోగపడే వైద్యశాలలో ఇంత అవినీతికి పాల్పడ్డ,దీనికి సహకరించిన ప్రతీఒక్కరికీ రోగుల ఉసురు తప్పకుండా తలుగుతుందని,చెప్పారు.ఈ శంఖుస్థాపన ,ప్రభుత్వ ఆసుపత్రి కార్యక్రమంలో!అసిస్టెంట్ ఇంజనీర్ సి.హెచ్,అశోక్,రేఖపల్లి సెక్రటరీ దుర్గా ప్రసాద్, ఎన్.ఆర్.ఈ.జి.ఎస్,అధికారి కత్తల నాగేశ్వరరావు, సి.పి.ఎం ,పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్,ఫీసా అధ్యక్ష కార్యదర్శులు పాండు రాజు,సూరి,చీరపు తాత బాబు రెడ్డి,కమ్మచిచ్చు సత్యనారాయణ, పోడియం శ్రీరామూర్తి,ఎం.పి.టి.సి,పూనెం ప్రదీప్ కుమార్,సుందరయ్య,గుండె పూడి లక్ష్మన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలపై కఠిన వైఖరి తప్పదు

## నగరం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్



**బాపట్ల డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రౌడీ షీటర్లు, అలవాటైన నేరస్తులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ హెచ్చరించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రేపల్లె సబ్ డివిజన్ పరిధిలోని నగరం పోలీస్ స్టేషన్‌ను మంగళవారం ఆయన తనిఖీ చేశారు.ముందుగా పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించిన ఎస్పీ, అనంతరం స్టేషన్ పరిసరాలు, రైటర్ గది, కంప్యూటర్ విభాగం, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు, ఉమెన్ హెల్ప్ డెస్క్‌ను పరిశీలించారు. అత్యవసర నంబర్లకు వచ్చిన కాల్స్‌కు పోలీసులు ఎంత వేగంగా స్పందిస్తున్నారో, సంఘటనా స్థలానికి చేరుకునే సమయాన్ని ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు.స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ప్రాధాన్య అంశాల బోర్డు, వారాంతపు ఎన్‌ఫోర్స్‌మెంట్ రివ్యూ బోర్డులను పరిశీలించిన ఎస్పీ, పోలీస్ సిబ్బంది జవాబుదారీతనంతో పనిచేయాలని, అత్యవసర పరిస్థితుల్లో నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. విచారణ దశలో ఉన్న కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేసి, న్యాయస్థానాల్లో అభియోగపత్రాలు దాఖలు చేసి నిందితులకు శిక్షలు పడేలా ట్రయల్స్‌ను పర్యవేక్షించాలని సూచించారు.గ్రామ సచివాలయ మహిళా పోలీసులతో ప్రత్యేకంగా మాట్లాడిన ఎస్పీ, మహిళలకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణ స్పందన ఉండాలని, గంజాయి, ఇతర అసాంఘిక కార్యకలాపాల సమాచారాన్ని వెంటనే ఎస్‌హెచ్ఓ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. మహిళలు, విద్యార్థులకు శక్తి యాప్, పోక్సో చట్టం, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించా రు. రౌడీ షీటర్లపై నిరంతర నిఘా కొనసాగించాలని, మళ్లీ నేరాలకు పాల్పడే సూచనలు ఉంటే కౌన్సిలింగ్‌తో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. అవసరమైతే పీడీ యాక్ట్ ప్రయోగించి జిల్లా బహిష్కరణ చర్యలు చేపడతామని హెచ్చరించారు. పల్లె నిద్ర, బీట్ వ్యవస్థ, విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్‌ను కట్టుదిట్టంగా అమలు చేస్తే నేరాలను నియంత్రించవచ్చని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని, ఓవర్ స్పీడింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణం, డ్రంక్ అండ్ డ్రైవింగ్‌పై కఠిన ఎన్‌ఫోర్స్‌మెంట్ కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలో 9 ప్రత్యేక రోడ్ సేఫ్టీ స్క్వాడ్లు ఏర్పాటు చేసి రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నామని చెప్పారు. నగరం పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ తనిఖీలో రేపల్లె డీఎస్పీ ఏ. శ్రీనివాసరావు, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ జి. నారాయణ, రూరల్ సీఐ ఆర్. సురేష్ బాబు, నగరం ఎస్ఐ భార్గవ్, మహిళా పోలీసులు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక సేవా కార్యక్రమాలలో అవోపా ముందంజ.



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 30:** సామాజిక సేవా కార్యక్రమాలలో అవోపా సంస్థ ఎల్లప్పుడూ ముందు ఉండి తమ వంతు సేవలు అందిస్తున్నదని ఆళ్లగడ్డ అవోపా అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక అవోపా కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో తమ సంస్థ ఆధ్వర్యంలో అంత్యక్రియల కోసం ఏర్పాటుచేసిన వైకుంఠధామం జిల్లాలోనే ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నదని తెలిపారు. అలాగే కులమతాలకు అతీతంగా వైకుంఠ రథాన్ని కూడా కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.గత నెలలో అమ్మవారి శాలలో నిర్వహించిన వెరికోస్ వైన్స్ మెగా వైద్య శిబిరానికి కూడా విశేష స్పందన లభించినట్లు తెలిపారు. అనంతరం జర్నలిస్టులను అవోపా సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అవోపా సంఘం గౌరవాధ్యక్షుడు ప్రభాకర్, రోటరీ క్లబ్ అధ్యక్షుడు సత్యనారాయణ, అవోపా సభ్యులు పలుకూరి సురేష్ బాబు, జగదీశ్వరరావు వంకదార రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మైలవరం నియోజవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే వసంత చేస్తున్న కృషి అభినందనీయం....!!

### పలువురు టిడిపి నేతల కితాబు...!




**జి.కొండూరు:( డిసెంబర్ 30,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):**మండల కేంద్రమైన జి.కొండూరులో మంగళవారం జి.కొండూరు తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్,టిడిపి మండల పార్టీ మాజీ అధ్యక్షులు పజ్జులరు రవికుమార్ (వెంకయ్య ) అలాగే జి.కొండూరు సొసైటీ చైర్ పర్సన్ పజ్జూరు శ్రీనివాసరావు తదితరులు పత్రికా ముఖంగా మాట్లాడుతూ... మైలవరం నియోజవర్గ అభివృద్ధికి శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు చేస్తున్న అభివృద్ధి అభినందనీయమన్నారు. ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ... నీతివంతమైన పాలన అందిస్తున్నారన్నారు. నియో జవర్గంలో రహదారుల నిర్మాణముకు,వంతెనల నిర్మాణముకు అలాగే రైతుల కోసం, మహిళల కోసం, యువత కోసం ఎంతో పాటు పడుతున్నారన్నారు. రాబోవు నూతన సంవత్సరంలో శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మైలవరం నియోజకవర్గాన్ని మరింత బలోపేతం చేయాలని, వారు కోరారు. ఈ సందర్భంగానే నూతన సంవత్సర సందర్భంగా ఎమ్మెల్యే వసంతకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మైలవరం నియోజవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు,నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# హామీలు నేరవేర్చిన కూటమి ప్రభుత్వం : మన్నే సుబ్బారెడ్డి

## రాష్ట్రం అభివృద్ధి దిశగా తీసుకెళ్తూ ఎన్నో విజయాలు సాధించింది



**డోన్ ప్రజాజ్యోతి :** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేరుస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకపోతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుభవం, పవన్ కళ్యాణ్ పట్టుదల మరియు కేంద్ర ప్రభుత్వ మద్దతు కలిసి రాష్ట్రానికి ఒక కొత్త భరోసాను ఇచ్చాయని ?గత కొద్ది కాలంగా నిలిచిపోయిన అభివృద్ధి చక్రం ఇప్పుడు మళ్ళీ వేగంగా తిరుగుతోందని అన్నారు. 2025లో కూటమి ప్రభుత్వ విజయాలు సాధించిన విజయాలను ఒకసారి చూస్తే సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్ చేశామని,తల్లికి వందనం పథకం రూ.10,090 కోట్లు చెల్లింపు, 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం కూటమి ప్రభుత్వం చేసింది. స్త్రీ శక్తి ఆగస్ట్ 15 నుంచి పథకం ప్రారంభం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇప్పటివరకు 3.25 కోట్ల ప్రయాణాలు. ఇప్పటి వరకు ఈ పథకానికి రూ.1,144 కోట్ల వ్యయం అయిందని అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు రైతుల ఖాతాలో జమచేశామని, దీపం%-%2 ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు, రూ.2,684 కోట్లు, ఇప్పటికి దాదాపు 2 కోట్ల సిలిండర్ల పంపిణీ చేశామన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇప్పటివరకు రూ.50,000 కోట్లకు పైగా పెన్షన్ల కోసం వ్యయం ఏడాదిలో రూ.33,000 కోట్లు పంపిణీ, నెలకు రూ. 2,750 కోట్లు, మత్స్యకార భరోసా ఏడాదికి 20 వేల చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు ఇచ్చామని అన్నారు, నేతన్న లకు ఉచిత విద్యుత్ మర మగ్గాలకు నెలకు 500 యూనిట్లు, మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామన్నారు.

అదేవిధంగా ఆటో డ్రైవర్ల సేవలో ఏడాదికి రూ.15,000 రూ.436 కోట్లు జమ, 2.90 లక్షల మందికి లబ్ధి కూటమి ప్రభుత్వం చేకూర్చి ఒదన్నారు. అన్నా క్యాంటిన్ 204 అన్నా క్యాంటిన్లు. ఇప్పటి వ రకు 4 కోట్ల భోజనాలు అందించామని,గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయించామన్నారు. వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ ఏడాది మైనారిటీ సంక్షేమానికి రూ. 3,670 కోట్లు వ్యయం.15. 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం రూ.51 కోట్లు . ఇమామ్‌లకు నెలకు రూ.10,000 మౌజన్లకు రూ.5,000 చొప్పున ఏడాదికి రూ.90 కోట్లు.పురోహితులకు నెలకు రూ.15,000కు వేత నాల పెంపు -నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25,000కు వేతనాల పెంపు. జూనియర్ లాయర్లకు రూ.10,000 గౌరవ వేతనం - మహిళలకు లక్ష కుట్టు మిషన్ల పంపిణీ .మెగా డీఎస్సీ... ముఖ్యమంత్రి తొలి సంతకం. 15,941 టీచర్ పోస్టుల భర్తీ20. 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకం పూర్తి, రూ.4,500 నుంచి రూ.12,5 00కు స్టైఫండ్ పెంపు.అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు బాలింతలకు ఎన్టీఆర్ బేబీ కిట్లు.దాదాపు 84 లక్షల టన్నుల చెత్త తొలగింపు. ప్రతీ నెల 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర'. డోర్ టు డోర్ కలెక్షన్. రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు. మరో రూ.3,000 కోట్లతో రహదారుల నిర్మాణం.కొత్తగా 23 పాలసీలు, పరిశ్రమలకు రాయితీలకు దేశంలో తొలి సారి ఎస్క్రో ఖాతాలు. సీఐఐ స మ్మిట్ 610 ఒప్పందాలు. రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబ డులు, 16.13 లక్షల ఉద్యోగాలు.13 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.8.55 పెట్టుబడులు, 8.23 లక్షల ఉద్యోగాలు.175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు, వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్.విశాఖ ఐటీ హబ్, గూగుల్ %-% రిలయన్స్ డేటా సెంటర్, టీసీఎస్ ప్రారంభం, కాగ్నిజెంట్‌కు శంకుస్థాపన. రాష్ట్రమంతటా ఒకే రోజు 13,326 గ్రామ సభల నిర్వహణ, దాదాపు 3 వేల పనులకు శ్రీకారం.రికార్డ్ స్థాయిలో ధాన్యం సేకరణ, 24 గంటల్లో జమ. ఈ ఖరీఫ్ సీజన్లో 34.23 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ, 5.48 లక్షల మంది రైతులకు రూ.8,120 కోట్లు జమ.మార్కెట్ ఇంటర్వెన్షన్ - పొగాకు, మామిడి, కోకో, ఉల్లి సహా పంటలకు రూ.1,100 కోట్లకు పైగా సాయం.డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ కిట్స్, పారదర్శకంగా బదిలీలు.కొత్తగా మరో రెండు జిల్లాల ఏర్పాటుకు ప్రజామోదం, 26 నుంచి 28కి పెరగనున్న జిల్లాల సంఖ్య ఇలా 2025 లో ఎన్నో విజయాలు సాధించిందని అన్నారు.

# యుటిఎఫ్ 2026 నూతన క్యాలెండర్ మరియు డైరీ ని ఆవిష్కరించిన ఎం ఈ ఓ లు మస్తాన్ రావు, సుబ్బరాయుడు



**గుంతకల్లు డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండల విద్యాధికారి కార్యాలయం ప్రాంగణం నందు మంగళవారం యూటీఎఫ్ రూరల్ మరియు అర్బన్ శాఖ ల ఆధ్వర్యంలో 2026 ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) నూతన క్యాలెండర్ మరియు డైరీ నీ మండల విద్యాధికారులు (ఎంఈఓ) 1.మస్తాన్ రావు, ఎంఈఓ) 2 . సుబ్బరాయుడు ప్రధానోపాధ్యాయులు. నారాయణ రెడ్డి, శ్రీనివాసులు, రవిబాబు,శంకరయ్య, రవికుమార్ లు చేతుల మీదు గా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ 1 మస్తాన్ రావు మరియు సుబ్బారాయుడు మాట్లాడుతూ యుటిఎఫ్ సంఘం ఉద్యోగ ఉపాధ్యాయ ఉద్యమ లకు దిక్సూచిగా యుటిఎఫ్ పనిచేస్తుందని, ఉద్యోగ ఉపాధ్యాయ హక్కుల కోసం యుటిఎఫ్ సంఘం రాజ లేని పోరాటాలు చేస్తుందని, ఉద్యోగ ఉపాధ్యాయులకు యుటిఎఫ్ సంఘం వెన్నెముకగా నిలుస్తుందని, యుటిఎఫ్ సంఘం ఏ పని చేసిన ఒక ప్రణాళికబద్ధంగా ముందుకెళు తుందని వారి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ఎన్ తిమ్మాపురం ప్రధానోపా ధ్యాయులు నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్. ప్రతి ఒక్క ఉపాధ్యా యుని ఐక్యం చేస్తుందని,ఐక్య ఉద్యమాల తోని ఉపాధ్యాయ సమస్య లకు పరిష్కారమని, ఇలాంటి ఉద్యమాలు యూటీఎఫ్ చేస్తుందని ఆయన పేర్కొన్నా రు. యుటిఎఫ్ గుంతకల్లు సీనియర్ లీడర్ రాధాకృష్ణ మున్సిపల్ హై స్కూల్ ప్రధానో పాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ యుటిఎఫ్ సంఘం విద్యారంగ సమస్యల పైన ఉపాధ్యాయ సమస్యల పైన పోరాటాలు చేస్తూ ఉపా ధ్యాయుల సమస్యల పరిష్కా రంలో కృషి చేస్తుందని విద్యా ర్థుల విద్యాభివృద్ధికి యుటి ఎఫ్ ఎంత గానో పోరాడుతుం దని వారి సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సరోజినీ నాయుడు మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయు లు శంకరయ్య, రాజేంద్రప్రసాద్ మున్సిపల్ హై స్కూల్ ప్రధానో పాధ్యాయులు రవిబాబు, డిబి ఎన్ మున్సిపల్ ప్రధానోపాధ్యా యులు రవికుమార్,యుటిఎఫ్ జిల్లా కోశాధికారి రాఘవేంద్ర, జిల్లా కార్యదర్శి. రామాంజనే యులు,జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు రాజకుమార్,జిల్లా కౌన్సిలర్ రవి ప్రసాద్,మండల మహిళా విభాగ కన్వీనర్ కల్పన, మహిళా ఉపాధ్యాయి నీలు మాధవి, సరిత యుటి ఎఫ్ అర్బన్ శాఖ అధ్యక్షులు ఎల్లన్న,ప్రధాన కార్యదర్శి రమేష్, రూరల్ శాఖ అధ్యక్షు లు గిరిబాబు,ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, మండల నాయకులు సుధాకర్, చంద్ర శేఖర్,రంగన్న,అబ్దుల్ రఫీ, వరప్రసాద్,వెంకోబ్, విశ్వేశ్వర బాబు, పెద్దయ్య, మురళి మోహన్ రాజు,కృపామయు డు, చరణ్ తేజ్, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సొంత ఇంటిని పూర్తి చేసి ఇవ్వడమే ప్రధాన లక్ష్యంగా గృహనిర్మాణశాఖ అధికారులు ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలని

## రాష్ట్ర గృహనిర్మాణశాఖ మేనేజింగ్ డ్కెరెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు.

**డిసెంబర్ 30 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లతో కలిసి జిల్లాలో గృహనిర్మాణాల పురోగతిపై మేనేజింగ్ డ్కెరెక్టర్ అరుణ్‌బాబు అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

**ఆప్షన్..3 ఇళ్ల లోటుపాట్లును సరిచేయండి...బిల్లులు చెల్లిస్తున్నాం...ఏజెన్సీలకు హౌసింగ్ ఎండి అరుణ్‌బాబు సూచన...**ఆప్షన్-3 క్రింది నిర్మించిన ఇళ్లల్లో నాణ్యతగా లేని వాటిని గుర్తించి లోటుపాట్లను వెంటనే సరిచేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. జిల్లాలో సుమారు 6899 ఇళ్లల్లో శ్లాబులు, గోడ నిర్మాణాలు, బేస్‌మెంట్లు నాణ్యతా ప్రమాణాలు తక్కువగా ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు. యుద్ధప్రాతిపదికన ఈ ఇళ్ల నిర్మాణాల మరమ్మతులు చేపట్టి లబ్ధిదారులకు అందించాలని ఆదేశించారు. పూర్తి చేసిన ఇళ్లకు వెంటనే బిల్లు లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఏజెన్సీల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం భరోసాగా ఉంటుందని, ఇది చివరి అవకాశంగా భావించి వెంటనే ఆప్షన్ 3 ఇళ్లను పూర్తిచేయాలన్నారు.


**ఉగాది లోపు లక్ష్యాలను అధిగమించాలి...బాధ్యతగా పనిచేయండి...**జిల్లాలో గృహనిర్మాణశాఖ అధికారులు బాధ్యతగా పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని మేనేజింగ్ డ్కెరెక్టర్ అరుణ్‌బాబు ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు ఉగాదిలోగా ఐదు లక్షల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలనే లక్ష్యం నిర్దేశించారని, ఈ మేరకు జిల్లాకు కేటాయించిన 27820 ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసేందుకు పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఏజన్సీల కాంట్రాక్టర్లను సమన్వయం చేసుకుంటూ ప్రతి రోజూ ఆప్షన్ 3 ఇళ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించాలన్నారు. ఏఈలు, డిఇలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక శ్రద్ధతో ఇళ్ల నిర్మాణాల స్టేజ్ కన్వర్జేషన్లు పూర్తిచేయాలన్నారు. జిల్లాలో గుర్తించిన నాణ్యతా ప్రమాణాలు లేని ఇళ్ల నిర్మాణాలను కాంట్రాక్టర్లచేత సరిచేయించి వెంటనే బిల్లులు అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. పూర్తయిన ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. ఇళ్లల్లో చేరిన లబ్ధిదారులకు అవసరమైన అదనపు సహాయాన్ని ప్రభుత్వం చేస్తుందన్నారు. ఫ్యాన్లు, ల్కెట్లకు, అదనపు నిర్మాణాలను నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. నూతనంగా పిఎంఎవై 2.0లో మంజూరైన ఇళ్లను మొదలుపెట్టించాలన్నారు.



**పోటీతత్వంతో పనిచేయండి : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ ఉగాదిలోగా జిల్లాకు కేటాయించిన ఇళ్లను పూర్తి చేసేందుకు అధికారులందరూ ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఈ మూడునెలల సమయం చాలా కీలకమైందన్నారు. పోటీతత్వంతో గృహని ర్మాణ శాఖ అధికారులు పనిచేయాలన్నారు. గృహనిర్మాణాలకు సంబంధించి పూర్తిస్థాయిలో సిమెంటు, స్టీలు, మెటీరియల్ అందుబాటులో వుందన్నారు. బిల్లులు కూడా త్వరగా మంజూరు అవుతున్నట్లు చెప్పారు. అధికారులు కాంట్రాక్టర్లను సమన్వయం చేసుకుంటూ ఆప్షన్ 3 ఇళ్లను వేగంగా పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. అలాగే ఆప్షన్ 3లో గుర్తించిన నాణ్యత లేకుండా నిర్మించిన ఇళ్లను తిరిగి నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని సూచించారు. వీల్కెనన్ని ఎక్కువ ఇళ్లను పూర్తిస్థాయిలో నిర్మించి పేదలకు అందించడమే లక్ష్యంగా బాధ్యతగా పనిచేయాలన్నారు. గృహని ర్మాణశాఖ అధికారులు మోహన్ రావు, మాధవరావు, ఏఈలు, డిజిటల్ అసిస్టెంట్లు, వివిధ ఏజెన్సీల కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి పూజలు నిర్వహించిన నీటి సంఘం వైస్ చైర్మన్ బూసి రెడ్డి



**శిరివెళ్ళ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 30:** శిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల శ్రీ చెన్నకేశవ వీరభద్ర స్వాముల వారి గ్రూప్ దేవాలయాలలో నీటి సంఘం వైస్ చైర్మన్ బూసిరెడ్డి వైకుంఠ ఏకాదశి పూజ లు నిర్వహించారు. తెల్లవారుజామున ఉత్తర ద్వారం గుండా ప్రవేశించి స్వాముల వారిని దర్శనం చేసుకున్నారు. శ్రీ చెన్నకేశవ వీరభద్ర స్వాముల వారికి అమ్మవా రికి పూల మాలలు ధూప దీప నైవైద్యాలు కాయా కర్పూరం సమర్పించినట్లు బూసిరెడ్డి పేర్కొన్నాను. ఈ సందర్భంగా బూసి రెడ్డి మాట్లాడుతూ పాలసముద్రం మీద తేలియాడే విష్ణుమూర్తిని దర్శించుకునేందుకు ముక్కోటి దేవతలంతా ఈ ఏకాదశి తిథినాడు వైకుంటాన్ని చేరుకుంటారని ప్రతీతి, అందుకనే ఈ ఏకాదశికి ముక్కోటి ఏకాదశి అన్న పేరు వచ్చిందని మూడు కోట్ల ఏకాదశి లకు ఈ వైకుంఠ ఏకాదశి సమానం కావడం చేతనే ఆ పేరు వచ్చిందని అన్నారు.

# అహోబిలం లో ఉచిత మెగా వైద్య శిబిర కార్యక్రమం ఏర్పాటు



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 30 :** ఆళ్లగడ్డ మండల పరిధిలోని అహోబిలం గ్రామంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు డాక్టర్ ఎస్ వెంకటసుబ్బారెడ్డి శివమ్మ హాస్పిటల్ వారు తెలిపారు. అహోబిలం గ్రామంలో యోగి వేమారెడ్డి నిత్యాన్న సంఘం లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించి అక్కడికి వచ్చినటువంటి రోగులకు వైద్యం అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో యోగి వేమారెడ్డి నెత్తిన దాన సంఘం కమిటీ వారు పాల్గొన్నారు. దాదాపుగా 800 మందికి చికిత్స నిర్వహించినట్లు వారు తెలిపారు.

# అప్పికట్ల-గుడిపూడి గ్రామాల్లో డిడివో విజయలక్ష్మి తనిఖీలు



**బాపట్ల డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల మండల పరిధిలోని అప్పికట్ల, గుడిపూడి గ్రామాలలో బాపట్ల డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ విజయలక్ష్మి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాలలో అమలవుతున్న వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల స్థితిగతులను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు.గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు అందాల్సిన సేవలు పారదర్శకంగా, వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా ఏకీకృత కుటుంబ సర్వే అంశంపై ప్రతి కుటుంబానికి పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.అప్పికట్ల గ్రామ సచివాలయంలో సిబ్బందితో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించిన డిడివో, సేవల నాణ్యత మెరుగుపడేలా పలు సూచనలు చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం తావులేకుండా పనిచేయాలని ఆదేశించారు. గుడిపూడి గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం, అలాగే త్రాగునీటి శుద్ధి యంత్రాల పనితీరును పరిశీలించిన విజయలక్ష్మి, నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జియస్‌డబ్ల్యుఎస్ డిప్యూటీ ఎంపిడివో పల్నాటి శ్రీరాములు, గుడిపూడి సర్పంచ్ డి. హనుమాంజయ, పంచాయతీ కార్యదర్శులు కరీమ్ రెడ్డి, నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.


# మున్సిపల్ ఉద్యోగులకు భూరిదానం అందించిన రాచమల్లు



**డిసెంబర్ 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మంగళవారం స్థానిక దొరసానిపల్లెలోని ఆయన నివాసంలో దాదాపు గత 5 నెలలుగా 95 మంది పారిశుధ్య కార్మికులకు, 25 మంది నగర దీపికలకు కూటమి ప్రభుత్వం వేతనాలు అందించని కారణంగా ఆయన స్వయంగా 10 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు, వస్త్రాలు అందించారు. అనంతరం మాట్లాడుతూ పేదవారైన ఈ కార్మికులు చాలీచాలని 12 వేల రూపాయల వేతనాలతో కుటుంబాన్ని నెట్టుకొని వస్తుంటే ఆ జీతాలు కూడా 5 నెలల నుండి అందించకపోవడం దారుణమన్నారు. క్రిస్మస్ సందర్భంగా వారు ఈ విషయమై ధర్నా చేసినా స్థానిక ఎమ్మెల్యే, కమిషనర్ స్పందించలేదని, తమ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు ప్రశ్నించినా స్పందన లేదని, దీంతో తానే వారికి సహాయం అందించానని వివరించారు. కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే, కమిషనర్ స్పందించి వారికి బకాయిలు వున్న వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తాము నిరసన, మరో సారి దాతృత్వ ప్రదర్శన చేయక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్ పిట్టా భద్రమ్మ, మండల వైసీపీ బిసి సెల్ ఉపాధ్యక్షులు నల్లదేశి జంగమయ్య, శ్రేణులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భవన్ వద్ద గద్దె అనురాధ , చెన్నుబోయిన చిట్టిబాబు లకు సత్కారం

## - మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించిన నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు



**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్ :**ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ , ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు లను ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు విజయవాడ ఎన్టీఆర్ భవన్ నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. రమణారావు తో పాటు కిలాని చంద్రశేఖర్ , మాదిగాని గురునాథం ఉన్నారు.

# నేడు ఏఎస్ పేట లో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పర్యటన.



**ఆత్మకూరు ఆర్ సి ఇంచార్జ్, డిసెంబర్ 30,ప్రజా జ్యోతి న్యూస్:**ఏ ఎస్ పేట మండల కేంద్రంలో నేడు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పర్యటించానున్నారు.బుధవారం ఉదయం 9.30కి ఏఎస్ పేటకు చేరుకుని శ్రీశ్రీశ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ వారి దర్గాను మంత్రి దర్శించు కుంటారు.అనంతరంఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. రూ.2.12 కోట్లతో కేజీబీవీ జూనియర్ కాలేజ్ భవనానికి శంకు స్థాపన చేస్తారు.రూ.43 లక్షలతో ల్యాబ్ భవనాలు, బయాలజీ%-%కెమిస్ట్రీ%-%ఫిజిక్స్ ల్యాబ్ గదులకు శంకుస్థాపన. రూ.15 లక్షలతో మోడల్ స్కూల్ మరమ్మతుల పనులకు శంకుస్థాపన. రూ.42 లక్షలతో గ్రామ ఆరోగ్య కేంద్రం ప్రారంభంరూ.15 లక్షలతో సీసీ రోడ్ల ప్రారంభం, రూ.27 లక్షలతో కొత్త సీసీ రోడ్లకు శంకుస్థాపన.జలజీవన్ మిషన్ కింద రూ.50.50 లక్షల తాగునీటి పథకానికి శంకుస్థాపన. ఉజ్వల పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ."సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో టీడీపీ వాలంటీర్లకు అభినందన పత్రాలు పంపిణీ.కామాక్షి కళ్యాణ మండపంలో విలేకరుల సమావేశంలో మంత్రి ఆనం పాల్గొంటారు.

## అనంత డిగ్రీ కళాశాల ఎన్ సి సి విద్యార్థులు వైకుంఠ ఏకాదశి బందోబస్తులో సేవలు





**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 30 :** రుద్రవరం మండలంలోని వాసాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డలోని అనం త డిగ్రీ కళాశాల నుండి ఎన్ సి సి విద్యార్థులు కళాశాల తరపున విధు ల్లో పాల్గొన్నారు.రుద్రవరం ఎస్ఐ జయప్ప మరియు సీఐ దస్తగిరి బాబు ఆదేశాల మేరకు ఎన్ సి సి విద్యార్థులు ఆలయ పరిసర ప్రాంతాల్లో బందోబస్తు విధులు నిర్వహించారు. భక్తులకు క్యూలైన్లలో సహకరించడం, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో ఎన్ సి సి విద్యార్థులు కీలక పాత్ర పోషించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికా రులు ఎన్ సి సి విద్యార్థుల సేవలను అభినందించారు. అలాగే అనంత విద్యా సంస్థల అధినేత రామ సుబ్బారెడ్డి ఎన్ సి సి విద్యార్థుల సేవాభావాన్ని కొనియాడుతూ, సమాజ సేవ లో ఇలాంటి కార్యక్రమాలు యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అభినందనలు తెలిపారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా జాంపేట లో అన్న సంతర్పణ

- శ్రీ వెంకటేశ్వర ఆలయం వద్ద ఘనంగా కార్యక్రమం
- భక్తులకు సేవే భగవంతుడికి సేవ
- ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు
- ఎమ్మెల్యే తో కలిసి పాల్గొన్న ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు



**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:**వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని విజ యవాడ జాంపేట లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నిర్వహించిన అన్న సంత ర్పణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది. ఈ కార్యక్రమానికి విజయవాడ సెంట్రల్ నియో జకవర్గ శాసనసభ సభ్యులు , ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వర రావు ,ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు ముఖ్య అతిథులుగా పాల్గొ న్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోండా ఉమా,ఎరుబోతు రమణారావు స్వయంగా భక్తులకు అన్న వితరణ చేశారు. అనంతరం బోండా ఉమా మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి హిందూ సాంప్రదాయంలో అత్యంత పవిత్రమైన ఏకాదశి అని తెలిపారు. ఈ రోజున విష్ణు మూర్తిని భక్తితో ఆరాధించడం ద్వారా మోక్షప్రాప్తి కలుగుతుందని భక్తుల విశ్వాసం అని పేర్కొన్నారు. అన్న సంతర్పణ వంటి సేవా కార్యక్రమాలు భగవంతుడికి చేసే నిజమైన ప్రార్థనలు అని తెలిపారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం మహా పుణ్యకార్యమని , ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను , మానవతా విలువలను పెంపొందిస్తాయన్నారు.

## అంకాలమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే వైవిఆర్



**గుంతకల్లు డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని అంకల్లమ్మ దేవేరా సందర్భంగా అనకాలమ్మ గుడిలో వైకాపా గుంతకల్లు నియోజకవర్గం సమన్వ యకర్త, మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామి రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగల ఇద్దరు అరెస్ట్.

### మారు తాళాలను ఉపయోగించి వాహనాలు చోరీ.

### 22.80 లక్షల విలువ చేసే మోటార్ సైకిళ్ళు పోలీసులు స్వాధీనం.

**కళ్యాణదుర్గం : డిసెంబర్ 30,(ప్రజా జ్యోతి), డివిజన్ ఇంఛార్జి శివశంకర్.**నేడు జిల్లా ఎస్పీ.పి.జగదీష్ ఐపీఎస్ ఆదేశాల, మేరకు కళ్యాణదుర్గం ఎస్డిపిఓ.పి.రవికుమార్ పర్యవేక్షణలో కళ్యాణదుర్గం టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్.వి.హరినాథ్ మరియు కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నీలకంటేశ్వర్ వీరి సమక్షంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలతో పాటు కర్ణాట కలోని పావగడ ప్రాంతాల్లో అంతరాష్ట్ర సైకిల్ దొంగతనం ము ఠా ఇద్దరు వ్యక్తులు,మారు తాళాలను ఉపయోగించి మోటార్ సైకిల్లను దొంగతనం చేసి చుట్టూ ప్రక్కల ప్రాంతాల వైపు అమ్ముకోవడం వంటివి చేస్తూ ఉన్నారు.ఇది ఇలా ఉండగా వీరి పైన పదుల సంఖ్యలో కేసుల సంఖ్యలో ఉన్నాయి.వివరాల మేరకు 30.12.2025 వ తేదీన మధ్యాహ్నం సుమారు 2:30 నిమిషాలకు కళ్యాణదుర్గం టౌన్ తిరుపతి రోడ్డు శ్రీ బ్రహ్మయ్య స్వామి గుడి దగ్గర అరెస్టు చేసి,వారి ఒప్పుదాల స్టేట్మెంట్ మేరకు వారు దొంగతనం చేసి కంబదూరు రోడ్డులోని కృషి విజ్ఞాన కేంద్రం ముందు గల పాత భవనం నందు దాచి ఉంచబడిన ప్రదేశం వద్దకు ముద్దాయిలు మరియు పెద్దమనుషులతో పాటు అక్కడికి వెళ్లి పరిశీలించిన మీదుట సుమారు 32 మోటార్ సైకిల్లను కేసు విచారణలో భాగముగా పెద్ద మనుషుల సమక్షంలో పోలీస్ వారు స్వాధీనంలోకి తీసుకోవడమైనది. వివరాల మేరకు %జతీ,చీ శీ.227/2025 ఐ/ం 303(2) దీచీ% కళ్యాణదుర్గం యుఎస్ పరిధిలోని ఇక్కడ తెలుపబడిన సెక్షన్ల ద్వారా పోలీసులు వారి పైన యాక్షన్ తీసుకోవడం జరిగినది.ముద్దాయిలు వివరాల మేరకు బోయపాతన్న




వయస్సు 38 సంవత్సరములు %జా/రా% లేట్ రాజప్ప డోర్ నెంబర్ 4-12 బోయ వీధి.బోదపల్లి గ్రామం ఎనుములదొడ్డి పంచాయతీ కుందుర్పి మండలం అనంతపురం జిల్లా .రెండవది బోయ చిన్నబాబు వయస్సు 29 సంవత్సరాలు లేట్ భోజన నరసింహులు పాపం పేట అనంతపురం .పోలీసులు స్వాధీనం చేసుకున్న మోటార్ సైకిల్ లలో మొత్తం 32 మోటార్ సైకిల్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల మేరకు ఇందులో భాగంగా హెూండా షైన్ బైకులు పది,హీరో హెూండా ప్యాషన్ ప్రో బైక్ లు ఆరు,యూనికాన్ బైకులు ఆరు,స్ప్లెండర్ ప్లస్ బైక్ లు నాలుగు,పల్సర్ బైక్ లు మూడు,బజాజ్ ప్లాటినా ఒకటి,హీరో గ్లామర్ ఒకటి యాక్టివ్,హెూండా ఒకటి,గతంలో కూడా వాహనాలు దొంగతనం చేస్తూ మారు తాళాల సహాయంతో పార్కింగ్ చేసిన మోటార్ సైకిళ్ళ ను ఎత్తుకెళ్లడంలో వీరు సిద్ధ హస్తులు.2017 సంవత్సరం నుండి ద్విచక్ర వాహనాల దొంగతనాలు చేస్తున్నారు. బొదపల్లి గ్రామవాసి బోయ పాతన్న గతంలో ఇరవై,ప్రస్తుతం ఏడు కలిపి మొత్తం ఇరవై ఏడు కేసులు ఉండగా, చినబాబు పై గతంలో నాలుగు,ప్రస్తుతం ఏడు కలిపి మొత్తం పదకొండు కేసులు వీరిపై నమోదు అయ్యాయి.వీరు జైలు జీవితం గడిపిన తర్వాత కూడా పాత పద్ధతే విధంగా వీరిద్దరూ కొనసాగించారు అని పోలీసుల మీడియాకు వెల్లడించారు.

# ఇచ్చినమాట కోసం..పోలవరంజిల్లా ఏర్పాటు..

### తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్

**వి.ఆర్.పురం,డిసెంబర్30(ప్రజా జ్యోతి)**ఇచ్చిన మాటకు కట్టుబడి, విజన్ కలిగిన నేతగా!బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలన దిశగా!కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని,దానికి నిదర్శనమే రంపచోడవరం జిల్లా కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటు విజన్ కలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అద్భుతమైన నిర్ణయం మని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొర్రా నరేష్ అన్నారు.మంగళవారం,రేఖపల్లిలోని,మామిడి రాజు,స్వగృహంలో జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి,మాజీ జడ్పీ.టి.సి, ముత్యాల రామారావు,నేతృత్వంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి,మాట ఇచ్చిన వెంటనే! కార్యరూపందాల్చే దృఢసంకల్పం గల అద్భుతమైన విజన్ కలిగిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడని,కితాబిచ్చారు.2022 సంవత్సరం వరదలు సమయంలో రేఖపల్లి పర్యటన సందర్భాన్ని పురస్కరించుకుని పోలవరం జిల్లాగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.రెండేళ్ల పూర్తి కాకుండానే ఇచ్చిన హామీని యథాతథంగా అమలుచేసి చూపించడమంటే అది కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సాధ్యమన్నారు.బారెడు దూరంగా ఉన్న జిల్లా కేంద్రాన్ని,బెత్తెడు దగ్గరగా తీసుకువచ్చి ప్రజల కష్టాలు తీర్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల కొణిదెల పవన్ కళ్యాణ్ దేనని చెప్పారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, విజన్ కు, ఆయన నాయకత్వానికి,ఇదే నిదర్శనమని తెలిపారు. పోలవరం జిల్లా ఏర్పా టుకు శాసనసభ్యురాలు మిరియాల శిరీషాదేవి చేసిన కృషి,నిరంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, చెప్పిన విధానం, చేసిన కృషి ప్రశంసనీయమని, అన్నారు. ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వనిర్ణయాలుగా మలచడంలో శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవి,పాత్ర కీలకమైందని సూచించారు.ఈ జిల్లాఏర్పాటునిర్ణయం!ఈప్రాంతానికి కొత్త దిశ చూపి, అభివృద్ధికి బలమైన పునాది వేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఈసందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ మీడియా సమావేశంలో నియోజకవర్గ బి.సి,సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్దార్థ, మాజీ సొసైటీ చైర్మన్ ముత్యాల చంద్ర శేఖర్,జన సేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ,నియోజకవర్గ వాణిజ్య విభాగం ఇంచార్జీ బీరక సూర్య ప్రకాష్ రావు,ఎం.పి.టి.సి,వెంకటేశ్వర రెడ్డి, పులి సాహెబ్, పెదపెట్ల రాములు,ములకల పల్లి పుల్లయ్య,హాజరయ్యారు.



# వైసిపి నాయకులకు గురివింద మాటలు తగవు - జబివుల్లా

**డిసెంబర్ 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వై.ఎస్. జబీవుల్లా మంగళవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాటాడుతూ సోమవారం కడపలో ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కేవలం వైసీపీ మాత్రమే దేశంలో ఏ పార్టీతో పొత్తు పెట్టుకోలేదని గొప్పగా తెలిపారని, కానీ వాస్తవానికి మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆర్థిక నేరస్తుడు కావడంతో ఆ పార్టీతో ఎవరూ పొత్తు పెట్టుకోలేదని వివరించారు. అదేవిధంగా అన్ని గొప్పలు చెప్పే ఆయన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపించింది శివకుమార్ అనే వ్యక్తి అని, జగన్ మోహన్ రెడ్డి కాదని గుర్తించామన్నారు. ఒకవేళ తెలుగుదేశం పార్టీ విషయానికి తాము పార్టీ అధినేత దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ను ఏనాడూ మరవలేదని, తాము ఎన్టీఆర్ ను గౌరవించిన చందంగా వైసీపీ వారు ఏనాడైనా శివకుమార్ ని గౌరవించారా అని ప్రశ్నించారు. అదేవిధంగా వారి ఓటమికి కారణం కేవలం వారు ఇచ్చిన ఎన్నికల హామీల అమలులో విఫలం కావడం, అభివృద్ధి ని విస్మరించడమే అని వివరించారు. మద్యపాన నిషేధం అని ప్రగల్భాలు పలికిన జగన్ మద్యపాన నిషేధం చేయకపోగా కల్తీ మద్యం విక్రయించి వేలాది మంది



మద్యపాన ప్రియుల మరణానికి కారణమయ్యారని విమర్శించారు. ప్రొద్దుటూరు లో కూడా మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి జగనన్న ఇళ్ళు, మార్కెట్, సోములవారిపల్లె బ్రిడ్జ్ ఇలా ఏ ఒక్కటీ పూర్తి చేయలేదని అందుకే ప్రజలు వారిని తిరస్కరించారని స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో టిడిపి వారిపై అక్రమ కేసులు బనాయించారని విమర్శించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్యాకేజీ తీసుకున్నారని మాట్లాడే రాచమల్లు నిరూపిస్తారా అని ప్రశ్నించారు. కూటమి, 3 పార్టీలు ఏకమయ్యాయని విమర్శించే ఆయన 2004లో తెలుగుదేశం పార్టీ పైన గెలవడానికి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కూడా పొత్తు పెట్టుకొనే పోటీ చేశారని గుర్తు చేశారు. జగన్ కాంగ్రెస్ నుండి వచ్చారని, రాచమల్లు ఎన్ని పార్టీలు మారారో మరచిపోయారా అని ప్రశ్నించారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్ పదవి పై వ్యాఖ్యానించిన టిడిపి నాయకులు ఆయనకు వైసీపీలో వున్న సమయంలో ఏ పదవి ఇచ్చారో తెలపాలన్నారు. బిసిలంటే వైసీపీ వారికి చులకన అని వైసీపీ అరాచకాలను ప్రశ్నించిన టిడిపి బిసి నాయకులు నందం సుబ్బయ్య ను వైసీపీ వారు హతమార్చారని వివరిం చరు. ఈ కేసులో నిజమైన దోషులకు త్వరలోనే శిక్ష పడక తప్పదని తెలిపారు అన్నమయ్య జిల్లా విషయంలో తప్పు చేసింది వైసీపీ అని, రాజంపేట ను కాకుండా రాయచోటి ని జిల్లా కేంద్రం చేయడంతో కోడూరు వాసులు తిరుపతి జిల్లాలో కలపాలని, రాజంపేట వారు కడపలో లేదా జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేయడంతో ప్రజాభీష్టం మేరకు రాయచోటి నుండి జిల్లా కేంద్రం మదనపల్లె కు తరలించడంతో పాటు రాజంపేట ను కడపలో, కోడూరు ను తిరుపతి జిల్లా లో కలిపారని వివరించారు. రాష్ట్రంలో ఒకవైపు రాజధాని నిర్మాణం, మరోవైపు పారిశ్రామికీకరణ, ఇంకోవైపు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఫించన్లు, అన్నా క్యాంటీన్ వంటి సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతు న్నాయని తెలిపారు. ఇప్పటికైనా బురదజల్లే వ్యాఖ్యలు మాని ఓటమికి గల కారణాలను తెలుసుకోవాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తలారి పుల్లయ్య, అధికార ప్రతినిధి ఘంటసాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు.

**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 30:** రుద్రవరం మండలం లోని పలు గ్రామాలలో మంగళవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు వైష్ణవ దేవాలయాల్లో తెల్లవారుజాము నుండే విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి, ఉత్తర ద్వారాలను తెరిచి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. మండల కేంద్రం సమీపంలోని శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో



తెల్లవారుజామున స్వామివారికి అభిషేకం, ఉత్తర ద్వార పూజ నిర్వహించిన అనంతరం స్వామివారి కళ్యాణాన్ని కనుల పండువగా జరిపారు. అదేవిధంగా రుద్రవరంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, కళ్యాణోత్సవం నిర్వహించారు. అలాగే దుర్వి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలకు హాజరైన భక్తులకు భోజన వసతి కల్పించారు. సాయంత్రం స్వామి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ వేడుకలకు భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయ కమిటీ వారు క్యూ లైన్లు, త్రాగునీరు, తీర్థ ప్రసాద వితరణ మరియు అన్నదాన కార్యక్రమాలను పకడ్బందీగా ఏర్పాటు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సిఐ దస్తగిరి బాబు , ఎస్ ఐ జయప్పల ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించి తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.

# నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోండి.ఎస్సై జయప్ప.




**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 30 :** రుద్రవరం మండలంలోని ఆయా గ్రామాలలో 2026 నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై జయప్ప తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూప్రజలందరికీ రాబోవు 2026 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 మరియు జనవరి 1 వ తేదీ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కొంతమంది అత్యుత్సాహం, అజాగ్రత్త వల్ల కొన్ని కుటుంబాలలో తీవ్ర విషాదం చోటుచేసుకోవటం జరుగుతోంది. కావున ప్రజలు రాబోవు ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు పోలీసుల ఈ క్రింది సూచనలు పాటించి సంతోషకర వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు ఎవరైనా రోడ్ల పైన కేక్ కట్ చేయడం, బాణసంచా కాల్చడం, అధిక శబ్దంతో లౌడ్ స్పీకర్లు పెట్టి ప్రజలకు అసౌకర్యం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ?10,000 రూపాయిల జరిమానా, వాహనాల సీజ్, మరియు 6 నెలల వరకు జైలు శిక్ష విధించబడుతుంది. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ శాశ్వతంగా రద్దు చేసే అవకాశం ఉంది.ఎవరైనా అతివేగంగా, సైలెన్సర్ లేకుండా మరియు రేసింగ్ వంటి దురుసు చర్యలు చేస్తే వాహనం సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.మహిళల రక్షణ కోసం పోలీసుల టీమ్స్ మఫ్టీలో రద్దీగా ఉండే ప్రదేశాలలో గస్తీ నిర్వహిస్తాయి. ఎవరైనా ఆకతాయిలు మహిళల పట్ల అభ్యంతరకరంగా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడును.

ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి హోటళ్ళు, వైన్ షాపులు మరియు బార్ లు మూసివేయాలి. వాటిలో మైనర్లను అనుమతించకూడదు. డిసెంబర్ 31 రాత్రి ప్రధాన రోడ్లపై ఆంక్షలు లేదా మళ్లింపులు ఉండవచ్చు. అవసరమైతే అత్యవసర సేవల కోసం 112 కు డయల్ చేసి పోలీసుల సహాయం పొందవచ్చు అన్నారు.

# నేటి నుంచి ప్రొద్దుటూరులో సెక్షన్ 30 అమలు ఆంక్షలు - డిఎస్పీ భావన



**డిసెంబర్ 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** రాబోవు నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా నేటి నుంచి పట్టణంలో సెక్షన్ 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉందని, కావున పలు రకాల ఆంక్షలు అమలులో ఉంటాయని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని డిఎస్పీ పూతి భావన తెలిపారు. నేటి రాత్రి 9 గంటల నుంచి ప్రొద్దుటూరు పట్టణంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆంక్షలు అమలులో వుంటాయని, కావున బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మద్యం తాగి మరియు సైలెన్సర్ తీసివేసి శబ్దాలు చేసుకొంటూ బైక్స్ నడిపితే కఠిన చర్యలు తప్పవ న్నారు.
రాత్రి 10 గంటల తరువాత పోలీసులు వాహనాల తనిఖీ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు బ్రీత్ అనలైజర్ ద్వారా పరీక్షలు నిర్వహించబడునని, కావున అత్యవసరమైతేనే బయటకు రావాలని మరియు మద్యం త్రాగి వాహనాలను నడపరాదని సూచించారు. అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో ముఖ్యమైన జంక్షన్లు అదే విధంగా ముఖ్యమైన ప్రదేశాలలో పికెట్లు వేయడం జరుగుతుందని తెలిపారు. అతి వేగంగా, అజాగ్రత్తగా యితరులకు హాని కలిగించే విధంగా వాహనాలు నడిపితే తగు చర్యలు తీసుకొని, వాహనాలను సీజ్ చేయబడునని వివరించారు. తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, నిబంధనలు పాటించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బహిరంగంగా ఈవెంట్స్ మరియు డీజేలకు అనుమతి లేదని, ఇండోర్ లో న్యూ ఇయర్ ఈవెంట్స జరుపుకునేవారు ముందుగా పోలీసుల పర్మిషన్ తీసుకోవాలని, సిసి కెమెరాల పర్యవేక్షణ తప్పనిసరి అన్నారు. వేడుక కార్యక్రమాలు నిర్వహించే వారు మ్యూజిక్ సిస్టమ్ రాత్రి 10 గంటల తరువాత వాడరాదని, మేగజైన్స్, హోర్డింగ్స్ లలో అశ్లీలత కల్గిన పోస్టర్లు గాని ప్రకటనలు గాని వేడుకలకు సంభందించి చేయరాదని, వేడుకలలో అశ్లీల నృత్యాలు, చర్యలు, సినిమాలు, అశ్లీల సంజ్ఞలు అనుమతించబడవని వివరించారు. రోడ్లపై గుంపులుగా తిరగడము, కేకలు వేయడం, ఇతరులకు యిబ్బంది కలిగించే విధముగా న్యూసెన్స్ చేయడము నిషిద్ధమన్నారు. ముఖ్యమైన కూడలిల వద్ద మరియు రోడ్లపై కేక్ కటింగ్ చేయడము, బాణాసంచాను పేల్చడం నిషిద్ధమన్నారు. ఎవరైనా ఆడవారిపట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన యెడల, వారిపై నాన్ బైలబుల్ కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకోబడునని తెలిపారు. షాపులు మరియు హోటల్ యజమానులు రాత్రి 10 గంటల లోపు వారి షాపులను తప్పని సరిగా క్లోజ్ చేయవలెనని సూచించారు. వైన్ షాపులు మరియు రెస్టారెంట్ లు నిర్దేశిత సమయంలోగా మూసివేయాల్సి ఉంటుందని, మైనర్లకు మద్యం విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టాన్ని మరియు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా పెట్రోలింగ్ ముమ్మరం చేయడం, ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేయడము మొదలగు అన్నిరకాల ముందస్తు చర్యలను తీసుకుంటున్నామని వివరించారు. పై నిభందనలు పాటిస్తూ పోలీసులకు ప్రజలు సహకరించాలని తెలిపారు. అనంతరం ఆమె ప్రొద్దుటూరు డివిజన్ పరిధిలోని ప్రజలకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# విప్ ను ఉల్లంఘించిన కౌన్సిలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని..రంగయ్య డిమాండ్.

## రెవెన్యూ డివిజన్ అధికారి ఆర్డీఓ కి పిర్యాదు.




**కళ్యాణదుర్గం : డిసెంబర్ 30,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** నేడు కళ్యాణ దుర్గం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల అధికారి ఆర్డీవో వసంత బాబును కలిసిన సమన్వయ కర్త మాజీ ఎంపి తలారి రంగయ్య.వివరాల్లోకి వెళ్తే ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ,మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో పార్టీ విప్‌ను ఉల్లంఘించిన కౌన్సిలర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీ,కళ్యాణదుర్గం వైసీపీ పార్టీ తలారి రంగయ్య ఆర్డీఓ కి డిమాండ్ చేశారు.అదే విధంగా మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియలో భాగంగా పార్టీ జారీ చేసిన అధికారిక విప్‌ను కొందరు కౌన్సిలర్లు బేఖాతరు చేశారని విమర్శించారు.నిబంధనల ప్రకారం విప్‌ను ఉల్లంఘించిన వారిపై అనర్హత వేటు వేయాలని కోరారు.ఒకవేళ ఎన్నికల అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోకపోతే తదుపరి కార్యాచరణకు సిద్ధమవుతామని హెచ్చరించారు.మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో క్రమశిక్షణా రహిత్యానికి పాల్పడిన వారిపై కఠినంగా వ్యవహరించాలని,ఆయన ఈ సందర్భంగా అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు వివిధ మండలాల కన్వీనర్లు పార్టీ లీగల్ సెల్ నాయకులు,వైసీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెదేపా అభివృద్ధికి కృషిచేసిన కార్యకర్తలకు ఉత్తమ కార్యకర్తల అవార్డులు - ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి




**డిసెంబర్ 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషిచేసిన కార్యకర్తలకు ఉత్తమ కార్యకర్తలుగా అవార్డులు అందించడం ఆనందకరమని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక ఎస్ కే ఎస్ సి డిగ్రీ కళాశాల సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అవార్డులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉత్తమ కార్యకర్తలుగా ఎంపికైన 85 మందికి అవార్డులు అందించారు. అనంతరం ఆయన అనంతరం ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసిన కార్యకర్తలను గుర్తించి ఉత్తమ కార్యకర్తలుగా అవార్డులు అందించడం అభినందనీయం అన్నారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు పార్టీ అధిష్టానం గుర్తించడం శుభ పరిణామం అన్నారు. ఉత్తమ కార్యకర్తలుగా గుర్తింపు పొంది వార్డులు అందుకున్న ప్రతి కార్యకర్తకు ఆయన అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో పార్టీ అభివృద్ధికి కృషి చేయడమే కాకుండా పార్టీ బలోపేతానికి నిత్యం కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఉత్తమ కార్యకర్తలుగా అవార్డులు పొందిన వారిలో తలారి పుల్లయ్య, అరకటవేముల కందుకూరి ప్రసాద్ రెడ్డి, మార్తల గురువి రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, వాల్మీకి బోయ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వైఎస్ జబీఉల్లా, టిడిపి పట్టణ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్, పట్టణ మాజీ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి తలారి పుల్లయ్య, జిల్లా అధికార ప్రతినిధి ఘంటసాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 2 నుంచి గ్రామసభల కార్యక్రమం ఏర్పాటు







**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 30 :** 2026జనవరి 2 నుండి భూముల రీ సర్వేలపై గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు మండల తహసిల్దార్ ధోనిఆల్ఫ్రెడ్ తెలిపారు. మంగళవారం ఆయన మండలంలోని ఎర్రగుడిదిన్నె, పేరూరు గ్రామాలలో భూముల రీ సర్వేలపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన భూ రీ సర్వేతో రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. వచ్చే జనవరి 2వ తేదీ నుండి గ్రామాలలో జరిగే గ్రామసభలలో రైతులు పాల్గొని వారి భూ సమస్యలను తెలుపుకోవాలన్నారు. కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసిల్దారు మహమ్మద్ హుస్సేన్, సర్వేయర్ నాగరాజు నాయక్, వీఆర్వోలు వెంకటనారాయణ, నీలకంఠ,హుస్సేన్ ,కార్యదర్శి మహేష్ సచివాలయ సర్వేయర్లు వందన ,సరస్వతి, ఆయా గ్రామాల పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి హిందువి బాధ్యత : ఆర్ఎస్ఎస్ నేత యుగంధర్




**దుత్తలూరు డిసెంబర్ 30(ప్రజాజ్యోతి) ప్రతినిధి డి. ప్రసాద్ :** రెడ్ల దిన్నె వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన హిందూ సమ్మేళనంలో ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యకారిణి సభ్యులు యుగంధర్ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి హిందువుపై ఉందని స్పష్టం చేశారు.ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వాతంత్ర్య సమరంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు కీలక పాత్ర పోషించారని, భారత్%–%పాకిస్తాన్ యుద్ధ సమయంలో ఎనలేని సేవలు అందించారని గుర్తుచేశారు. అయోధ్యలో రామ జన్మభూమి నిర్మాణం కూడా ఆర్ఎస్ఎస్ చేసిన నిరంతర పోరాట ఫలితమేనన్నారు.ఈరోజు భారత్ అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలిచిందని, ప్రపంచానికి కరోనా వ్యాక్సిన్ తయారు చేసి ఉచితంగా అందించిన ఘనత భారతదేశానిదేనన్నారు. హిందువులంతా ఐక్యంగా ఉంటే ఎలాంటి శక్తులు ఏమీ చేయలేవన్నారు.ఈ కార్యక్రమంలో మహేష్ ఆనంద స్వామీజీ మాట్లాడుతూ హిందువుగా పుట్టి మతం మారడం బాధాకరమన్నారు. హిందూ మతం అన్ని మతాలను గౌరవిస్తుందని, సర్వేజనా సుఖినోభవంతు అన్న భావనను బోధిస్తుందని తెలిపారు.మహిళా వక్త పుష్పవేణి పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ఆర్ఎస్ఎస్ మహిళా విభాగం సమాజ సేవలో చురుకుగా పనిచేస్తోందన్నారు.కందల మధు మాట్లాడుతూ పంచ పరివర్తన ద్వారా సమాజంలో మార్పు తీసుకురావడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో ఉండేల గురవా రెడ్డి, పందిపాడు పరిసర గ్రామాల ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి..



**చాగలమర్రి, డిసెంబర్ 30( ప్రజా జ్యోతి ):** మొక్కలను విరివిగా నాటి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వృక్ష యజ్ఞం సొసైటీ వ్యవస్థాపకురాలు లావణ్య పిలుపునిచ్చారు. చాగలమరి మండలం మద్దూరు గ్రామంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు తులసి మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా 200 మందికి పైగా భక్తులకు ఆమె ఉచితంగా తమ సంస్థ ద్వారా మొక్కలను పంపిణీ చేశారు. తమ సంస్థ ద్వారా విరివిగా మొక్కలు నాటడం, మొక్కల పంపిణీ కార్యక్రమాలను ఒక ఉద్యమంలా చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని సూచించారు. మొక్కలు నాటడం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చునని తెలిపారు. పుట్టినరోజులు, ఫంక్షన్ల పేరిట ధనం వృధా చేయకుండా సమాజానికి ఉపయోగపడే మొక్కలు నాటి సంరక్షించడం ఎంతో మేలని తెలిపారు. పాఠశాల విద్యార్థిని డిలీనా పుట్టినరోజు సందర్భంగా ఈరోజు మొక్కలు నాటడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వృక్షయజ్ఞం సభ్యులు లక్ష్మీ ప్రసన్న, జాహ్నవి, సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మప్ప స్వామి కళ్యాణం - అమోఘం



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 30 :** ఆళ్లగడ్డ పాలసాగరం గ్రామం లో వకుళ నది ఒడ్డున వెలసిన శ్రీ తిమ్మప్ప స్వామి( శ్రీ వెంకటేశ్వర స్వామి ) దేవాలయంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి పర్వదిన న ఉత్తర దర్శనం శ్రీ వేంకటేశ్వర స్వామిని ( మల్లన్న స్వామి) చుట్టుపక్కల గ్రామల ప్రజలు భక్తులు దర్శించుకోవడం జరిగినది అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం ను పాలసాగరం గ్రామ పెద్దలు శ్రీ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి శ్రీ ఎం సుజాత రెడ్డి వారి కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు వేదమంత్రాల మధ్య శ్రీ వేంకటేశ్వర కళ్యాణాన్ని కనుల పండుగగా జరిపించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అనంతరం భక్తాదులందరికి తీర్థ ప్రసాదాలతో పాటు భోజనాలు ఏర్పాటు చేశారు.

# గాంధీ రోడ్డులో వృద్ధురాలి మరణం మానవత్వం చాటుకున్న - ఏఎస్ఐ సుబ్బన్న






## వృద్ధురాలి గుర్తింపు చేసి కుటుంబానికి అప్పగింత

**డిసెంబర్ 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు పట్టణంలోని గాంధీ రోడ్డులో మంగళవారం ఓ వృద్ధురాలు అనుకోకుండా మృతి చెందింది, ఆ వృద్ధురాలు ఎవరు, ఎలా మృతి చెందిందనే విషయం తెలియక స్థానికులు కొంతసేపు అయోమ యానికి గురయ్యారు, ఈ విషయం గమనించిన స్థానికులు వెంటనే మానవతా దృక్పథంతో స్పందించి ప్రొద్దుటూరు త్రీటౌన్ పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించారు, సమాచారం అందుకున్న వెంటనే త్రీటౌన్ సీఐ తక్షణమే స్పందించి తన సిబ్బందిని సంఘటన స్థలానికి పంపించారు, సీఐ ఆదేశాల మేరకు అక్కడికి చేరుకున్న ఏఎస్ఐ సుబ్బన్న వారి సిబ్బంది మృతి చెందిన వృద్ధురాలి వివరాలను సేకరించి ఆ వృద్ధురాలి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి , మృతదేహాన్ని వారికి అప్పగించారు, ఈ మొత్తం ప్రక్రియను అత్యంత మానవత్వంతో, బాధ్యతాయుతంగా పోలీసులు నిర్వహించారు, త్రీటౌన్ పోలీసుల తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## మత్తు పదార్థల వ్యతిరేక ఉద్యమ కరపత్రాలను విడుదల చేసిన ఐడియల్ యూత్ మూమెంట్



**గుంతకల్లు డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):** ఒకే జీవితం ఒకే అవకాశం ' అనే నినాదంతో మత్తు పదార్థల వ్యతిరేక ఉద్యమాన్ని కరపత్రాల విడుదల కార్యక్రమాన్ని ఐడియల్ యూత్ మూమెంట్ గుంతకల్లు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక 60 అడుగు రోడ్డు నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ అడిషనల్ కాజీ జనాబ్ సత్తార్ సాబ్, రామాంజనేయులు స్వామి, పాస్టర్ సురేష్, ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయు లు విశ్వనాథ్, పవన్ ప్రింటర్స్ పవన్ పాల్గొని కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాలు రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నంత లక్ష సాధనకై కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐడియల్ యూత్ మూమెంట్ గుంతకల్ శాఖ సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి శోభ

- తరలివచ్చిన భక్త సందోహం
- ఉత్తర ద్వార దర్శనంతో పునీతులైన భక్తజనం
- భక్తిశ్రద్ధలతో పూజాది కార్యక్రమాలు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండల కేంద్రంలో పాత బస్టాండ్ సమీపంలో వెలసియున్న పురాతన ప్రముఖ ప్రసిద్ధ దేవాలయం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. వేకువజాము నుండే భక్తులు ఆలయ ప్రాంగణం చేరుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు పొందూరు శ్రీనివాసా ఆచార్యులు స్వామివారికి వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు ,మంగళహారతులు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఎంతోమహిమగల ఉత్తరద్వార దర్శనం కల్పించారు. మహావిష్ణువు గరుడ వాహనంపై మూడు కోట్ల దేవతలతో భక్తులకు దర్శనమిచ్చారని , వైకుంఠ ద్వారాలు తెరుచుకునే ఈ రోజున స్వామివారిని దర్శించుకుంటే మోక్షం లభిస్తుందని భక్తుల విశ్వాసం. ఈ మేరకు ఉత్తర ద్వారా దర్శనానికి వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. స్వామివారి దర్శనం చేసుకుని పునీతులయ్యారు. గోవిందా గోవిందా అనే స్వామివారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.

## న్యూ ఇయర్ వేడుకల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు.



ఆత్మకూరు సిఐ జి. గంగాధర్

**ఆత్మకూరు డిసెంబర్ 30,ప్రజా జ్యోతి న్యూస్ :** ఆత్మకూరు పోలీస్ సర్కిల్ పరిధిలో ప్రజలు న్యూ ఇయర్ వేడుకలను శాంతి యుతంగా జరుపుకోవాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు సీఐ జి.గంగాధర్ హెచ్చరించారు. ఆత్మకూరు ఎస్సై జిలానితో కలిసి తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. న్యూ ఇయర్ వేడుకల నిబంధనలు పై ఆయన మాట్లాడుతూ న్యూ ఇయర్ వేడుకలలో ఊరేగింపులు, రోడ్లపై అడ్డంగా కేకులు కట్ చేయడం నిషేధమని,పెద్ద ఎత్తున డీజేలు బాణా సంచాలు కాల్చినా, మందు పార్టీలు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ద్విచక్ర వాహనాలు సైలెన్సర్లు తొలగించి అధిక శబ్దాలతో తిరిగితే అటువంటి వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జూదాలను నిర్వహించినా అర్ధరాత్రి దాటి ఆకతాయిలు అల్లరి చిల్లరగా తిరిగిన, స్కూటర్లపై కేకలు వేస్తూ విధులలో తిరిగిన వారిపై చర్యలు చేపడతామని హెచ్చరించారు. నూతన సంవత్సరం సందర్భంగా కార్యక్రమాలకు, వేడుకలకు, ప్రార్థన మందిరాలకు వెళ్లేటప్పుడు ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.. అలాగే ఈ ఏడాది తమ సర్కిల్ పరిధిలోని అన్ని స్టేషన్ల ఎస్సైలు వారి సిబ్బంది సహకారంతో జిల్లాలో ఆత్మకూరు సర్కిల్ మొదటి స్థానంలో నిలిచిందని అందుకు ప్రజలకు కూడా ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. పండుగల సమయంలో ఇంటికి తాళం వేసి వేరే గ్రామాలకు వెళ్లేవారు వారి వివరాలను పోలీసులకు తెలపాలని విలువైన వస్తువులను ఇంటిలో ఉంచుకోవద్దని సూచించారు.

## భార్య ఆరోపణలను ఖండించిన భర్త




**కుక్కునూరు,ప్రజా జ్యోతి,డిసెంబరు 30 :** కుక్కునూరు మండలం లోని కివ్వాక గ్రామానికి చెందిన బండి వెంకటేశ్వర్లు దంపతులు గత నాలుగు సంవత్సరాలుగా కుటుంబ కలహాల కారణంగా విడిగా నివసిస్తున్నట్లు భర్త తెలిపారు. ఈ నేపథ్యంలోనే పోలవరం ప్రాజెక్ట్ ఆర్ అండ్ ఆర్ కింద వచ్చిన పరిహారం జమ కాగా,ఇక్కడ నుంచి వివాదాలు వచ్చినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. బండి వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం,పోలవరం ఆర్ అండ్ ఆర్ కింద రూ 6,36,000 తమ ఖాతాలో జమ అయ్యాయని,అందులో భాగంగా భార్య ఒత్తిడి చేయడంతో రూ.2 లక్షలు ఆమెకు ఇచ్చినట్లు తెలిపారు. ఇల్లు నిర్మాణం అనంతరం మిగిలిన సుమారు రూ.3 లక్షలను ముగ్గురు ఆడపిల్లల భవిష్యత్తు కోసం ఉంచాలని భావించినట్లు ఆయన చెప్పారు.అయితే ఈ విషయంలో తన భార్య తరచూ ఇబ్బందులు కలిగించడంతో,గ్రామ పెద్దల సమక్షంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ముప్పాల సాంబశివరావు (శివయ్య)వద్ద మొత్తం కుటుంబం అంగీకారంతో ఆ మొత్తాన్ని భద్రపరచాలని నిర్ణయించుకున్నామని బండి వెంకటేశ్వర్లు,ఆయన తల్లిదండ్రులు తెలిపారు.కొంతకాలం తరువాత తన భార్య తిరిగి వచ్చి రూ.3 లక్షలు ఇవ్వాలని కోరినట్లు,అయితే కుటుంబ సభ్యులు అందరూ కలిసి వస్తే డబ్బులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని ముప్పాల సాంబశివరావు చెప్పటంతో,ఆ విధంగా కుటుంబం మొత్తం రాకపోవడంతో డబ్బులు రావటం కోసం పెద్ద మనిషిపై తన భార్య తప్పుడు ఆరోపణలు చేస్తుందని భర్త తెలిపారు.పై మూడు లక్షలు పిల్లల భవిష్యత్ కోసం ఉంచడానికి మేము అంగీకారాన్ని తెలిపామని,ఈ విషయం తన భార్య కు కూడా తెలుసని భర్త వెంకటేశ్వర్లు అన్నారు.

## ప్రభుత్వ అధికారులుగా వ్యవహరించండి,పార్టీ ప్రతినిధులుగా కాదు.

శెట్టూరు తహసీల్దార్ వ్యవహారంపై మండిపడ్డ మండల కన్వీనర్ ఎంఎస్.హనుమంతరాయుడు.

అనుమతి పత్రాలు లేవు కానీ,ఉన్నాయన్నట్టు పత్రిక ప్రకటన చేస్తారంటూ ఆవేదన.

దేవరకొండ మైనింగ్ బ్లాస్టింగ్ అనుమతులపై తహసీల్దార్ వాస్తవాలు చెప్పాలంటూ హితవు.

సమాచార హక్కు చట్టానికి ఒక సమాధానం.. పత్రికలకు ఒక ప్రకటనలా..?

ఆర్టీఐ ద్వారా సమాచారం కోరగా,నిర్లక్ష్యము చూపుతున్న శెట్టూరు కార్యాలయం.




**కళ్యాణదుర్గం : డిసెంబర్ 30,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** కళ్యాణదుర్గంలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసీపీ పార్టీ మండల కన్వీనర్ ఎంఎస్. హనుమంత రాయుడు మాట్లాడు తూ, తహసీల్దార్ ప్రభుత్వ అధికారిగా కాకుండా ఒక పార్టీ ప్రతినిధిలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.దేవరకొండ పరిధిలో జరుగుతున్న మైనింగ్ బ్లాస్టింగ్ వల్ల చుట్టపక్కల గ్రామాలు,రైతులు,వన్యప్రాణులు మరియు సహజ సంపదకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని నవంబర్ 18న వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య నేతృత్వంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని చెప్పారు.దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరమన్నారు.ఈ ఫిర్యాదు పై స్పందించిన శెట్టూరు తహసీల్దార్ దేవరకొండ మైనింగ్‌కు అన్ని రకాల అనుమతులు ఉన్నాయని పత్రికా ప్రకటన విడుదల చేశారని అన్నారు .అయితే ఇదే అంశంపై మేము సమాచార హక్కు చట్టం ఆర్టీఐ ద్వారా అనుమతి పత్రాల వివరాలు కోరగా,తమ వద్ద ఎటువంటి సమాచారం లేదని తహసీల్దార్ కార్యాలయం నుంచి సమాధానం వచ్చిందని తెలిపారు.మీ దగ్గర అనుమతి పత్రాలు లేనప్పుడు,మైనింగ్‌కు అన్ని అనుమతులు ఉన్నాయని పత్రికలకు ఏ ప్రాతిపదికన ప్రకటన విడుదల చేశారని హనుమంతరాయుడు తహసీల్దార్‌ను నిలదీశారు.అధికారుల వద్ద సమాచారం లేనప్పుడు ఇలాంటి ప్రకటనలు చేయడం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు.ప్రజలకు వాస్తవాలు తెలియజేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని,తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని ఆయన హితవు పలికారు.ఈ సమావేశంలో శెట్టూరు అబ్జర్వర్ వన్నూరురెడ్డి,కుందుర్పి మండల కన్వీనర్ కురుబ హనుమం తరాయుడు,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు,బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రాము,యూత్ రాష్ట్ర కార్యదర్శి రామాంజ నేయులు,వాల్మీకి ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ పాలాక్షి,మండల ఉపాధ్యక్షులు భీమప్ప,మల్లి,బాబు వైసీపీ ముఖ్య నేతలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనవరి 1 నుంచి కొత్త రూల్స్..?

**డాక్టర్ ప్రతాప్ కడప స్టాఫ్ రిపోర్టర్ :** మరో కొద్ది గంటల్లో 2025 ముగియబోతుంది. నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టేందుకు అందరూ సిద్ధమవుతున్నారు. న్యూ ఇయర్ సెలబ్రేట్ చేసుకునేందుకు రకరకాల ప్లాన్లు వేసుకుంటున్నారు. కొంత మంది ఫ్రెండ్స్, ఫ్యామిలీతో కలిసి టూర్‌కు వెళుతుండగా. మరికొంతమంది ఇంట్లోనే జరుపుకునేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. కొత్త ఏడాది వస్తుందంటే, అందరిలోనూ నూతనోత్సాహం వస్తుంది. వచ్చే ఏడాది ఏయే పనులు చేయాలనేది ఓ లక్ష్యం పెట్టుకుంటారు. దీంతో పాటు న్యూ ఇయర్ వస్తుం దంటే ఆర్థికంగా మనల్ని ప్రభావితం చేసే పలు విషయాల్లో మార్పు లు చోటుచేసుకుంటూ ఉంటాయి. బ్యాంకింగ్ నుంచి జీతాల వరకు 2026 లో జరగబోయే మార్పులు ఏంటో ఇప్పుడు చూద్దాం!

**క్రెడిట్ రిపోర్ట్‌లో మార్పులు!....** 2026 నుంచి మీ క్రెడిట్ రిపోర్ట్ అప్డేట్‌లో మార్పులు జరగనున్నాయి. ఇప్పటివరకు 15 రోజులకు ఒకసారి బ్యాంకింగ్ సంస్థలు అప్డేట్ చేస్తుండగా.. కొత్త ఏడాది నుంచి వారం రోజులకు ఒకసారి ఆ పని చేయాల్సి ఉంటుంది. దీని వల్ల సిబిల్ స్కోర్ విషయం లో మరింత పారదర్శకత ఉంటుందని, సులువుగా రుణాలు పొందేందుకు




ఉపయోగపడుతుందని ఆర్బీఐ చెబుతోంది. దీని వల్ల మోసపూరితంగా లోన్లు పొందేవారికి చెక్ పడుతుందని అంటోంది.

**సిమ్ వెరిఫికేషన్ తప్పనిసరి!...** సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్న క్రమంలో కేంద్రం వాటిని అరికట్టేందుకు అనేక నిర్ణయాలు తీసుకుంటోంది. అందులో భాగంగా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌కు కఠిన నిబంధనలు అమలు చేస్తోంది. ఇక నుంచి సోషల్ మీడియా యాప్‌లు వాడాలంటే సిమ్ బైండింగ్ తప్పనిసరి చేసింది. సిమ్ బైండింగ్, వెరిఫికేషన్ చేసేకే యాప్స్ వాడేలా మార్పులు చేయాలని వాట్సప్, టెలిగ్రాం, స్నాప్ చాట్ లాంటి యాప్స్‌ను కేంద్రం ఆదేశించింది. దీంతో కొత్త సంవత్సరం నుంచి దీనిని అమలు చేయనున్నారు.

**ప్రభుత్వ ఉద్యోగులకు పండగే!** ఇక జనవరి 1వ తేదీ నుంచి 8వ వేతన సంఘం అమల్లోకి రానుంది. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యో గుల జీతాల్లో మార్పులు జరిగే అవకాశముంది. ఇక 2026 నుంచి ఉద్యోగులకు డీఏ కూడా పెరగనుంది. ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు ఉద్యోగుల కనీస వేతనాల ను పెంచడానికి సిద్ధమవు తున్నాయి. కొత్త సంవత్సరంలో పెంపును అమల్లోకి తీసుకురానున్నాయి.

**గ్యాస్ సిలిండర్ ధరలు!...** ప్రతీ నెల 1వ తేదీన వంట గ్యాస్ సిలిండర్ ధరల్లో మార్పులు చోటుచేసు కుంటూ ఉంటాయి. ఆ తేదీన కొత్త రేట్లను ఆయిల్ కంపెనీలు ప్రకటిస్తూ ఉంటాయి. గత నెలలో వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలను కాస్త తగ్గించారు. ఇక జనవరి 1న కొత్త ధరలను ప్రకటించనున్నారు. కొత్త ఏడాదిలో వంట గ్యాస్ సిలిండర్ ధరలు ఎలా ఉంటాయనేది చూడాలి!

## నేడు మండల వ్యాప్తంగా 7106 మందికి పింఛన్లు పంపిణీ

3 కోట్ల 4 లక్షల 80 వేల రూపాయలు - ఎంపీడీఓ సుబ్బారెడ్డి



**దువ్వూరు,డిసెంబరు 30 ( ప్రజా జ్యోతి )** నేడు దువ్వూరు మండలంలో 7140 మందికి పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దువ్వూరు మండలంలోని 15 గ్రామ సచివాలయాల యందు 7140 మంది వృద్ధులు, వికలాంగులు, వితంతువు లకు మూడు కోట్ల నాలుగు లక్షల 80 వేల రూపాయలు పంపిణీ చేసున్నట్లు ఎంపీడీవో తెలిపారు.134 మంది సచివాలయ సిబ్బందితో నేడు బుధవారం ఉదయం 6 గంటల నుంచి ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు సస్పెన్షన్

విద్యార్థులపై అసభ్యకర ప్రవర్తనకు మూడు నెలల పాటు సస్పెన్షన్

**పోడూరు,డిసెంబర్ 30,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పోడూరు మండలంలో ప్రభుత్వ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న మైలే నాగేశ్వరరావు తన పాఠశాలలోని నాలుగు, ఐదు తరగతుల్లో చదువుతున్న విద్యార్థులను అసభ్యకర ప్రవర్తనతో భయభ్రాంతులకు గురి చేసినందుకు విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదైన విషయము పాఠకులకు విధితమే. నేరారోపణకుగాను జిల్లా విద్యాశాఖ అధికారి ఈ. నారాయణ మైలే నాగేశ్వరరావును మూడు నెలలపాటు సస్పెన్షన్ విధించినట్లు పోడూరు మండల శాఖ అధికారి జి విజయ్ కుమార్ తెలిపారు

## వైకాపా మాజీ కౌన్సిలర్ భట్నాపాడు సుంకప్ప ని పరామర్శించిన వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి



**గుంతకల్లు డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని వైస్సార్సీపీ మాజీ కౌన్సిలర్ భట్నపాడు సుంకప్పకి ప్రమాదవశత్తు కాలికి గాయ మై చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకున్న వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షురా లు వై.నైరుతి రెడ్డి సుంకప్ప స్వగృహానికి వెళ్లి పరామర్శించ టం జరిగింది.

## కరాటం రాంబాబు కు పుట్టినరోజు తెలిపిన శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి..



**డిసెంబర్.. 30..( ప్రజాజ్యోతి/ పోలవరం ప్రతినిధి) :** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా రాజకీయ ఉద్దండులు, మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం. రాంబాబు, పుట్టినరోజు వేడుకలు మంగళవారం జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రామంలో కరాటం రాంబాబు నివాసం వద్ద పుట్టినరోజు వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి..కరాటం. రాంబాబు, పుట్టినరోజు వేడుకలులో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి , విజయ నాయక్, దంపతులుపాల్గొని టీటీడీ డైరీ, కేలండర్ అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా ప్రజలకు, రైతులకు కరాటం రాంబాబు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.నిండు నూరేళ్లూ సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలకు మరింత సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నామని జగదీశ్వరి, అన్నారు.ఆయన చేసిన ప్రజాసేవ రాజకీయ అనుభవం రాబోయే తరాలకు మార్గదర్శకం అన్నారు.

## రైతులకు అందుబాటులో సస్యరక్షణ నివారణ క్రిమిసంహారక మందులు

అందుబాటులో రైతులకు వేపనూనె - ఏఓ మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి



**డిసెంబర్ 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ముద్దనూరు మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని కావాల్సిన రైతు లు తీసుకువెళ్లాలని మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. యామవరం రైతు సేవా కేంద్రంలో డిబిటి పద్దతిలో రిజిష్టర్ చేసుకున్న రైతులకు యూరియా బస్తాలను అందించినట్లు తెలిపారు. రైతు సేవా కేంద్రాల్లో యూరియా తో పాటు సస్యరక్షణ కు సంబంధించిన క్రిమిసంహారక మందులు అయిన వేపనూనె, ఇమిడాక్లోప్రైడ్, అష్టమా ప్రైడు, హెక్సాకొనజోల్,ప్రోపికొనజోల్,పిప్రొనిల్, రాయితీ పైన అందుబాటులో ఉన్నాయని కావాల్సిన రైతులు రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించాలి అన్నారు.

# విద్యారంగ అభివృద్ధిలో యుటిఎఫ్ కృషి ప్రశంసనీయం

### -యుటిఎఫ్ డైరీ ఆవిష్కరణలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి.

**బద్వేల్ డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి న్యూస్) :** ప్రభుత్వ విద్యా రంగ అభివృద్ధిలో యుటిఎఫ్ కృషి ప్రశంసనీయమని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం పులివెందులలోని ఎమ్మెల్సీ గృహంలో యుటిఎఫ్ రూపొందించిన డైరీ, క్యాలెండర్ లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు పాటుపడుతున్నదని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో విద్యా రంగ వినాశకారి అయిన 117 జీవో రద్దుకు వ్యతిరేకంగా యుటిఎఫ్ చేసిన పోరాటం మరపు రానిదన్నారు. ఒకవైపు ఉపాధ్యాయుల సంక్షేమానికి పాటుపడుతూనే, మరోవైపు ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. దేశంలో, రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులు సంభవించిన సందర్భంలో కూడా యుటిఎఫ్ పోషించిన పాత్ర శ్లాఘనీయమన్నారు. ప్రస్తుతం యుటిఎఫ్ రూపొందించిన డైరీ, క్యాలెండర్ ఉపాధ్యాయులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. డైరీతో పాటు అనుబంధంగా తయారుచేసిన జీవోల పుస్తకం కూడా ఉపాధ్యాయులకు ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. పదవ తరగతి విద్యార్థుల కొరకు రూపొందించిన మోడల్ పేపర్స్ కూడా విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండడంతో పాటు ఉపాధ్యాయుల మన్ననలు పొందుతు న్నాయన్నారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని



కోరారు. 12వ పిఆర్సీని అమలు చేయడంతో పాటు, పెండింగ్ డి.ఎ లను చెల్లించాలని, ఆర్థిక బకాయిల చెల్లింపులకు చర్యలు చేపట్టాలని, బోధనేతర కార్యక్రమాల నుండి ఉపాధ్యాయులను పూర్తిగా మినహాయించాలని, ఉపాధ్యాయుల పట్ల విద్యాశాఖ కమిషనర్ కక్షపూరిత వైఖరి విడనాడాలని, ఈ సమస్యలపై ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సమస్యల పట్ల ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందిస్తూ ఉద్యోగ, ఉపాధ్యా యుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందని, ఆర్థిక ఇబ్బందుల వల్ల సమస్యల పరిష్కారంలో కొంత జాప్యం జరుగుతున్నదని, త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాల నుండి మినహాయించి, బోధనకే పరిమితం చేసేందుకు విద్యాశాఖ మంత్రితో చర్చిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, జి.గోపీనాథ్, సి.సుదర్శన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.గంగన్న,, బి.రవిశంకర్, కె.రామాంజనేయులు , ఎస్.రమేష్ బాబు, టి.వి.రమణ, శ్రీనివాసరెడ్డి, యుగంధర్, ఎం.వెంకటకృష్ణ, ఎస్.బాబా ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నమో నారాయణ నామ స్మరణ తో మార్మోగిన రామాపురం పుణ్య క్షేత్రం

### తండోపతండాలుగా తరలివచ్చిన భక్తజనం!

### కనుల పండుగ వైకుంఠ ఏకాదశి ఉత్సవం!

### వ్రతాలు హోమాలు పూజలతో ఉప్పొంగిన భక్తి పారవశ్యం!





**డిసెంబర్ 30 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కమలాపురంనిత్య కళ్యాణం దేవతామూర్తులుగా వెలుగొందుతున్న కమలాపురం మండలం శ్రీ రామాపురం పుణ్యక్షేత్రంలోని శ్రీ మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి వల్లి దేవసేన ద్వికంధర షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వెలసిన రామాపురం మహా పుణ్యక్షేత్రంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు మంగళవారం నాడు కనుల పండువగా జరిగాయి. వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనానికి మంగళవారం ఉదయం నుంచి తండోపతండాలుగా భక్తజనం రామాపురం క్షేత్రానికి తరలివచ్చారు ఈ సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఉత్తర ద్వార దర్శనంతో మహా పుణ్యఫలం లభిస్తుందనే నమ్మకం విశ్వాసంతో భక్తాదులు విరివిగా తరలివచ్చారు. వేద పండితులు ఆలయ ప్రధాన పూజారి జగదీష్ శర్మ రామనపల్లె వెంకటేశ్వర శర్మ శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం శ్రీ లక్ష్మీనారాయణ హోమం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. అనంతరం శ్రీ మోక్ష నారాయణ స్వామి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శ్రీ వీరాంజనేయ స్వామి, శ్రీ మహాలక్ష్మి దేవికి విశేష అభిషేకాలు అలంకారాలు నిర్వహించారు. నీల మేఘశ్యామ రూపంలో మహావిష్ణువు కు చేసిన అలంకారం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. నిత్య కళ్యాణమూర్తులకు కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్తర ద్వార దర్శనం భక్తిశ్రద్ధలతో తెల్లవారుజామున ఐదు గంటల నుంచి సాయంత్రం అరు గంటల వరకు కొనసాగింది. రాత్రి స్వామివారికి మహా మంగళహారతి నిర్వహించారు. సుమారు రెండు వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయం లోని దేవత మూర్తుల మూలవిరాట్ రూపాల వల్ల భూలోక వైకుంఠంగా ఈ ఆలయం ప్రసిద్ధి చెందింది, చిరుమందహాసుడై చిద్విలాస రూపంలో మోక్షావతారంలో శ్రీమహావిష్ణువు మోక్ష నారాయణ స్వామి రూపంలోదర్శనమిచ్చారు. మూలవిరాట స్వరూపం ప్రపంచంలో ఎక్కడా లేని రూపాలతో కొలువై భక్తులను ఆకట్టుకుంటోంది,ఈ ఆలయం లో ఉత్తర ద్వారా దర్శనం చేస్తే వెయ్యి మహా ఆలయాల లో ఉత్తర ద్వారం ద్వారా మహావిష్ణువు ను దర్శించినంత పుణ్యఫలం లభిస్తుందనే విశ్వాసం భక్తులలో ఉంది. ఈ పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని కడప, పొద్దుటూరు, మైదుకూరు, ముద్దనూరు, పులివెందల ప్రాంతాలతో పాటు కర్నూలు, చిత్తూరు, అనంతపురం జిల్లాలనుంచి కూడా విశేష సంఖ్యలో భక్తులు ఆలయానికి ఉత్తర ద్వార దర్శనం కోసం విచ్చేశారు ఆలయ ప్రధాన సేవకులు పుణ్యభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాశీభట్ల సత్యసాయినాథ శర్మ భక్తులకు భోజన సదుపాయం, మంచినీటి సౌకర్యం పూజల నిర్వహణ ఏర్పాటు చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తాదులకు దేవదేవుల అనుగ్రహం కలగాలని ప్రార్థించారు. మోక్ష నారాయణ స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం అపూర్వ ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తోందని ఆలయానికి విచ్చేసిన భక్తాదులు పేర్కొంటున్నారు. తాము ఎన్నో ఆలయాలలో ఉత్తర ద్వారం ద్వారా దేవతామూర్తులను దర్శించామని కానీ ఈ ఆలయంలో ఉత్తర ద్వారం ప్రవేశం చాలా విశిష్ట ప్రత్యేకతగా ఉందన్నారు .సాయంత్రం ఆలయ మాడవీధులలో మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి వారిని గరుడ వాహనంపై ఊరేగించారు. అనంతరం మహా మంగళహారతి నిర్వహించారు. ఈ ఆలయంలో ఉత్తర ద్వారం ద్వారా దేవదేవులను దర్శించిన ప్రతి ఒక్కరికి సకల శుభ ఫలితాలు చేకూరుతాయని విజ్ఞులు పేర్కొంటున్నారు.

# తెలుగుదేశం పార్టీలోకి చేరిన 150.

### మంది వైయస్సార్ పార్టీ నాయకులు. కార్యకర్తలు. మండలంలో వైఎస్ఆర్ పార్టీకి భారీ షాక్. ఇంచార్జ్ దోన్నుదొర.

### అనంతగిరి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు పిలుపుతో చేరికలు.

**అనంతగిరి మండలం. డిసెంబర్ 30. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** వైయస్సార్ పార్టీలో గందరగోళం మొదలైంది వైయస్సార్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ఆ పార్టీ కార్యకర్తలు.నాయకులు ఉత్సాహంతో ఉరకలు వేస్తున్నారు ఉదాహరణకుమంగళవారం రోజు జరిగినకార్యక్రమమే నిదర్శనం.అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. కివర్ల పంచాయతీ పరిధి గిరిజన గ్రామాలలో అరకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి.విజయనగరం జోనల్ ఆర్టీసీ చైర్మన్ శివేరిదోన్నుదొర మంగళవారం నాడు స్థానిక తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సోవేరి సుబ్బారావు ఆధ్వర్యంలో విస్తృత పర్యటన జరిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు. మంజూరు చేస్తున్న నిధులు.ప్రజలకు అందిస్తున్న పథకాలు తదితర కార్యక్రమాలు స్థానిక గిరిజన నాయకుడు ఇంచార్జ్ దొర పార్టీకి చేస్తున్న సేవలు నియోజకవర్గ ప్రజలకు అందిస్తున్న సహకారం వంటి కార్యక్రమాలను గ్రహించి కివర్ల పంచాయితీ పరిధి వివిధ గ్రామాల లో గల వైయస్సార్ పార్టీకి చెందిన 150.మంది కార్యకర్తలు. నాయకులు ఒకేసారి మంగళవారం రోజు ఇన్చార్జి దొర. అనంతగిరి మండల పార్టీ




అధ్యక్షుడు సుబ్బారావు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకొని తెలుగుదేశం పార్టీ పసుపు కండువులు వేసుకున్నారు. కని.విని ఎరగని రీతిలో ఒకేసారి ఇంతమంది వైయ స్సార్ పార్టీకి చెందిన నాయకులు పార్టీలో చేరడం మండలంలో సంచలనగా మారింది ఈ దెబ్బతో మండలంలో వైయస్సార్ పార్టీ కనుమరుగయ్య అవకాశాలు స్పష్టంగా కనబడుతున్నాయి. ఈ సందర్భంగా దోన్ను దొర మాట్లాడుతూ పార్టీఅధినేత.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలన అభివృద్ధి. తదితర ఫలాలను నేడు ఇంతమంది వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో తెలుగు దేశం పార్టీలో చేరడం చాలా సంతోష కరమైన విషయమని ఆయన అన్నారు. వీరికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సమస్య వచ్చిన తన వద్దకు రావచ్చు నాని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు. అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు రవీంద్ర. తెలుగు యువత అధ్యక్షుడు శ్యామ్. పార్టీ సీనియర్ నాయకుడు చిట్టిబాబు. మండల క్లస్టర్ ఇంచార్జ్ పాంగిసందీప్. కోక్లస్టర్ఇంచార్జ్ జె.భాస్కరరావు. గుమ్మ గ్రామ కమిటీ అధ్యక్షుడు పాడి నాగేశ్వరరావు. లంగుబర్తి గ్రామ కమిటీ అధ్యక్షుడు సాంబ. మాజీ ఎం.పీ.టీ.సీ దురియానూకరాజు. పెద్ద బిడ్డ గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగరాజు. సీనియర్ నాయకుడు పాంగిభీమన్న. తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై గ్రామసభ

### గన్నవరం పంచాయతీలో 2026-27 పనుల గుర్తింపు



**ఎటపాక,డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలంలోని గన్నవరం గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన పనులపై గ్రామసభను ఎంపీటీసీ కంటె రాజు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు.2026%-%2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కొత్త పనుల గుర్తింపునకు ఈ గ్రామసభను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ కంటె రాజు మాట్లాడుతూ, గ్రామంలో రైతులు, ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగించే పనులను ప్రాధాన్యంగా చేపట్టాలని సూచించారు. రైతుల పొలాలకు అనుసంధానంగా పండ్ల తోటల అభివృద్ధి, గ్రామ రహదారుల ఇరువైపులా పెరిగిన కంప చెట్ల తొలగింపు, ఇప్పటికే ఉన్న కంపచెట్ల శుభ్రపరిచే పనులు చేపట్టాలని పేర్కొన్నారు. అలాగే పంట కాలువలు, డ్రైనేజ్ కాలువల మరమ్మతులు, అభివృద్ధి పనులు చేపట్టాలని గ్రామస్తులు కోరారు.గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి సురేష్ బాబు,సెక్రటరీ విజయ, ఫీల్డ్ అసిస్టెంట్ సీతారామ, టెక్నికల్ అసిస్టెంట్ ఎస్. పద్మ, మహిళా పోలీస్ లక్ష్మీ, వెల్ఫేర్ విభాగం ప్రతినిధి విజయ, వెటర్నరీ అధికారి వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఈ సందర్భంగా నిర్ణయించారు.

## న్యూ ఇయర్ వేడుకల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు....!



### ఉదయగిరి సిఐ వెంకట్రావు....

**ఉదయగిరి డిసెంబర్ 30,ప్రజా జ్యోతి న్యూస్ :**ఉదయగిరి పోలీస్ సర్కిల్ పరిధిలో ప్రజలు న్యూ ఇయర్ వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఉదయగిరి సీఐ వెంకటరావు హెచ్చరించారు. ఉదయగిరి ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డితో కలిసి తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. న్యూ ఇయర్ వేడుకల నిబంధనలు పై ఆయన మాట్లాడుతూ న్యూ ఇయర్ వేడుకలలో ఊరేగింపులు, రోడ్లపై అడ్డంగా కేకులు కట్ చేయడం నిషేధమని,పెద్ద ఎత్తున డీజేలు బాణాసంచాలు కాల్చినా, మందు పార్టీలు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ద్విచక్ర వాహనాలు సైలెన్సర్లు తొలగించి అధిక శబ్దాలతో తిరిగితే అటువంటి వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జూదాలను నిర్వహించినా అర్ధరాత్రి దాటి ఆకతాయిలు అల్లరి చిల్లరగా తిరిగిన, స్కూటర్లపై కేకలు వేస్తూ విధులలో తిరిగిన వారిపై చర్యలు చేపడతామని హెచ్చరించారు. నూతన సంవత్సరం సందర్భంగా కార్యక్రమాలకు, వేడుకలకు, ప్రార్థన మందిరాలకు వెళ్లేటప్పుడు ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.. పండుగల సమయంలో ఇంటికి తాళం వేసి వేరే గ్రామాలకు వెళ్లేవారు వారి వివరాలను పోలీసులకు తెలపాలని విలువైన వస్తువులను ఇంటిలో ఉంచుకోవద్దని సూచించారు. ఉదయగిరి సర్కిల్ ప్రజలు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఇంద్రసేనారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## పొల్లూరు జలపాతం వద్ద పర్యాటకుల సందడి

### క్రిస్టమస్,న్యూ ఇయర్ సెలవులతో కిటకిటలాడిన వాటర్ ఫాల్స్ ప్రాంతం



**మోతుగూడెం,డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):** చింతూరు మండలం అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన పొల్లూరు పరిధిలో ఉన్న జలపాతం ప్రాంతం పర్యాటకులతో మంగళవారం కిటకిటలాడుతోంది.క్రిస్టమస్ సెలవులు,నూతన సంవత్సర హాలిడేస్ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్,ఒడిశా,తెలంగాణ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో పర్యాటకులు తరలిరావడంతో ఈ ప్రాంతం సందడిగా మారింది.ప్రత్యేకంగా వాటర్ ఫాల్స్ ఫోర్ బై, పుష్ప బ్రిడ్జి పరిసర ప్రాంతాల్లో పర్యాటకుల రద్దీ అధికంగా కనిపించింది.ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ, జలపాతం వద్ద ఫోటోలు దిగుతూ, కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఆనందంగా గడుపుతూ పర్యాటకులు ఉల్లాసంగా గడిపారు.పచ్చని అడవులు, కొండల మధ్య ప్రవహించే జలపాతం అందాలు సందర్శకులను ఆకర్షిస్తున్నాయి.శెలవుల నేపథ్యంలో రానున్న రోజుల్లో కూడా పర్యాటకుల రాక మరింత పెరిగే అవకాశముందని స్థానికులు భావిస్తున్నారు.పర్యాటకులు భద్రతా నియమాలు పాటిస్తూ జలపాతం వద్ద జాగ్రత్తగా ఉండాలని స్థానిక పోలీస్ అధికారులు సూచిస్తున్నారు.

## మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు కు శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ నెంబర్ కాకి లక్ష్మి



**డిసెంబర్.. 30 ( ప్రజాజ్యోతి/ పోలవరం ప్రతినిధి) :** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు నివాసం వద్ద జన్మదిన వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ కాకి లక్ష్మి దంపతులు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన మహోన్నతమైన వ్యక్తి కరాటం రాంబాబు అని ఆమె అన్నారు. మెట్ట ప్రాంతం ఏరియాలో కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన ఘనత కరాటం రాంబాబు చెందుతుందని ఆమె తెలియజేశారు. రాజకీయ ప్రస్థానంలో ప్రజాసేవనే నమ్ముకున్న ప్రజా సేవకుడిగా ఎన్నో సేవలు అందించి రైతుల బాంధవుడుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసినటువంటి వ్యక్తి కరాటం రాంబాబు అని ఆమె తెలియజేశారు.

# నిరంతర డ్రోన్ కెమెరాలతో నిఘా - విస్తృతంగా వాహన తనిఖీలు

: సీఐ బాల మద్దిలేటి

**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి డిసెంబర్ 30:** చింతకొమ్మదిన్నె మండల పరిధిలో డిసెంబర్ 31తో పాటు ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మండలవ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు చింతకొమ్మదిన్నె సీఐ బాల మద్దిలేటి తెలిపారు. మద్యం సేవించి రోడ్లపై తిరగడం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం పార్టీల నిర్వహణపై కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మోటార్ సైకిళ్లకు సైలెన్సర్లు తొలగించి అధిక శబ్దంతో, అధిక వేగంతో వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ప్రజల భద్రత దృష్ట్యా మండలవ్యాప్తంగా డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగిస్తామని తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా, నియమ నిబంధనలకు లోబడి జరుపుకోవాలని ప్రజలకు సీఐ బాల మద్దిలేటి సూచించారు.

# మండల ఎం.పీ.పీ ఎన్నికకుగ్రీన్ సిగ్నల్ ఇచ్చిన జిల్లా అధికారులు.

**అనంతగిరి మండలం. డిసెంబర్ 30. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలుగా మొన్నటి వరకు కొనసాగిన శెట్టినీలవేణి ఇటీవల కాలంలో కొంతమంది ఎంపీ.టీ.సీ సభ్యులు ప్రవేశపెట్టినఅవిశ్వాస తీర్మానంలో పదవి కోల్పోయిన సంగతిప్రజలకు తెలిసిన విషయమే. అయితే కొత్తఎం.పీ.పీని ఎన్నుకొనేందుకుజనవరి 5.వతేదీన ఎన్నిక నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.

# గుంతకల్లు పట్టణ ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిఐ మనోహర్

2026 నూతన సంవత్సర వేడుకలలో ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటాము : వన్,టూ టౌన్ సిఐ మనోహర్



**గుంతకల్లు డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు ఒకటవ మరియు రెండవ పట్టణ సిఐ మనోహర్ గుంతకల్లు పట్టణ ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 నూతన సంవత్సర వేడుకలలో భాగంగా 2025 డిసెంబర్ 31 రాత్రి గుంతకల్లు పట్టణ పరిధి లో 30 పోలీస్ యాక్ట్ అమలు లో ఉంటుంది. కావున నూతన సంవత్సర వేడుకలు నిబంధ నల మేరకే నిర్వహించుకోవాలి తప్పా అలా కాదని ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే అలాంటి వారి పైన కఠిన చర్య లు తీసుకుంటామని,బహిరంగ ప్రదేశాల్లో కేక్ కట్ చేయడం, బాణసంచా పేల్చడం, డీజేలు పెట్టుకొని గుంపులుగా చేరి అల్లరి చేయడం వంటి వాటికి అనుమతులు లేవు, సాంప్ర దాయమైన కార్యక్రమాలకు మాత్రమే ముందుగా అనుమ తి తీసుకోవాలి.మద్యం దుకాణాలు, బార్‌లు, రెస్టారెం ట్లు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగి సంబరాలు చేసుకోవడం,ద్విచక్ర వాహనా లకు సైలెన్సర్లు తీసేసి నడప డంపై కఠినంగా వ్యవహరిస్తా మని,మద్యం తాగి వాహనాలు నడిపితే గుంతకల్లు పట్టణం లోని ప్రధాన కూడళ్ళలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహిం చి కేసులు నమోదు చేసి, మోటార్ సైకిల్ లను సీజ్ చేసి కోర్టుకు హాజరు పరుస్తామని, మైనర్ పిల్లలు వాహనాలు వేసుకొని రోడ్లపైకి వస్తే అలాం టి వారి వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుంది. ఇందుకు వాహన యజమానులు భాధ్యులు అవుతారు.కావున గుంతకల్లు పట్టణ ప్రజలంద రూ తగిన జాగ్రత్తలు పాటించి ఎలాంటి అనివార్య సంఘట నలు జరగకుండా సంతోషంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని సిఐ మనోహర్ తెలిపారు.

# అవినీతి అధికారులపై ఏసీబీకి ఫిర్యాదు చేయండి

జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఎస్ హరి ప్రసాద్ యాదవ్



**గుంతకల్లు డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని మంగళవారం శ్రీ సాయి మహిళ డిగ్రీ కళాశాల యందు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అవినీతి నల్లధనం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఎస్ హరి ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ అవినీతిని నిరోధించడంలో చురుకైన పాత్ర నిర్వహిస్తున్న అవినీతి నిరోధక శాఖ పని తీరు అనిర్వచనీయం అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అవినీతిని నిరోధించడానికి ముందుకు వెళ్తుంటే కొందరు అధికారులు వివిధ శాఖల్లో అవినీతికి అలవాటు పడి ప్రజల అవసరాలు ఆసరాగా చేసుకుని వందల కోట్లు దండు కొని పందికొక్కుల అక్రమస్తులు కూడు పెడుతున్నారని దేవుని సొమ్ము సైతం వదలడం లేదని తిన్నది అరగక మదమెక్కిన వ్యక్తుల ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లో నే ఉందని అవినీతి నిరోధక శాఖ పై అవగాహన పెంపొందిం చుకొని ప్రతి విద్యార్థి ఒక సైని కుల అవినీతిపై పోరాడాలని అవినీతి అధికారులపై ఏసీబీకి ఫిర్యాదు చేసి సామాన్యు లకు న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఎంతైనా ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు వివిధ చట్టాలపై లాయర్ రాజశేఖర్ అవగాహ న కల్పించారు.

# దస్తూరితో మంచి మార్కులు



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి డిసెంబర్ 30సి.కె. దిన్నె:** స్థానిక మూలవంక జెడ్‌పీ హెచ్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు చేతిరాతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీవశాస్త్ర ఉపాధ్యాయులు మహమ్మద్ మునీం మాట్లాడుతూ, పరీక్షల్లో విద్యార్థులు వ్రాసే జవాబులు ఎంత ఖచ్చితంగా ఉన్నా మంచి దస్తూరి లేకపోతే మార్కులు తగ్గే అవకాశం ఉందన్నారు. జవాబులు స్పష్టంగా, సులభంగా చదవగలిగే విధంగా వ్రాయకపోతే మార్కులు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు.ప్రతి పదానికి మధ్య తగినంత ఖాళీ వదిలి వ్రాయాలని, అక్షరాలు ఇటుకలు పేర్చి గోడ కట్టినట్లుగా ఒకే గీతపై సమానంగా ఉండేలా జవాబులు వ్రాయాలని సూచించారు. హెచ్చు తగ్గులు లేకుండా అందమైన దస్తూరితో వ్రాస్తే మంచి మార్కులు సాధించే అవకాశాలు పెరుగుతాయని చెప్పారు.అదేవిధంగా రేఖాచిత్రాలు, పటాలు గీయునప్పుడు వాటి భాగాలను స్పష్టంగా గుర్తించే విధంగా వ్రాయాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి, ఉపాధ్యాయులు సర్దార్ ఫైజీ, హీలా, సదిహ్, షాహిన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిని కొట్టిన ఉపాధ్యాయురాలిని విధుల నుండి తొలగించాలి

విద్యార్థి యువజన సంఘాల డిమాండ్



**బద్వేల్ డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ పట్టణంలోని మడకలవారిపల్లె గురుకుల పాఠశాలలో విద్యార్థిని కొట్టిన ఉపాధ్యాయురాలిని విధులను తొలగించాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐఎస్‌ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు గురుకుల పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో సెలవులు ఇవ్వడంతో లేటుగా వచ్చిన విద్యార్థిని అక్కడ పనిచేస్తున్న రమణమ్మ అనే ఉపాధ్యాయురాలు కొట్టడంతో ఆ విషయం ఆ విద్యార్థిని తల్లిదండ్రులకు చెప్పింది. మీ తల్లిదండ్రులకు చెబుతావా అని మళ్లీ అమ్మాయి పై దురుసుగా ప్రవర్తించి విద్యార్థినిని చితకబాదిన రమణమ్మను విధులను తొలగించాలని అదేవిధంగా గురుకుల పాఠశాలలోని విద్యార్థుల పరిస్థితి గందరగోళంగా ఉందని భోజనం సరిగా ఉండడం లేదని అదేవిధంగా బాత్రూంలు నెలలు తరబడి బ్లాక్ అయి ఉన్న కూడా ఎవరు పట్టించుకోవడంలేదని విద్యార్థులకు మినరల్ వాటర్ కూడా ఇవ్వకుండా కేవలం అక్కడ పనిచేసే సిబ్బందికి మాత్రమే మినరల్ ఇస్తున్నారని వీటి పైన ఎవరైనా విద్యార్థులు ప్రశ్నిస్తే ఆ క్లాస్ కి ఇంచార్జిలుగా ఉన్న టీచర్లు విద్యార్థులను కొడుతున్నారని విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేసారని ఆయన ఆరోపించారు. ఇక్కడ రెగ్యులర్ ప్రిన్సిపాల్ లేక విద్యార్థుల సమస్యలను పట్టించుకునే దిక్కు లేక విద్యార్థులపై ఉపాధ్యాయులు బోధ నేతర సిబ్బంది విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించడం కొట్టడం చేస్తున్నారని గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది పురుషులను బాలికల హాస్టల్లో ఉంచకూడదని ప్రభుత్వాలు చెబుతున్న వారిని బదిలీ చేయడంలో జిల్లా అధికారుల నిర్లక్ష్యం వెనుక ఆంతర్యం ఏంటో అని ఆయన ప్రశ్నించారు. తక్షణమే ఉపాధ్యాయురాలు రమణమ్మను విధుల నుండి తొలగించి అక్కడ పనిచేస్తున్న గురివి రెడ్డి, రవి లను బదిలీ చేసి మహిళలను ఆ పాఠశాలలో పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు అదేవిధంగా 600 మంది విద్యార్థులకు భోజనం తయారు చేయడానికి వర్కర్లు తక్కువగా ఉన్నారని వర్కర్లను నియమించి రెగ్యులర్ వార్డెన్ నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యల పైన గతంలో జిల్లా డిసిఓ గారికి ఫిర్యాదు చేసిన సరిగా స్పందించడం లేదని ఆయన ఆరోపించారు. తక్షణమే జిల్లా కలెక్టర్ పరిశీలించి విద్యార్థులకు సరైన భోజనము అదేవిధంగా వాళ్ళు నిద్రించే చోట లైట్లు, ఫ్యాన్లు మరియు బ్లాక్ అయిన బాత్రూంలు శుభ్రపరిచి విద్యార్థులు రోగాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తా మ హెచ్చరించారు.ఏఐవైఎఫ్ ఏరియా అధ్యక్షులు రామకృష్ణ బద్వేలు పట్టణ అధ్యక్ష కార్యదర్శులురమణ,ప్రశాంత్ తపాల్గొన్నారు

# డ్రగ్స్ రహిత యువతే లక్ష్యం: ఎస్పీ వకుల్ జిందల్





**గుంటూరు డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** డ్రగ్స్ బారిన పడకుండా విద్యార్థులను కాపాడటమే లక్ష్యంగా గుంటూరు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంకల్పం %-% మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్ తెలిపారు. తాడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కేఎల్ యూనివర్సిటీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఎస్పీ, డ్రగ్స్ యువత భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకరమైన అలవాటని హెచ్చరించారు. శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు చదువు, ఉద్యోగ అవకాశాలు, కుటుంబ జీవితం అన్నింటిపై డ్రగ్స్ తీవ్ర ప్రభావం చూపుతాయని వివరించారు. గతంలో మెట్రో నగరాలకే పరిమితమైన మాదక ద్రవ్యాల వినియోగం ఇప్పుడు గ్రామాలు, విద్యాసంస్థల వరకు విస్తరించడం ఆందోళనకరమన్నారు.డ్రగ్స్ వినియోగం, విక్రయం, సరఫరా అన్నీ ఎన్,డి,పి,ఎస్ చట్టం కింద తీవ్రమైన నేరాలని, ఈ కేసుల్లో బెయిల్ కష్టమై, దీర్ఘకాల జైలు శిక్షతో పాటు జీవితాంతం క్రిమినల్ ముద్ర పడే అవకాశం ఉంటుందని తెలిపారు. గుంటూరు జిల్లాలో ఇటీవల మూడు నెలల్లోనే సుమారు 200 మందిపై డ్రగ్స్ కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. వినియోగదారుల విషయంలో ముందుగా కౌన్సిలింగ్, పునరావాసం కల్పిస్తున్నప్పటికీ, అవసరమైతే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలనే ఉద్దేశంతో బి స్మార్ట్ – డోంట్ స్టార్ట్, నినాదంతో నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. డ్రగ్స్ సమాచారాన్ని గోప్యంగా తెలియజేసేందుకు డ్రాప్ బాక్స్‌ల ఏర్పాటు, అడిక్షన్ సెంటర్ల ద్వారా చికిత్స అందించే చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.కేఎల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి. పార్థసారథి వర్మ మాట్లాడుతూ, యువత తప్పుడు ఆకర్షణలకు లోనుకాకుండా లక్ష్యసాధనపై దృష్టి పెట్టాలని సూచించారు. ‘సంకల్పం’ వంటి కార్యక్రమం ప్రారంభించిన జిల్లా ఎస్పీని అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, యూనివర్సిటీ యాజమాన్యం, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో పోషకాహార కిట్లు పంపిణీ కార్యక్రమం.

## మానవత్వానికి మారుపేరే ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్.

## టీబీ రోగులకు అండగా నిలిచిన బద్దే నాయక్.

## డాక్టర్ భారతి,జమీల భేగం ఆధ్వర్యంలో టిబి రోగులకు ఆరు నెలలు న్యూట్రిషన్ ఫుడ్ కిట్లు అందజేత.



**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ్ : డిసెంబర్ 30,(ప్రజా జ్యోతి).:** కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైద్యులతో కలిసి ఆయన ఈ పోషకాహార కిట్లను పంపిణీ చేశారు.సామాజిక సేవలో తనదైన ముద్ర వేస్తూ,ఆపదలో ఉన్న వారికి అభయహస్తం అందించడంలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ఎప్పుడూ ముందుంటారు.తాజాగా ఆయన కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని క్షయ (టీబీ) వ్యాధిగ్రస్తుల పట్ల తన ఉదారతను చాటుకుని,మరో మానవతా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.బాధితులకు ఆరు నెలల పాటు పోషకాహార భరోసా ?టీబీ వ్యాధి నిర్మూలనలో కేవలం మందులు మాత్రమే సరిపోవు అని బలమైన పోషకాహారం న్యూట్రిషన్ ఫుడ్ ఎంతో అవసరమన్నారు.ఈ విషయాన్ని గుర్తించిన బద్దే నాయక్ నియోజకవర్గ వ్యాప్తంగా సరైన ఆహారం అందక ఇబ్బంది పడుతున్న టీబీ రోగులను గుర్తించారు.వారికి ఒకరోజుతో సరిపెట్టకుండా,ఏకంగా ఆరు నెలల పాటు సరిపడా న్యూట్రిషన్ కిట్లను ఉచితంగా అందించేందుకు ముందుకు రావడం విశేషం.ప్రభుత్వ ఆసుపత్రిలో పంపిణీ కకార్యక్రమ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ?డాక్టర్ జయలక్ష్మి డ్లాటో ఆడిషనల్ డిఎంహెచ్ఓ అనంతపురం?డాక్టర్ ప్రసన్న భారతి జెనికాలజిస్ట్, డై సివిల్ సర్జియన్ సిహెచ్ఓ కళ్యాణదుర్గం ?డాక్టర్ జమీల బేగం (మెడికల్ ఆఫీసర్) హాజరై బద్దే నాయక్ సేవలను కొనియాడారు.మందులతో పాటు రోగనిరోధక శక్తి పెంచే పోషకాహారం తీసుకుంటేనే టీబీని త్వరగా జయించవచ్చు అన్నారు.మేము కోరిన వెంటనే స్పందించి,బాధితులకు కొండంత అండగా నిలిచిన బద్దే నాయక్ సేవాభావం అందరికీ ఆదర్శం అన్నారు.సేవలో సాటిలేని ఇన్ఫినిటీ ట్రస్ట్ ?ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ,ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడమే కాకుండా,అనారోగ్యంతో ఉన్న వారికి ఆరోగ్యాన్ని చేకూర్చే ఇలాంటి కార్యక్రమాలు చేయడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.బద్దే నాయక్ సారథ్యంలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు కళ్యాణదుర్గం ప్రాంతంలో ఆదర్శంగా నిలుస్తున్నాయి.ఈ కార్యక్రమంలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సురేష్,అబ్దుల్ వాహబ్,హరి,సభ్యులు తిప్పేస్వామి,సాయినాథ్,మహలింగ,రాము,మహేష్,తేజఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# టిడ్కో భవనాల పురోగతిపై సమీక్ష సమావేశం



**కడప ప్రజాజ్యోతి డిసెంబర్ 30:** కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇంజనీరింగ్, టిడ్కో, హార్టికల్చర్ మరియు మెప్మా విభాగాల అధికారులతో టిడ్కో భవనాల నిర్మాణ పురోగతిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా టిడ్కో విభాగం చేపట్టిన గృహ నిర్మాణ పనుల ప్రస్తుత స్థితిగతులను సమగ్రంగా సమీక్షించారు. టిడ్కో పరిధిలో చేపట్టిన అన్ని గృహ నిర్మాణ పనులను జనవరి 3 (శనివారం) లోపు పూర్తిచేసి, వాటిని ఇంజనీరింగ్ విభాగానికి హ్యాండోవర్ చేయాలని కమిషనర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ఆలస్యం జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.

# ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ( ఏపీటీఎఫ్ ) 2026 నూతన డైరీ, క్యాలెండరు ఆవిష్కరణ.



**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ డిసెంబర్ 31( ప్రజా జ్యోతి ):** ఈ రోజు కుందుర్పి మండల వనరులు కేంద్రం వద్ద కుం దుర్పి మండల విద్యా శాఖధికారులు శ్రీమతి లక్ష్మి దేవి శ్రీ తిప్పేస్వామి గార్ల చేతుల మీదుగా నూతనంగా రూపొందించబడిన 2026 డైరీ ని, క్యాలెండర్ ను స్టికర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పట్ల ఏ పి టి ఎఫ్ సంఘ%శీ% ముందు ఉంటుందన్నారు. డైరీ తో పాటు వచ్చే జి.ఓ ల పుస్తకం ఉపాధ్యాయ లకు ఎంతో ఉపయోగం అన్నారు. ఏ పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మయ్య మాట్లాడుతూ సంఘాన్ని బలోపేతం చేసి, ఉపాధ్యాయులకు మరింత సేవలందించాలని కోరారు. ఈ నూతన డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పూర్వ రాష్ట్ర కౌన్సిలర్లుబి సి తిమ్మప్ప, రామప్ప, ఈరప్ప, మాట్లాడుతు గత 78 సంవత్సరాల నుండి ఏపీటీఎఫ్ సంగం నిరంతరం ఉపాధ్యాయ పక్షాన పోరాటం చేస్తింది అన్నారు. మండల శాఖ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి మంజునాథ్ మైలారప్ప జిల్లా కౌన్సిలర్ రవి కుమార్, లక్ష్మన్న ఉపేంద్ర నాగరాజు తిప్పేస్వామి మహిళా ఉపాధ్యాయలు సునీత, శిరీష, ప్రియాంక, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com